తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఖమ్మం

: fb.com/vaartha Digital

epaper.vaartha.com WWW.VAARTHA.COM

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

30-3-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 57 పేజీలు: 8+16 వెల: 8.00



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

గురుకుల జూ.కాలేజీల్లో ప్రవేశాలకు ప్రత్యేక నోటిఫికేషన్! 2

ప్రధాని మోడీ గొప్ప నేత: ట్రంప్ 5





## పదేళ్లు సిఎం కుర్చీ కొడంగల్‌దే

### పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ను అవమానించేలా అమిత్‌షా వాఖ్యలు



శనివారం కొడంగల్‌లో ప్రజలకు అభివాదం చేస్తున్న సిఎం రేవంత్

**కొడంగల్, మార్చి29 ప్రభాతవార్త:** పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి అమిత్‌షా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానించేలా మాట్లాడడం సరికాదని, మహాత్మాగాంధీని చంపినవారిని ప్రోత్సహించేలా అమిత్‌షా వాఖ్యలు ఉన్నాయని ముఖ్యమంతి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో తన నివాసంలో జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ అభియాన్ జిల్లా సన్నాహక సమావేశంలో సీఎం మాట్లాడారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని అందించడం వల్లే దేశంలో సామాజిక పరివర్తన జరిగిందన్నారు. ప్రజలు కనిపించని దేవుడిగా అంబేద్కర్‌ను కొలుస్తున్నారని, ప్రతి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టుకొని ఆయనను ఆరాధిస్తున్నారని గుర్తు చేశారు. అలాంటి మహనీయుడిపై అనుచిత వాఖ్యలకు నిరసనగా ప్రతిచోట సమావేశాలు నిర్వహించి అంబేద్కర్ స్ఫూర్తిని చాటుతున్నామయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా నాకు ఈ బలం ఈ శక్తి మీరిచ్చిందని, అసెంబ్లీకి వస్తే వినాల్సి వస్తుందని, వింటే పడాల్సి వస్తుందని కేసీఆర్‌రావడం లేదని, వచ్చిరనవాళ్ళకు ఓనమాలు కూడా రావని,, చెప్పినా నేర్చుకోరని విమర్శించారు. సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్లకు ఉండాల్సిన అధికారం కొడంగల్‌కు పోయిందని వాళ్ళకు దుఃఖమని, అందుకే కొడంగల్‌ను దెబ్బతీయాలని కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రమంతా తిరిగి రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత నేను తీసుకుంటా కొడంగల్‌ను కంచె వేసుకొని కాపాడుకునే బాధ్యత మా కార్యకర్తలు తీసుకుంటారని అన్నారు. పదేళ్ళు ముఖ్యమంత్రి కుర్చీ కొడంగల్‌కు ఉంటుందని కితాబు ఇచ్చారు. పదేళ్ళలో కొడంగల్నుఉ గొప్పగా అభివృద్ధి చెసుకుందామని చెప్పారు. ఇక్కడ కొంతమంది రెచ్చగొట్టి చిచ్చు పెట్టాలని.. భూ సేకరణను అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నారని, భూములు కోల్పోయిన వారి కుటుంబాలకు అక్కడ ఏర్పాటు చేసే కంపెనీల్లో ఇంటికి రెండు ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత నాదేనని స్పష్టం చేశారు. >>2

### మరో రూ. 10 వేల కోట్లతో కొడంగల్ అభివృద్ధికి చర్యలు

### ఇంటి దొంగలను కొడంగల్ ప్రజలు వదలరు: సిఎం రేవంత్

## మరో భారీ ఎన్‌కౌంటర్: 17 మంది నక్సల్స్ హతం

### మృతుల్లో ఎస్‌జడ్‌సి సభ్యుడు జగదీష్

### ఇద్దరు జవాన్లకు గాయాలు

### కొనసాగుతున్న మావోయిస్టుల సెర్చ్ ఆపరేషన్



శనివారం మావోయిస్టుల మృతదేహాలను పరిశీలిస్తున్న పోలీసు ఉన్నతాధికారులు

**చర్ల, మార్చి 29, ప్రభాతవార్త:** దండకారణ్యం(అడవి)లో ఆకురాలే కాలం అన్నలకు కష్టం కాలం ఈ వేసవి నాలుగు నెలల వ్యవధిలో ఉద్యమంలో అనేక ఆటుపొట్లను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇంతటి దారుణ పరిస్థితిలో తలదాచుకోవడం సవాళ్లతో కూడిన అంశం.. ఇటువంటి క్లిష్టి సమయంలో మావోయిస్టుల ఏరివేత సునాయసంగా సాధించ వచ్చని కేంద్రం ప్రభుత్వం మరింత దూకుడు ప్రదర్శిస్తుంది. కేంద్ర చత్తీస్‌గఢ్ రాష్ట్ర ఇంటిలిజెన్సీ వర్గాల సూచనలకు అనుగుణంగా భద్రతా బలగాలు అడవులను జల్లెడ పడుతున్నావు. ఈ క్రమంలో వరస ఎన్‌కౌంటర్లు >>2

## పండుగ రోజునా టెన్షనే!

### మంత్రి పదవుల కోసం ఢిల్లీలో ఎమ్మెల్యేల చక్కర్లు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి29:** మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో తెలంగాణ రాజకీయ వర్గాల్లో హాట్‌టాపిక్ మారింది. మంత్రివర్గంలో చోటు కోసం ఎమ్మెల్యేలు ఢిల్లీలో చక్కర్లు కొడుతున్నట్లు సమాచారం. ఉగాది పండుగ రోజు కూడా ఆశావాహులు టెన్షన్‌లో ఉన్నారు. ఉగాది పండుగ తర్వాత ఏప్రిల్ 3వ తేదీ లేదా అదే వారంలో ఎప్పుడైనా మంత్రివర్గ విస్తరణతో పాటు శాఖల మార్పులు ఉండవచ్చునని ప్రచారం జరుగుతోంది. అయితే కొందరు ఆశావాహులు మంత్రివర్గంలో చోటు కోసం తీవ్ర స్థాయిలో అధిష్ఠాన పెద్దలపై ఒత్తిడితో పాటు పైరవీలు చేస్తున్నట్లు సమాచారం. పైరవీల తీరు ఒక దశలో శృతి మించడంతో అధిష్ఠాన పెద్దలకు ఆగ్రహం తెప్పించిందని సమాచారం. ప్రస్తుతం కేబినెట్‌లో ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. ఇందులో కేవలం నాలుగు లేదా ఐదు స్థానాలను భర్తీ చేయనున్నట్లు తెలుస్తున్నది. ఇదే సమయంలో శాఖల మార్పులు జరిగే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. కేబినెట్ విస్తరణపై ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, సీనియర్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుల నుంచి ఏఐసీసీ విడివిడిగా వివరాలు సేకరించింది. అయితే మంత్రివర్గంలో చోటు కోసం ఎమ్మెల్యేల తరఫున కొందరు ఢిల్లీకి వచ్చి చక్కర్లు కొట్టడంపై అధిష్ఠానం ఆగ్రహంతో ఉందని, ఇదే తీరు కొనసాగితే కేబినెట్ విస్తరణ వాయిదా వేసే అవకాశం ఉందని సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాతే విస్తరణ చేపట్టాలని భావించే అవకాశం ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎమ్మెల్యేల పనితీరుకు పోటీ పెడితే పార్టీకి లాభం ఉంటుందని భావించే అవకాశం లేకపోలేదు. ఇప్పుడు మంత్రివర్గ విస్తరణ చేస్తే మంత్రి పదవులు రానివారు నిరుత్సాహంగా ఉంది స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయకపోవచ్చునని, ఇది మరింత ప్రమాదకరంగా మారనుందని కొందరు సీనియర్ నేతలు అభిప్రాయపడుతున్నారు. ఈ పరిస్థితిని విపక్షాలు కూడా వినియోగించుకుంటే కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ట దిగజారిపోతుందని, ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇలాంటి ఇబ్బందులు వచ్చా యంటూ వారు అధిష్ఠానం పెద్దల దృష్టికి తీసుకెడుతున్నట్లు సమాచారం. మంత్రివర్గంలో ఖాళీగా ఉన్న 6 స్థానాల్లో కొత్తగా ఇద్దరు బీసీలు, ఇద్దరు రెడ్లు, ఒక ఎస్సీకి, ఒక మైనారిటీతో భర్తీ కావచ్చునని అంటున్నారు. బీసీల్లో వాకాటి శ్రీహరి ముదిరాజ్, ఎమ్మెల్సీ విజయశాంతి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌లలో ఇద్దరికి చోటు లభించే ఛాన్స్ ఉన్నది. ఎస్సీలలో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ పేర్లు వినపడుతున్నాయి. మైనారిటీల్లో >>2



## రేషన్ దుకాణాల్లో నేటి నుంచి సన్న బియ్యం

### హుజూర్‌నగర్‌లో ప్రారంభించనున్న సిఎం: మంత్రి ఉత్తమ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి29:** ఉగాది పండుగ వేళ రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభిస్తున్నామని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మంత్రి రాష్ట్ర ప్రజలకు శనివారం బహిరంగ లేఖ రాశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి >>2




ఆదివారం అనుబంధం బదులుగా నేటి సంచికతో శ్రీ విశ్వావసు నామ ఉగాది పంచాంగం అందుకోండి.
-సర్క్యులేషన్ మేనేజర్



శనివారం సిమ్లాలో డి.సిఎం భట్టికి జ్ఞాపికను అందజేస్తున్న హిమాచల్ సిఎం సుఖ్వీందర్ సింగ్

## హిమాచల్‌లో రెండు తెలంగాణ పవర్ ప్రాజెక్టులు

### డి.సిఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** ఇతర రాష్ట్రాలలో విద్యుత్ ఉత్పతి ప్లాంట్ల ఏర్పాటుకు సంబంధించి తెలంగాణ కొత్త చరిత్ర సృష్టించింది. బిల్డ్ ఓన్ ఆపరేట్ ట్రాన్స్ ఫర్ (బిఒటి) విధానంలో హిమాచల్‌ప్రదేశ్‌లో (హెచ్‌పి) రెండు జల విద్యు త్ ప్రాజెక్టుల నిర్మాణానికి >>2

## ట్యాపింగ్ సూత్రధారి ఎవరు?

### పరికరాలు ఎక్కడ కొన్నారు?

### మీడియా అధినేత శ్రవణ్‌రావును సుదీర్ఘంగా విచారణ జరిపిన సిట్

### ఏప్రిల్ రెండున మరోసారి విచారణ



**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోసంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆరవ నిందితుడుగా వున్న మీడియా అధినేత శ్రవణ్ రావును శనివారం నాడు సిట్ అధికారులు ఆరు గంటలకు పైగా విచారించారు. జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌లో ఫోన్ ట్యాపింగ్ కేసును విచారించే నిమిత్తం ఏర్పాటైన సిట్ కార్యాలయంలో శ్రవణ్ రావు విచారణ జరిగింది. ఉదయం 11 గంటల సమయంలో విచారణకు రాగా సాయంత్రం ఆరున్నర గం టల వరకు ఈ విచారణ జరిగింది. గత ఏడాది (2024) మార్చి నెలలో వెలుగు చూసిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మొదటి ముద్దాయిగా నాటి ఎస్ఐబి బాస్ ప్రభాకర్ రావు వుండడం తెలిసిందే. ప్రభాకర్ రావుతో పాటు ఆరవ ముద్దాయిగా వున్న శ్రవణ్ రావు ఈ కేసు వెలుగు చూడక ముందే గత ఏడాది ఫిబ్రవరి నెలలో అమెరికాకు పారిపోవడం విదితమే. ఈ కేసులో మిగతా నిందితులుగా వున్న నాటిసిటీ సెక్యూరిటీ వింగ్ అదనపు డిసిపి తిరుపతన్న, భూపాలపల్లి అదనపు ఎస్‌పి భుజంగరా వు, ఎస్ఐబి డిఎస్‌పి ప్రణీత్ రావు, సిటీ టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావులను సిట్ అధికారులు అరెస్టు చేసి జైలుకు తరలించారు. వీరంతా పది నెలల తరువా త బెయిలుపై విడుదలయ్యారు. అమెరికాలో వున్న ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులను భారత్‌కు రప్పించేందుకు సిట్ అధికారులు చేస్తున్న ప్రయత్నాలు ఇటీవలే ఓ కొలి క్కి వచ్చి వీరిపై ఇంటర్ పోల్ రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయడం విదితమే. ఇదే సమయంలో ప్రభాకర్ రావు హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చే యగా శ్రవణ్ రావు తనను అరెస్టు చేయకుండా సుప్రీం కోర్టు నుంచి మధ్యంతర ఉత్తర్వులు పొందారు. ప్రభాకర్ రావు ముందస్తు బెయిల్ పిటిషన్ హైకోర్టులో విచార ణలో వుండగా శ్రవణ్ రావును అరెస్టు చేయకుండా విచారణ చేయాలని సుప్రీం కోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. దీని తరువాత శ్రవణ్ రావుకు ఫోన్ ట్యాపింగ్ కేసును విచారిస్తున్న సిట్ అధికారులు రెండు రోజుల క్రితం నోటీసులు జారీచేసి శనివారం నాడు విచారణకు రావాలని కోరారు. ఈ నోటీసులను జూబ్లీహిల్స్ లోని శ్రవ ణ్ రావు కుటుంబీకులకు అందజేశారు. దీని తరువాత శ్రవణ్ రావు శనివారం ఉదయం అమెరికా నుంచి హైదరాబాద్‌కు వచ్చి అనంతరం దీనిపై పోలీసులకు సమాచారం >>2




## మృతులు 1700 పైనే

### మయన్మార్‌లో మళ్లీ కంపించిన భూమి

### శిథిలమైన పలు అంతస్తుల భవనాలు, బీటలు వారిన రోడ్లు

### కొనసాగుతున్న సహాయక చర్యలు



మయన్మార్‌లో శిథిలమైన పలు అంతస్తుల భవనాలు

**బ్యాంకాక్, మార్చి 29:** రెండుదేశాలను అతలాకుతలంచేసిన భూకంపాలు మరోసారి మైన్మార్‌లో ప్రకంపనలు సంభవించాయి. ఈ పెను విపత్తులోమృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతూ పోతోంది. రెండు దేశాల్లోను మృతుల సంఖ్య 1700 దాటేసింది. ఒక్కమైన్మార్‌లోనే 1002 మంది మరణించి ఉంటారని జుంటామిలిటరీ అధికారులు చెపుతున్నారు. మరో 3400 మంది గాయపడ్డారని చెపుతున్నారు. బ్యాంకాక్‌లో పదిమంది మరణించగా ఓ భారీ భవంతికూలిన ఘటనలో దాదాపు >>2



మయన్మార్‌లో శిథిలాల కింది చిక్కుకున్న తల్లీ బిడ్డలను బయలకు తీస్తున్న సిబ్బంది

# మృతులు 1700 పైనే

>> 100 మంది నిర్మాణరంగ కార్మికులు గల్లంతయ్యారు. ఈ విపత్తుకారణంగా మృతుల సంఖ్య 10వేలు దాటే అవకాశం ఉన్నట్లు అమెరికాఏజెన్సీ ఒకటి ఇప్పటికే హెచ్చరించింది. కాగా మైన్మార్‌లో శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత మరోసారి భూమి కంపించింది. రిక్టర్‌స్కేలుపై 4.2 తీవ్రతతో భూమి కంపించిందని అధికారులు వెల్లడించారు. భూకంప ప్రభావితప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.కాగాశనివారం కూడా భూమి కంపించిందని చెపుతున్నారు. ఉదయం 11.53 గంటలకు 4.3 తీవ్రతతో భూమి కంపించింది. మధ్యాహ్నం 2.30 గంటల తర్వాత 3.8 తీవ్రతతో ఒకసారి తాజాగా 2.50 గంటల సమయంలో 4.7 తీవ్రతతో మరోసారి ప్రకంపనలు వచ్చినట్లు భారత్‌లోని సీస్మాలజీ కేంద్రం ప్రకటించింది. కాగా రెండుదేశాలను ఆదుకునేందుకు అంతర్జాతీయ సమాజం ముందుకు వచ్చింది. భూగర్భంలో విస్తరించిన ప్రమాదకర ఫలకాల వల్లనే ఈభూకంపాలు సంభవిస్తున్నాయి.

**80 ఎన్డీఆర్‌ఎఫ్ సిబ్బందిని పంపిన భారత్**

**న్యూఢిల్లీ:** భారీ భూకంపాలతో మయన్మార్, థాయ్‌లాండ్‌లు వణికిపోతున్నాయి. అక్కడి ప్రజల జీవనవిధానం అస్తవ్యస్తంగా మారింది. ఇప్పటివరకు మయన్మార్‌లో 1000మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ప్రకృతి విపత్తుతో అల్లాడిపోతున్న ఆ దేశానికి సాయం చేసేందుకు మరోసారి భారత్ ముందుకొచ్చింది. 80 మంది ఎన్డీఆర్‌ఎఫ్ సిబ్బందిని అక్కడికి పంపనుంది. ఈ విషయాన్ని సంబంధిత అధికారులు వెల్లడించారు. మయన్మార్‌కు సాయం అందించేందుకు భారత్ సిద్ధమైంది. ఈ విషయంపై సమావేశమై చర్చించాం. సహాయక చర్యల్లో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు. మరికొన్ని గంటల్లో 80 మంది ఎన్డీఆర్‌ఎఫ్ సిబ్బంది అక్కడికి బయలుదేరనున్నారు అని సీనియర్ అధికారి ఒకరు మీడియాకు తెలిపారు. కాగా మయన్మార్‌లో 4.2 తీవ్రతతో భూమి కంపించినట్లు అధికారులు వెల్లడించారు. భూకంపం కారణంగా వెయ్యి మందికి పైగా చనిపోయారు. మరో 2 వేల మందికి పైగా ప్రజలు తీవ్రంగా గాయపడ్డారు. ఓ భారీ భవంతి కూలిన ఘటనలో దాదాపు 100 మంది నిర్మాణ కార్మికులు గల్లంతయ్యారు. ఈ విపత్తు కారణంగా మృతుల సంఖ్య 10 వేలు దాటే అవకాశం ఉందని అమెరికా ఏజెన్సీ హెచ్చరించింది. ఈ క్రమంలోనే బాధిత దేశానికి భారత్ ఆపన్నహస్తం అందిస్తోంది. ఇప్పటికే 'ఆపరేషన్ బ్రహ్మ' కింద మయన్మార్‌కు 15 టన్నుల సహాయక సామగ్రిని పంపించింది. టెంట్లు, దుప్పట్లు, స్లీపింగ్ బ్యాగ్‌లు, జనరేటర్లు ఆహార ప్యాకెట్లను అందించింది. అమెరికా, ఇండోనేషియా, చైనా కూడా అవసరమైన సాయం అందిస్తామని ప్రకటించాయి. ప్రభావిత దేశాలకు సహాయక సామగ్రి పంపుతున్నామని ఐక్యరాజ్యసమితి జనరల్ సెక్రటరీ ఆంటోనియో గుటెరస్ వెల్లడించారు.

# నేటి నుంచి సన్న బియ్యం

>> విక్రమార్క మార్గదర్శకత్వంలో ప్రభుత్వం, పౌర సరఫరాల శాఖ ప్రజా పంపిణీ వ్యవస్థ కింద మరింత నాణ్యమైన బియ్యం అందించడానికి ఒక చారిత్రాత్మక ముందడుగు వేస్తున్నట్లు మీకు తెలియజేయడానికి సంతోషంగా ఉందని తెలిపారు. మార్చి 30న సాయంత్రం 5 గంటలకు సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో ప్రజా పంపిణీ వ్యవస్థ కింద సన్న బియ్యం పథకం సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తున్నామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క కూడా పాల్గొంటారని తెలిపారు. నియోజకవర్గ స్థాయి కార్యక్రమాలు ఏప్రిల్ మొదటి వారం నుంచి ప్రారంభమవుతాయని చెప్పారు. తెలంగాణలో 2.81 కోట్ల మంది రేషన్ కార్డులో ఉన్న లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచిత బియ్యం పంపిణీ పథకానికి నిధులు సమకూరుస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం తాజాగా రేషన్ కార్డులను జారీ చేయాలని, కొత్త కుటుంబ సభ్యులను కూడా చేర్చాలని నిర్ణయించిందని లేఖలో ప్రస్తావించారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు (బీపీఎల్) ట్రైకలర్ కార్డులు, దారిద్ర్యరేఖకు ఎగువన ఉన్న కుటుంబాలకు (ఏపీఎల్) గ్రీన్ కలర్ కార్డులు జారీ చేసే ప్రక్రియ ముందస్తు దశలో ఉందని అన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభించకపోవడం, ఇప్పటికే ఉన్న రేషన్ కార్డులకు కొత్త కుటుంబ సభ్యులను చేర్చుకోవడానికి అనుమతించలేదని తెలిపారు. ప్రభుత్వం బీపీఎల్ కుటుంబాల ప్రయోజనాల కోసం ముందుకు సాగిందని, ఈ కార్యక్రమం కింద లబ్ధిదారుల సంఖ్య ఇప్పుడు 2.81 కోట్ల నుంచి 3.10 కోట్లకు పెరిగే అవకాశం ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రేషన్ కార్డు లేకున్నా లబ్ధిదారుల జాబితాలో పేరు ఉంటే సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తామని శుక్రవారం వెల్లడించిన సంగతి తెలిసిందే.

### గురుకుల జూ.కాలేజీల్లో ప్రవేశాలకు

# ప్రత్యేక నోటిఫికేషన్!

### ఎంట్రన్స్‌ను ఎత్తేసిన నేపథ్యంలో ప్రభుత్వం నిర్ణయం

### టెన్త్ మెరిట్ మార్కులతో అడ్మిషన్లు

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ సంక్షేమ శాఖల అధ్వర్యంలో కొనసాగుతున్న గురుకులాల్లో ఇంటర్మీడియట్‌లో అడ్మిషన్లకు ఎంట్రన్స్ టెస్ట్‌ను ఎత్తేసిన నేపథ్యంలో.. ఇంటర్ అడ్మిషన్ల కోసం ప్రత్యేక నోటిఫికేషన్‌ను జారీ చేసి తద్వారా అడ్మిషన్లను తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించిన కసరత్తును ఇప్పటికే ఎస్సీ గురుకుల సొసైటీ అధ్వర్యంలో చేపట్టినట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో 2015 నుంచి ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ శాఖల అధ్వర్యంలో గురుకులాలను అదనంగా ప్రారంభించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 1023 గురుకులాలు ఉన్నాయి. వాటిలో గురుకులాలను ఇంటర్మీడియట్ వరకు కొనసాగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో గత ఏడాది 2024-25 విద్యాసంవత్సరం వరకు వివిధ శాఖల వారీగా గురుకుల జూనియర్ కాలేజీల్లో ఇంటర్ అడ్మిషన్ల కోసం ప్రత్యేకంగా ఎంట్రన్స్ పరీక్షలను నిర్వహించే వారు. అయితే వచ్చే ఏడాది 2025-26 విద్యా సంవత్సరం నుంచి గురుకులాల్లో 10వ తరగతి చదివిన విద్యార్థులు టెన్త్ పాసైతే నేరుగా ఇంటర్‌లో అడ్మిషన్లను ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో 2025-26 విద్యా సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ గురుకులాల్లోని ఇంటర్ అడ్మిషన్లకి ఎంట్రన్స్ పరీక్ష ఉండదు. కానీ విద్యా శాఖ అధ్వర్యంలో కొనసాగుతున్న 35 రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో ప్రవేశాల కోసం మే 10న ఎంట్రన్స్ పరీక్షను నిర్వహించనుండగా.. ఈ నెల24 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనారిటీ గురుకుల జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం ప్రత్యేకంగా నోటిఫికేషన్‌ను జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఈ నోటిఫికేషన్‌లో విద్యార్థులు తమ వివరాను నమోదు చేసుకోవల్సి ఉంటుంది. అడ్మిషన్లను పాత ఉమ్మడి జిల్లాల వారీగా చేపట్టాలని నిర్ణయించారు. విద్యార్థులు దరఖాస్తు చేసుకున్న తరువాత టెన్త్‌లో వచ్చిన మార్కుల మెరిట్ ఆధారంగా అడ్మిషన్లను చేపడతారు. అడ్మిషన్ల ప్రక్రియలో మొదటి ప్రాధాన్యత గురుకులాల్లో చదివిన విద్యార్థులకు ఇవ్వనున్నారు. గురుకుల విద్యార్థుల ప్రాధాన్యత తరువాత అనాధలు, వితంతువులు, సింగిల్ పేరెంట్ పిల్లలకి ప్రాధాన్యత ఇవ్వనున్నారు. పాత ఉమ్మడి జిల్లాల వారీగా అడ్మిషన్లను చేపట్టనున్నారు.

### హిమాచల్‌లో రెండు

# తెలంగాణ పవర్ ప్రాజెక్టులు

>> సిద్ధమైంది. ఈ మేరకు దీనికి సంబంధించి సిమ్లాలో శనివారం తెలంగాణ, హెచ్‌పి ప్రభుత్వాల మధ్య అవగాహన ఒప్పందాన్ని కుదిరింది. ఆ రాష్ట్ర సీఎం సుఖ్విందర్ సింగ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో ఈ అవగాహన ఒప్పందం జరిగింది. తద్వారా తెలంగాణ విద్యుత్ సంస్థలు, హెచ్‌పి లోని రెండు ప్రధాన హైడ్రో పవర్ ప్రాజెక్టులైన సెలి (400 మెగావాట్లు), మియార్ (120 మెగావాట్లు) అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతాయని ఈ సందర్భంగా విక్రమార్క తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా పొందే విద్యుత్ తెలంగాణ ఎనర్జీ పాలసీ ప్రకారం పర్యావరణ పరిరక్షణకు తోడ్పడనుందని చెప్పారు. ఈ రాష్ట్ర పాలసీ ననుసరించి 2030 నాటికి 20 వేల మెగావాట్లు, 2035 నాటికి 40 వేల మెగావాట్ల విద్యుత్ సామర్థం లక్ష్యం కలిగి ఉంది. హెచ్‌పితో ఒప్పందం ద్వారా ఈ లక్ష్యాన్ని అధికమించేందుకు వీలవుతుందన్నారు. అలాగే రాష్ట్రంలో తక్కువ ఖర్చుతో, విశ్వసనీయమైన, పర్యావరణ హిత విద్యుత్ సరఫరాకు అవకాశం ఉందుందని వివరించారు. హెచ్‌పి ప్రాజెక్టులను తెలంగాణ జెన్కో నామినేషన్ పద్ధతిలో చేపడుతుందని వెల్లడించారు. ఇది అంతర్రాష్ట్ర విద్యుత్ సహకారానికి గొప్ప ఉదాహరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. విద్యుత్ భద్రతను పెంపొందించడమే లక్ష్యంగా సాగుతున్నామని తెలిపారు. పునరుత్పాదక ఇంధన రంగంలో తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టేందుకు తమ కృషి సాగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని, విద్యుత్ వనరుల విస్తరణకు, తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ ప్రకారం పర్యావరణ పరిరక్షణకు హెచ్‌పితో 520 మెగావాట్ల హైడల్ విద్యుత్ ఒప్పందం చేసుకోవడం గొప్ప ముందడుగు అని వ్యాఖ్యానించారు. ఈ ఒప్పంద కార్యక్రమంలో రాష్ట్ర ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ ఫరూఖి, జెన్కో హైడల్ డైరెక్టర్ సచ్చిదానంద, హిమాచల్ ప్రదేశ్ ఎనర్జీ డైరెక్టర్ రాకేష్ ప్రజాపతి, స్పెషల్ సెక్రటరీ ఎనర్జీ అరిందం తదితరులు పాల్గొన్నారు.

### వారం - వర్జ్యం

తేది : 30-03-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
పాడ్యమి మ.12.49
రేవతి సా.4.53
వర్జ్యం ఉ.10.14-11.39
దు.సా.4.39-5.28
శుభసమయం : ఉ.8.15-8.50
రాహుకాలం - సా.4.30-6.00

### వార్తాఫలం

**మేషం:** కుటుంబ సభ్యులతో సఖ్యత. ప్రయాణాలు లాభిస్తాయి. కొత్త పనులు చేపడతారు.

**వృషభం:** దూరప్రాంతాల నుండి శుభవార్తలు వింటారు.ఒక సంఘటన ఆశ్చర్యపరుస్తుంది.ఇంటా బయటా అనుకూలం.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహపరుస్తాయి. ఆరోగ్య సమస్యలు చికాకుపెడతాయి.

**కర్కాటకం :** ఆదాయం పెరుగుతుంది. వ్యవహారాలలో పురోగతి. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**సింహం:** కొత్త మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. ముఖ్యమైన పనులలో విజయం సాధిస్తారు.

**కన్య :** ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. వివాదాలకు దూరంగా వుండండి.

**తుల :** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సోదరుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు.

**వృశ్చికం:** బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. అనారోగ్యం, ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**ధనుస్సు:** వాహనయోగం, ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది.

**మకరం:** శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. పాతమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కుంభం:** ప్రయాణాలు ముందుకు సాగవు. ఆలోచనలు కలిసి రావు. అనారోగ్యం, ఔషధ సేవనం.

**మీనం:** ఆదాయం కంటే ఖర్చులు అధికంగా ఉంటాయి. ఇంటా బయటా ప్రోత్సాహం. ఇతరుల విషయాలలో జోక్యం వద్దు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పండుగ రోజునా టెన్షనే!

>> అవకాశం ఇస్తే ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్‌ను మంత్రి పదవి వరించే అవకాశం ఉంది. రెడ్డి సామాజిక వర్గంలో రాజగోపాల్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి. ప్రేమ్‌సాగర్‌రావు(ఓసీ)లలో ఇద్దరికి మంత్రివర్గంలో చోటు దక్కే అవకాశం ఉంది. ఇప్పుడు నలుగురిని భర్తీ చేస్తే భవిష్యత్తులో మరో ఇద్దరితో మంత్రివర్గాన్ని విస్తరించనున్నారు. మంత్రివర్గంలో చోటు లభించ కపోతే రాజగోపాల్‌రెడ్డి తీవ్రంగా అలిగే అవకాశం ఉంది. ఇటీవల అప్పుడప్పుడు కెసిఆర్ పాలనపై పాజిటీ వ్‌గా మాట్లాడటంతో ఆయన అనుమానిస్తున్నారు. పైగా ప్రస్తుత మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కూడా రాజగోపాల్‌రెడ్డి మంత్రివర్గంలో తీసుకోవడానికి మద్దతు ఇవ్వడం లేదని తెలుస్తోంది. నల్లగొండ జిల్లాలోని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వెంకటరెడ్డి మద్దతు ఇస్తున్నారని ప్రచారం జరుగుతోంది. రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇస్తే మా కుటుంబంలో కూడా ఒకరికి ఇవ్వాలని మరో సీనియర్ మంత్రి అడుగుతున్నారని సమాచారం. తెలంగాణలో 2023 నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఆ తర్వాత డిసెంబర్‌లో సీఎంగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎంగా మల్లు భట్టి విక్రమార్కతో పాటు మం త్రులుగా ఉత్తమ్ కుమార్‌రెడ్డి, దామోదర రాజన ర్సింహ, శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణా రావు, కొండా సురేఖ, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు గవర్నర్ ప్రమాణం చేయించారు.అప్పటి నుంచి మళ్లీ మంత్రివర్గ విస్తరణ జరుగలేదు. దాదాపు 16 నెలలుగా మంత్రివర్గంలో 6 ఖాళీలు ఉన్నాయి. మంత్రివర్గంలో చోటు కోసం ఆశావాహులు ప్రయత్నాలు చేయడం ఒకవైపు జరుగుతుంటే మరోవైపు ప్రస్తుతం ఉన్న మంత్రులు తమ శాఖల మార్పు జరగొద్దని కోరుకుం టున్నట్లు సమాచారం. ఈ విషయంపై కూడా ఢిల్లీ పెద్దలతో మంతనాలు జరుపుతున్నారని సమాచారం. ఉత్తమ్‌కు రెవెన్యూ శాఖ ఇస్తారని,వెంకటరెడ్డికి నీటిపారుదల శాఖ ఇస్తారని, శ్రీధర్‌బాబుకు అదనంగా ఆర్థిక శాఖ ఇస్తారని ప్రచారాలు జరుగుతున్నాయి. సిఎం తన వద్ద విద్యాశాఖ, హోమ్ శాఖలను తన వద్దే పెట్టుకుని, తన వద్ద ఉన్న ఇతర శాఖలను కొత్తగా వచ్చే మంత్రులకు కేటాయిస్తారని అంటున్నారు. ఇదే సమయంలో ప్రస్తుతం మంత్రుల్లో ఒకరిద్దరిని తొలగించి వారి స్థానంలో ఇతరులకు చాన్స్ ఇవ్వవచ్చునని ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్‌కు మంత్రివర్గంలో స్థానం కల్పిస్తామని లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. దీంతో ఆయనకు తాజా విస్తరణలో అవకాశం కల్పించాలనే విషయమై చర్చ జరిగినట్లు సమాచారం. చెన్నూరు ఎమ్మెల్యే జి.వివేక్ పేరును సైతం పరిగణనలోకి తీసుకొన్నట్లు సమాచారం. ఈయనకు కూడా ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి పేరును కూడా చర్చించినట్లు సమాచారం. ఎందుకంటే ప్రస్తుతం నిజామాబాద్ జిల్లా నుంచి మంత్రివర్గంలో ఎవరూ లేరు. లోక్‌సభ ఎన్నికల్లో ఎంపీగా చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపిస్తే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రివర్గంలో చోటు కల్పిస్తామని సిఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు ప్రచారంలో ఉంది. మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రభుత్వ చీఫ్ విప్ ఇస్తారని ప్రచారం జరుగుతోంది. డిప్యూటీ స్పీకర్‌గా బాలూ నాయక్‌ను నియామకం చేస్తారని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఆయన ప్యానల్ స్పీకర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్‌కు మంత్రి పదవి ఇవ్వడం వల్ల వచ్చే జిహెచ్‌ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవడం సులభం అవుతుందని రాష్ట్ర కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు.

# ట్యాపింగ్ సూత్రధారి ఎవరు?

>> అందించి 11 గంటల సమయంలో కారులో నేరుగా జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌కు రాగా వెంటనే ఆయనను సిట్ కార్యాలయంలో తీసుకువెళ్లారు. ఈ విచారణను సిట్ బాస్‌గా వున్న పశ్చిమ మండల డిసిపి విజయ్ కుమార్ పర్యవేక్షించగా జూబ్లీహిల్స్ ఎసిపి వివి గిరి ఆయన బృందం శ్రవణ్ రావును విచారించిది. శ్రవణ్ రావు వి చారణలో ఫోన్ ట్యాపింగ్ పరికరాలు ఎక్కడ కొన్నారు...? ఎవరి వద్ద కొన్నారు...? ఇందుకోసం ఎంత డబ్బులు వెచ్చించారు...? ఈ డబ్బులను ఎవరు సమకూర్చా రు...? ఎవరి ఆదేశాల మేరకు ఫోన్ ట్యాపింగ్ జరిగింది...? ఎంత కాలం పాటు జరిగింది...? నాటి పిసిసి చీఫ్‌గా వున్న రేవంత్ రెడ్డితో పాటు ప్రతిపక్ష నేతల ఫోన్ లను ఎందుకు ట్యాపింగ్ చేయాల్సి వచ్చింది...? రేవంత్ రెడ్డి ఇంటికి సమీపంలో మొబైల్ ట్యాపింగ్ కేంద్రం ఏర్పాటు చేసి ఆయన ఫోన్‌ను ట్యాపింగ్ చేసిన మాట నిజమేనా...? ఇలా చేయమని ఎవరు ఆదేశించారు...? దీంతో పాటు అప్పట్లో జరిగిన దుబ్బాక, మునుగోడు ఉప ఎన్నికల సమయ ంలో ప్రతిపక్ష నేతలు, కార్యకర్తల వాహనాలలో వున్న డబ్బులను పోలీసులు స్వాధీనం చేసుకోవడం వెనుక ట్యాపింగ్ వుండడం నిజమేనా...? కేవలం ప్రతిపక్ష నేతల తో పాటు వారి అనుచరుల డబ్బు లు మాత్రమే పోలీసులు జప్తు చేయడం వెనుక ట్యాపింగ్ వున్నది నిజమేనా...? దీంతో పాటు 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రతిపక్ష నేతల ఫోన్‌లను ప దుల సంఖ్యలో ట్యాపింగ్ జరిగిన మాట నిజమేనా...? ఆ సమయంలో ఎవరెవరి ఫోన్‌లను ట్యాపింగ్ చేశారు. ఎన్ని నెలల పాటు ట్యాపింగ్ చేశారు...? ఇందుకోసం ఉపయోగించిన కేంద్రాలు ఎన్ని...? ఇందులో మొబైల్ ట్యాపింగ్ కేంద్రాలు ఎన్ని...? ఎలా వాడారు ...? ఇందులో పాల్గొన్న పోలీసులతో పాటు ప్రైవేటు వ్యక్తులు ఎ ంత మంది...? అనే అంశాలపై సిట్ అధికారులు శ్రవణ్ రావును ప్రశ్నించినట్లు తెలిసింది. దీంతో పాటు ఫోన్ ట్యాపింగ్‌లో వున్న అసలు సూత్రధారి ఎవరు...? అప్ప ట్లో అధికారంలో వున్న రాజకీయ నాయకులతో మీకు వున్న సంబంధాలు ఏమిటీ...? ఫోన్ ట్యాపింగ్‌లో రాజకీయ కోణం ఏమైనా వుందా...? అని సిట్ అధికారులు శ్రవణ్ రావును ప్రశ్నించినట్లు తెలిసింది. సిట్ అధికారుల ప్రశ్నలకు శ్రవణ్ రావు మౌనంగా వుండడంతో పాటు తనకు ఇందులో ఏమీ సంబంధం లేదని, తనను అన్యా యంగా ఇందులో ఇరికించారని, తాను అమాయకుడినని చెప్పినట్లు సమాచారం.

అయితే ఫోన్ ట్యాపింగ్ జరిగిన సమయంలో శ్రవణ్ రావు ఫోన్ కాల్ డేటాతో పాటు ఈ కేసులో నిందితులుగా వున్న ప్రభాకర్ రావు ఇతర నిందితుల కాల్ డేటాలో వెలుగు చూసిన వివరాల ఆధారంగా సిట్ అధికారులు ఆయనను ప్రశ్నించిన సమాధా నాలు రాబట్టినట్లు తెలిసింది. కాగా విచారణ తరువాత శ్రవణ్ రావు మీడియాతో మాట్లాడకుండా కారులో వెళ్లిపోయారు. ఈ విచారణపై పోలీసులు కూడా ఎలాంటి ప్రకటన చేయలేదు. కాగా శ్రవణ్ రావును సిట్ అధికారులు ఏప్రిల్ రెండవ తేదీన మరోసారి విచారణకు రావాలని ఆదేశాలు జారీ చేశారు. ఆ రోజున ఆయనతో పాటు మరికొందరిని కూడా విచారించే వీలుందని తెలిసింది.




నవీ ముంబయిలో శనివారం నిర్వహించిన ఆర్య సమాజ్ 150వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలలో పాల్గొన్న గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్, తదితరులు

# 17 మంది నక్సల్స్ హతం

>> జరుగుతున్నారు....చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లా కెరల్ పాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోగుండ గొండ సమీపంలోని ఉప్పంపల్లి అటవి ప్రాంతంలో మావోయిస్టులే లక్షంగా చేసుకొని సెర్చ్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా బలగాలు నక్సల్స్ స్థావరం కాల్పులు జరిపారు.భద్రతా బలగాలు జరిపిన కాల్పులకు మావోలు సైతం ఎదురుకాల్పులకు దిగారు.ఈ ఎదురు కాల్పుల్లో 17 మంది మావోయిస్టులు మృతిచెందగా నలుగురు జవాన్లకు గాయాలైయ్యాయి.మృతిచెందిన మావోయిస్టుల్లో 11 మంది మహిళలు ఉండగా 6గురు పురుషుల ఉన్నారు.

**ముగిసిన జగదీష్ ప్రస్థానం**

మృతుల్లో మావోయిస్టు అగ్రనేత ఎస్ జడ్ సిఎం సభ్యుడు జగదీష్ ఆలియాస్ బుధా శనివారం జరిగిన ఎన్ కౌంటర్ లో మృతిచెందటంతో ఉద్యమంలో ఆయన ప్రస్థానం నేటితో ముగిసింది.సుక్మా జిల్లా కుకనార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పిట్టేడబ్బా గ్రామానికి చెందిన జగదీష్ పార్టీ చురుగ్గా పనిచేసే వాడని ప్రస్తుతం దర్భా డివిజన్ ఇంచార్జీ పనిచేస్తున్నాడు.ఇతని తలపై చత్తీస్‌గఢ్ లో 25 లక్షల రివార్డు ఉంది.భద్రతా బలగాలపై జరిపిన పలు కేసుల్లో నిందుతుడిగా ఉన్నాడు.జీరామ్ ఊచకోత కేసులో 2023లో సుక్మా జిల్లాలోని అరన్ పూర్ లో డిఆర్జీ బలగాలపై దాడి చేసిన ఘటనలో నిందుతుడిగా ఉన్నాడని ఇతనిపై చత్తీస ఘడ్ లో వివిధ పోలీస్ స్టేషన్లలో 12 కేసులు ఉన్నట్లు సుక్మా ఎస్పీ కిరణ్ చావాన్ తెలిపారు.నక్సల్ జరిపిన కాల్పుల్లో గాయపడిన భద్రతా బలగాలను హుటాహుటిన అంబులెన్స్ సాయంతో స్థానికంగా ఉన్న వైద్యశాలకు తరలించి అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం రాయ్ పూర్ తరలించారు.గాయపడిన జవాన్ల అరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలిపారు. నక్సల్స్ పై భద్రతా బలగాలు జరిపిన దాడిలో మావోయిస్టు లకు చెందిన ఆయుధాలు లభ్యమయ్యాయి.ఏకే 47 శీలిశి ఇన్సాస్ రైఫిల్ 303 రైఫిల్ రాకెట్ లాంఛర్స్ బిజీఎల్ రైఫిల్ పేలుడు సామాగ్రీ ఇతర వస్తువులను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.ఈ ఆపరేషన్ సుక్మా డిఆర్జీ సిఆర్పీఎఫ్ 159బిఎన్ కంపెనీ జాయింట్ ఆపరేషన్ చేపట్టాయి.

## నగరంలో ప్రజావసరాలకు అనుగుణంగా లింక్ రోడ్ల నిర్మాణం చేపట్టాలి: సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి29:** హైదరాబాద్ నగరంలో ప్రజావసరాలకు అనుగుణంగా అనుసంధాన (లింక్) రోడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. రాజధాని నగరంతో పాటు హెచ్‌ఎండీఏ పరిధిలో హైదరాబాద్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్(హెచ్ఆర్‌డిసిసెల్) ఆధ్వర్యంలో చేపడుతున్న అనుసంధాన రహదారుల నిర్మాణం, విస్తరణపై ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్(ఐసీసీసీ)లో శనివారంనాడు ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. హెచ్‌ఎండీఏ పరిధిలో 49 రోడ్ల నిర్మాణం, విస్తరణపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు.వివిధ ప్రాంతాల మధ్య అనుసంధానత పెంచడం, ప్రజలు ఎటువంటి అవాంతరాలు లేకుండా రాకపోకలు సాగించేందుకు వీలుగా రహదారుల నిర్మాణం ఉండాలని ఆదేశించారు.ఈ క్రమంలో విశాల ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకోవాలని అధికారులకు సిఎం సూచించారు. అనుసంధాన రహదారుల నిర్మాణం, ప్రస్తుతం ఉన్న రహదారుల విస్తరణ విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలని సిఎం రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఆయా రహదారుల నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు వారికి సమయం కలిసి వచ్చేలా ఉండాలని, ఈ క్రమంలో అదనపు భూసేకరణకు కొంత అధిక వ్యయమైనా వెనుకాడవద్దని చెప్పారు.ఈ సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు(మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శులు వి.శేషాద్రి,చంద్రశేఖర్‌రెడ్డి,సిఎం స్పెషల్ సెక్రటరీ అజిత్‌రెడ్డి,హెచ్‌ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్,మున్సిపల్ కార్యదర్శి దానకిశోర్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నేడు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన: మంత్రి తుమ్మల

**ఖమ్మం బ్యూరో మార్చి 29, ప్రభాత వార్త:** ఉగాది పర్వదినం నాడు ఖమ్మం జిల్లాలో నూతన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరుగుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కలెక్టరేట్‌లో శనివారం మంత్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఖమ్మం ప్రజలకు, పాత్రికేయులకు, రైతాంగ సోదరులకు తెలుగు నూతన నామ సంవత్సర ఉగాది పర్వదినం శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఖమ్మం జిల్లా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని అన్నారు. ఖమ్మం జిల్లా ప్రధాన ప్రాజెక్టు సీతారామ ఎత్తిపోతల పథకం క్రింద 600 కోట్లు ఖర్చు చేసి నిర్మాణాలు పూర్తి చేసి 101 కిమి కాల్వలో నీరు తీసుకొని వచ్చామని, 6నెలల వ్యవధి కాలంలో 1500 క్యూసెక్కుల పరిమాణంతో రాజీవ్ కెనాల్ 9 కిలోమీటర్ల మేరకు పూర్తి చేసి సాగర్ కాల్వకు లింక్ చేసి, మొన్న సాగునీరు ఇబ్బందులు వచ్చినప్పుడు వైరా, తల్లాడ, పెనుబల్లి వెంసూర్ మండలాలతో పాటు ఎగువన పినపాక, కొత్తగూడెం, అశ్వరావుపేట నియోజకవర్గాల్లోని పంటలు కూడా కాపాడుకోవడం జరిగిందని అన్నారు.



శనివారం కొడంగల్ దేవాలయంలో స్వామివారికి పట్టు వస్త్రాలు తీసుకువెళ్తున్న సిఎం రేవంత్

# పదేళ్లు సిఎం కుర్చీ కొడంగల్‌దే

>> పరిశ్రమలు మన దగ్గర లేకపోవడం వల్లే మన ప్రాంత ప్రజలు వలసలు వెళ్తున్నారని, ఇక్కడకు పరిశ్రమలు వస్తే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుందని చెప్పారు.మీా కుటుంభంలో ఉద్యోగాలు ఇచ్చి మీ కళ్ళలో అనందం చూడాలన్నదే నా తాపత్రయమన్నారు. వచ్చే ఐదేళ్ళలో మరో పదివే కోట్లతో కొడంగల్‌ను అద్దంలా తీర్చిదిద్దాలన్నాదే నా కోరిక అన్నారు. మీకంటే నాకు ఎవ్వరూ ఎక్కువ కాదని, నాయకుడిగా మీ ప్రేమ నాకు చాలన్నారు. డీజిల్‌కు పైసలు వసూలు చేసిన వాళ్ళు ఇవాళ కొడంగల్ అభివృద్దిని అడ్డుకోవాలని చూస్తున్నారని, అభివృద్ధిని అడ్డుకుటే అందరం మునిగిపోతామని పేర్కొన్నారు.కొడంగల్ భూముల విలు ఎకరానికి కోటి పెరగాలంటే ఇక్కడ అభివృద్ధి జరగాలని,అభివృద్ధికి అడ్డుపడి ఆపాలని చేసే ఇంటి దొంగలను కొడంగల్ ప్రజలు వదలరని సీఎం ఘాటుగా హెచ్చరించారు.అనంతరం సీఎం రోడ్డు మర్గాన హైద్రాబాద్‌కు తరలివెళ్ళారు.సమావేశంలో నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి,తాండూర్,పరిగి ఎమ్మెల్యేలు బుయ్యని మనోహర్‌రెడ్డి,రాంమోహన్‌రెడ్డి,రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మేన్ గురునాథ్‌రెడ్డి,పీసీసీ సభ్యులు ఎండీ.యుసుఫ్, మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్,నందారం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## హాఫీజ్‌పేట్‌లో భారీ క్రికెట్ బెట్టింగ్ ముఠా గుట్టురట్టు.. భార్యభర్తలు అరెస్టు

**హైదరాబాద్ (శేరిలింగంపల్లి), మార్చి 29, ప్రభాతవార్త:** నగరశివార్లలోని హాఫీజ్‌పేట్‌లో క్రికెట్‌బెట్టింగ్ ముఠా గుట్టురట్టు అయ్యింది. పోలీసుల దాడిలో భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల అకౌంట్లు సీజ్ చేశారు. ముగ్గురు ఫంటర్లను మియాపూర్ పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. వివరాలలోనికి వెళితే..శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధిలోని హాఫీజ్‌పేట్‌లో భారీ క్రికెట్ బెట్టింగ్ ముఠాను మియాపూర్ ఎస్ఓటీ పోలీసులు బట్టబయలు చేశారు. ఫేక్ కంపెనీల పేరిట బ్యాంక్ ఖాతాలను ఓపెన్‌చేసి ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న భార్యభర్తలను పోలీసులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మియాపూర్‌లోని కరన్ అర్జున్ రెసిడెన్సీలో నివాసముంటున్న మాడిశెట్టి అజయ్ (46) అతని భార్య మాడిశెట్టి సంధ్యలు కలిసి మూడు క్రికెట్ బెట్టింగ్ యాప్స్ ద్వారా భారీ స్థాయిలో బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. కాగా మియాపూర్ పోలీసులు వీరి అకౌంట్లను పరిశీలించగా ఏకంగా 40లక్షల రూపాయల విలువైన బెట్టింగ్ లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని బెట్టింగ్‌కు పాల్పడుతున్న భార్యభర్తలను అరెస్ట్‌చేశారు. కాగా రాజస్తాన్‌కు చెందిన జీ.సురేశ్,మాడిశెట్టి కారా లు మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.కాగా బెట్టింగ్ ముఠా సభ్యులతోపాటు వారినుంచి రూ.53వేల నగదును, ఐదు సెల్‌ఫోన్లు, హుండై కారు, ఆన్‌లైన్‌లో దాదాపు 20లక్షల 60వేల రూపాయల మేరకు బ్యాలెన్స్‌ను సీజ్‌చేసినట్లు పోలీసులు తెలిపారు.

## గురుకుల విద్యార్థి జ్వరంతో మృతి!

### ప్రిన్సిపాల్ నిర్లక్ష్యమే కారణం

### తల్లిదండ్రులు, బంధువుల ఆరోపణ



నిఖిల్ (ఫైల్)

**సిర్గాపూర్, మార్చి 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నల్లవాగు (సుల్తానా బాద్) గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి నిఖిల్ (13) మృతి చెందాడు. చిలపల్లికి చెందిన దార నిఖిల్‌కుమార్ వారంరోజుల క్రితం జ్వరానికి గురికాగా ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పట్టించుకోకపోవడంతో విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు రెండు రోజుల క్రితం పాఠశాల నుంచి నిఖిల్‌ను చికిత్స నిమిత్తం నారాయణఖేడ్ పట్టణంలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు.ఆ తర్వాత హైదరాబాద్‌కు తరలించారు. హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. వారం రోజుల క్రితం తమ కుమారుడు జ్వరంతో బాధ పడుతున్నా తమకు సమాచారం ఇవ్వలేదని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. అతడి ఆరోగ్య పరిస్థితి విషమించాక తమకు సమాచారం అందించారని ఆందోళన వ్యక్తం చేశారు. నిఖిల్‌కుమార్ మృతికి ప్రిన్సిపాల్ బాధ్యత వహించాలని తల్లిదండ్రులు పేర్కొన్నారు.

**విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలి: మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి**

గురుకుల పాఠశాల విద్యార్థి నిఖిల్‌కుమార్ మృతికి కారకులైన ప్రిన్సిపాల్, సిబ్బం దిపై చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. విద్యార్థి అంతక్రియలకు రూ. 50వేలను అందించిన మాజీ ఎమ్మెల్యే మృతుడి కుటుంబసభ్యులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. గురుకుల పాఠశాల విద్యార్థి నిఖిల్‌కుమార్ మృతి చెందినట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి హుటాహుటిన పాఠశాలకు చేరుకుని విద్యార్థి మృతిపై ప్రిన్సిపాల్, తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులతో వాకబు చేశారు. పిహెచ్‌సి వైద్యులు ప్రతినెల పాఠశాలలో వైద శిబిరాలు నిర్వహించేలా చూడాలని సూచించారు.

## హైదరాబాద్ ఐటి కార్యాలయంలో సిబిఐ దాడులు

### ఐటి చెల్లించే వారిని టార్గెట్ చేస్తూ మోసాలకు పాల్పడుతున్న ఆరుగురు అరెస్టు

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** హైదరాబాద్ ఆదాయపు పన్ను శాఖ కార్యాలయంలో భారీ మోసం వెలుగు చూసింది. దీనిపై పక్కా సమాచారం అందుకున్న సిబిఐ అధికారులు బషీర్‌బాగ్ ఐటి కార్యాలయంలో పనిచేస్తున్న ఐదుగురు అధికారులతో పాటు ఓ ప్రైవేటు వ్యక్తిని శనివారం నాడు అరెస్టు చేశారు. వీరంతా నిబంధన ల మేరకు ఐటి చెల్లిస్తుండగా వారిని రకరకాలుగా బెదిరింపులకు గురిచేస్తూ లక్షల రూపాయలు లంచం తీసుకున్నట్లు సిబిఐ అధికారులు గుర్తించారు.

చట్టపరంగా ఐటి చె ల్లిస్తున్న వ్యాపారులు, ఇతర వ్యక్తులను వీరు టార్గెట్ చేసినట్లుగా సిబిఐ గుర్తించింది. సిబిఐ అరెస్టు చేసిన వారిలో ఇద్దరు ఐటి ఇన్‌స్పెక్టర్లు, ముగ్గురు ట్యాక్స్ అసిస్టంట్లు, వారితో పాటు వున్న ప్రైవేటు వ్యక్తి వున్నారని తెలిసింది. వీరిని విచారిస్తున్నారు. వీరిని అరెస్టు చేశాక సిబిఐ అధికారులు ఐటి కార్యాలయంతో పాటు అరెస్టయిన వారి ఇళ్లలోనూ సోదాలు చేబట్టి పత్రాలను జప్తు చేశారు.

### 30, 31వ తేదీ సెలవు దినాల్లోనూ

## ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించవచ్చు

**హైదరాబాద్, మార్చి 29 ప్రభాతవార్త:** ఈ నెల 30, 31 సెలవు దినాల్లోనూ ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించవవచ్చునని ప్రభు త్వం తెలిపింది. ఈ మేరకు శనివారం సాయంత్రం ఒక ప్రకటన విడుదల చేసింది. ఆన్‌లైన్‌లో ఎల్ఆర్ఎస్ రుసు ము చెల్లింపునకు ప్రభుత్వం మార్చి 31 వరకూ అవకాశం ఇచ్చింది. ఈ లోపు చెల్లించిన వారికి రాయితీని ఇవ్వనుంది. ఈ నెల 30వ తేదీన ఉగాది, 31వ తేదీన రంజాన్ పండుగల దృష్ట్యా ప్రభుత్వం ఇది వరకే సెలవులు ప్రకటించింది. ఫీజు చెల్లింపు తుది గడువు ఇంకా రెండు రోజులు మాత్రమే ఉన్నందున ప్రజల సౌలభ్యం కోసం ఈ రెండు సెలవుదినాల్లోనూ ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించేందుకు అవకాశం ఇస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ అవకాశంను సద్వినియోగం చేసుకొని రాయితీతో లే ఔట్ ఫీజులు చెల్లించి తమ ఇళ్ల స్థలాలను క్రమబద్ధీకరించుకోవాలని ప్రభుత్వం ప్రజలకు విజ్ఞప్తి చేసింది. కాగా ఇప్పటి వరకు 25,67,107 దరఖాస్తులు దారులలో ఫీజు చెల్లించాలని 20,00,493 మంది లేఖలు పంపించింది. వారిలో 3,25,538 మాత్రమే శుక్రవారం వరకు ఫీజును చెల్లించారు.

## ఉగాది తరువాత రాష్ట్రంలో మక్కల కొనుగోళ్లు

### రంగంలోకి మార్క్‌ఫెడ్

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మక్కల కొనుగోళ్లలో రైతులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు. వ్యాపారులు ఇష్టారాజ్యం ధరలు తగ్గించి కొనుగోలు చేస్తుండటంతో నష్టాలకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర మార్కెటింగ్ ఫెడరేషన్ (మార్క్‌ఫెడ్) రంగంలోకి దిగాలని నిర్ణయించింది. ఉగాది తర్వాత నుండి రాష్ట్ర వ్యాప్తంగా కేంద్రాలను ప్రారంభించి, మక్కల కొనుగోళ్లు చేపట్టేందుకు చర్యలు చేపడుతోంది. మక్కల కనీస మద్దతు ధర క్వింటాలుకు 2,225 రూపాయలు కాగా, మార్కెట్‌లోకి తొలిసారిగా వచ్చిన పంటకు 2,300 రూపాయలు చెల్లించి కొనుగోలు చేశారు. అయితే రాష్ట్రంలోని నిజామాబాద్, నిర్మల్, ఖమ్మం, జగిత్యాల తదితర జిల్లాల్కోలని పలు ప్రాంతాల్లో ప్రస్తుతం 1,800 నుండి 2 వేల రూపాయల వరకూ కొనుగోలు చేస్తుండటంతో రైతులు నష్టపోతున్నారు. దీంతో మక్కలను కొనుగోలు చేయాలని మార్క్‌ఫెడ్ నిర్ణయం తీసుకుంది. కాగా, రాష్ట్రంలో ఈ యాసంగి సీజనులో 8.42 లక్షల ఎకరాల మేర మక్కలు సాగు చేశారు. తద్వారా దాదాపు 22.91 లక్షల టన్నుల చొప్పున దిగుబడి అవుతుందని అంచనా.

# రెట్టింపు వేగంతో సహాయక చర్యలు

### ప్రమాద ప్రదేశం నుండి లోకో ఇంజన్ వెలికితీత

### ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి అభినందన

### ఎస్ఎల్‌బిసి, టన్నెల్ లోపల సహాయకచర్యలు ముమ్మరం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 29, ప్రభాతవార్త:** ఎస్ఎల్‌బిసి టన్నెల్ లోపల సహాయక చర్యలు రెట్టింపు వేగంతో కొనసాగుతున్నాయి. సహాయక బృందాల ఆర్మీ అధికారులు, వికాస్ సింగ్, విజయ్ కుమార్, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాసులు, ఎన్డీఆర్ఎఫ్ అధికారి కిరణ్ కుమార్, ఎస్డీఆర్ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, జిఎస్ఐ అధికారి పంకజ్ తిరుగున్, ర్యాట్ హోల్ మైనర్స్ ప్రతినిధి ఫిరోజ్ ఖురేషి, హైడ్రా, దక్షిణ మధ్య రైల్వే అధికారులు, అన్వి రోబోటిక్స్ ప్రతినిధులు విజయ్, అక్షయ్, జేపీ కంపెనీ ప్రతినిధులలతో ఎస్ఎల్‌బిసి, టన్నెల్ ఇన్లెట్ 1 ఆఫీస్‌లో ఎస్ఎల్‌బిసి, టన్నెల్ ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివశంకర్ లోతేటి మాట్లాడుతూ సహాయక చర్యలలో భాగంగా ప్రతిరోజు నిర్దేశిత లక్ష్యంతో సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు, సహాయక బృందాలు రెట్టింపు వేగంతో సహాయక చర్యలు చేపట్టడంపై, ప్రమాద ప్రదేశం నుండి లోకో ఇంజన్‌ని వెలికితీయడంపై సహాయక బృందాలను ప్రత్యేక అధికారి అభినందిస్తూ, ఇదే స్ఫూర్తితో సహాయక చర్యలను కొనసాగించాలని సూచించారు.

ఎస్ఎల్‌బిసి, టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలలో సహాయక బృందాలు పూర్తిస్థాయిలో నిరంతరం శ్రమిస్తూ, సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నారని, సొరంగంలో ప్రమాదం జరిగిన ప్రదేశంలో మట్టి కింద కూరుకుపోయి వున్న లోకో ట్రైన్ క్యాబిన్లను, లోకో ఇంజన్‌ను వెలికి తీసి, టన్నెల్ బయటకు తీసుకువచ్చినట్లు,లోకో ట్రైన్ ఉన్నటువంటి ప్రదేశంలో మట్టిని తొలగించే పని పూర్తి చేసి,ప్రమాదంలో చిక్కుకున్న వారిని గుర్తించేందుకు, లోపలి ప్రదేశాలలో క్షుణ్ణంగా, పరిశీలిస్తూ సహాయక చర్యలు వేగవంతం చేస్తున్నారని వివరించారు.

ఈ సహాయక చర్యల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన 12 సహాయక బృందాలు సమన్వయంతో, పూర్తి స్థాయిలో సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. సహాయక బృందాల కు కావలసిన సామాగ్రిని అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నట్లు అత్యాధునికమైన సాంకేతిక పరిజ్ఞానంతో సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నట్లు, వారికి అవసరమైన వసతులను సమకూరేల చర్యలు చేపట్టినట్లు ఎస్ఎల్‌బిసి, టన్నెల్ ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి, వివరించారు. ప్రతి రోజూ నిరంతరాయంగా వస్తున్న ఊట నీటిని బయటకు తరలించే ప్రక్రియ, మట్టి తవ్వకాలు, స్టీలును తొలగించే ప్రక్రియ సమాంతరంగా జరుగుతున్నట్లు,4 ఎస్కేవేటర్లు, 2 బాబ్ క్యాట్లు నిరంతరాయంగా మట్టిని తొలగిస్తూ, కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటకు తరలిస్తున్నట్లు వివరించారు. మట్టి తవ్వకాలకనుగుణంగా కన్వేయర్ బెల్ట్‌ను, వెంటిలేషన్ పునరుద్ధరణ పనులనూ చేపడుతున్నట్లు ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి, తెలియజేశారు.

# నేటి నుంచి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

### మృత్సంగ్రహణం, అంకురార్పణలతో ఉత్సవారంభం

### దేదీప్యమానంగా వెలుగొందుతున్న భద్రగిరిక్షేత్రం

### ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్న కూలింగ్ ఎయిర్‌ఫాగ్



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో జరగనున్న విశ్వావసు నామ సంవత్సరం చైత్ర శుద్ధ పాడ్యమి అయిన ఆదివారం వసంతపక్ష ప్రయుక్త నవాహ్నిక శ్రీరామనవమి తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభం అవ్వనున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఏప్రిల్ 6వ తేదీన శ్రీసీతారాముల పరిణయం, 7వ తేదీ శ్రీస్వామి వారి మహాపట్టాభిషేకం అంగరంగ వైభవోపేతంగా జరగనుంది. ఈ వేడుకకు అత్యంత శోభాయంగా శిల్పకళానైపుణ్య సంశోభితమైన మిథిలా స్టేడియంలోని కళ్యాణ మండపం ఆకర్షణీయంగా ముస్తామైంది. దేవా లయానికి విద్యుద్దీ పాలంకరణ చేపట్టడంతో దేదీప్యమానంగా వెలు గొందుతుంది. ఈ తరుణంలో ఆదివారం ఉగాది పండుగను పురస్కరించుకుని ఉగాది ప్రసాద వితరణ, ఉదయం 9 గంటల నుంచి ఉత్స వారంభం జరగనుంది. ఋత్విక్ వరణం -రక్షా బంధనం – రక్షాబంధనం – స్నపన తిరుమంజనం, సాయంత్రం మృత్సంగ్రహణం, శ్రీస్వామి వారి ఉత్సవాలను కల్పవృక్షవాహనంపై ఆశీనులను చేసి తిరువీధి సేవ అనంతరం, రాత్రి 7 గంటల నుంచి 8 గంటల వరకు నూతన పంచాంగ శ్రవణం – ఉత్సవాంకుర్పాణ మహోత్సవాలను నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని దేవస్థాన యంత్రాంగం రూ.2.5కోట్లు వెచ్చించి ఏర్పాట్లు గావిస్తున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా సకల సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు దేవస్థాన కార్యనిర్వ హణాధికారి ఎల్.రమాదేవి వెల్లడించారు. 90 శాతం ఏర్పాట్లను పూర్తి చేశారు. పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. దేవాలయం, కళ్యాణ మండపం పరిసర ప్రాంతాలు చలువ పందిళ్ళు, చాందిని వస్త్రాలతో అలంకరిస్తున్నారు. ఏప్రిల్ 6,7వ తేదీలలో జరిగే శ్రీస్వామి వారి కళ్యాణం, మహాపట్టాభిషేకం కార్యాలను వీక్షించేందుకు వచ్చే భక్తుల సౌకర్యార్థమై వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకుని జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ చొరవతో మిథిలాస్టేడియం ప్రాంగణం మొత్తం కూలింగ్ ఎయిర్ ఫాగ్‌ను ఏర్పాటు చేయనున్నారు. కాగా ఈ యేడు ఎయిర్‌కూలింగ్ ఫాగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. శ్రీస్వామి వారి కళ్యాణం వీక్షించదలచిన భక్తులకు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. భద్రాద్రిటెంపుల్. తెలంగాణ.జీవోవి.ఇన్ అనే వెబ్‌సైట్‌లో సెక్టార్ టిక్కెట్లను ఆన్‌లైన్‌లో పొందుపరిచారు. అదేవిధంగా 5 ప్రసాద కౌంటర్‌లను ఏర్పాటు చేయనున్నారు. కోర్టు ఏరియా, రామానిలయం, సీతానిలయం, ఆలయంలో శ్రీఆంజనేయస్వామి వారి ఆలయం వెనుక, క్యూలైన్ల వద్ద, స్టీమర్ రోడ్ (కళ్యాణ మండపం వెనుక వైపున పార్కింగ్ వద్ద) ఏర్పాటు చేయనుండగా, 8 తలంబ్రాల కౌంటర్‌లను సిద్ధం చేయనున్నారు.

**ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

ఆదివారం నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతున్న దృష్ట్యా శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణం తిలకించడానికి 250 మంది వివిఐపీలు, 500 మంది వీఐపీలు, సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్లు, హైకోర్టు, సుప్రీం కోర్టు జడ్జిలు వారి కుటుంబాలతో వచ్చే అవకాశం ఉన్నందున వారి హోదాలకు తగ్గట్టు కూర్చోవడానికి సీట్లు అమర్చాలని అన్నారు.

### సెల్‌ఫోన్ చోరీలు, మిస్సింగ్ కేసుల విచారణలో

# ద్వితీయ స్థానంలో తెలంగాణ

### సిఇఐఆర్ పోర్టల్‌తో బాధితులకు ఊరట

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** సెల్ ఫోన్‌ల చోరీలు, మిస్సింగ్ కేసుల విచారణలో, బాధితులకు న్యాయం చేకూర్చడంలో తెలంగాణ సిఐడి విభాగం మరోసారిదేశంలో ద్వితీయ స్థానంలో సాధించి మరో ఘనతను అందుకుంది. కేంద్ర టెలికమ్యూనికేషన్స్ శాఖ సహకారంతో దేశ వ్యాప్తంగా ఏర్పాటైన సెంట్రల్ ఇక్విప్‌మెంట్ ఐడెంటిటి రిజిస్టర్ (సిఈఐఆర్)ను వాడి గత 2023 ఏప్రిల్ నుంచి 2025 ఏప్రిల్ వరకు రెండేళ్ల వ్యవధిలో రాష్ట్ర వ్యాప్తంగా 70,058 సెల్‌ఫోన్లను నిందితుల నుంచి స్వాధీనం చేసుకుని బాధితులకు అందచేశారు. సగటున రోజుకు 98 ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేస్తున్నారు.

గతంలో ఇది 82 ఫోన్లు వుండ గా ఇప్పుడు 98కి పెరిగింది. కాగా సెల్‌ఫోన్ చోరీలు, మిస్సిం గ్ కేసులను తీవ్రంగా పరిగణించిన కేంద్రం ఈ తరహా కేసులను వేగంగా పరిష్కరించేందుకు సిఈఐఆర్ ను 2023 ఏప్రిల్ నెలలో ప్రారంభించడం తెలిసిందే. దీనికి సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 31 పోలీసు యూనిట్లలోని 780 పోలీసు స్టేషన్లకు సిఈఐఆర్ యూజర్ ఐడిలను అంద జేయడం విదితమే. ఈ సందర్భంగా అన్ని పోలీసు స్టేషన్లలో ఎంపిక చేసిన వారికి దీని అమలుకు సంబంధించి శిక్షణ ఇచా ్చరు. కాగా సిఈఐఆర్ పోర్టల్ కు రాష్ట్ర వా ్యప్త నోడల్ అధికారిగా సిఐడి చీఫ్ శిఖా గోయల్ వ్యవహరిస్తున్నారు.

ఫోన్ల రికవరిలో హైదరాబాద్‌లో 10,861 వుండగా సైబరాబాద్‌లో 9258, రాచకొండలో 7488 వున్నాయి. అయితే దేశ వ్యాప్తంగా నేరగాళ్ల నుంచి సెల్‌ఫోన్ల రికవరీలో తెలంగాణ గతంలో మొదటి స్థానంలో వుండగా రెండేళ్ల నుంచి రెండవ స్థానానికి పరిమితమవ డం గమనార్హం.

## ఆర్టీసీ బస్సు, ఇన్నోవా కారు ఢీ

### ఐపిఎస్ ఆఫీసర్ మృతి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 29, ప్రభాతవార్త:** శ్రీశైలం ఘాట్ రోడ్డులో శని వారం చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో మహారాష్ట్ర రాష్ట్రానికి చెందిన ఐపిఎస్ అధికారి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. సిఐ శంకర్‌నాయక్ తెలిపిన వివరాల ప్రకారం... మహా రాష్ట్రకు చెందిన ఐపిఎస్ అధి కారి సుధాకర్ పటేర్, మరి కొందరితో కలిసి టిఎస్ 09 ఎఫ్‌డీ 1166 నెంబరు గల ఇన్నోవా కారులో శనివారం శ్రీశైలం దైవ దర్శనానికి బయలు దేరారు. శ్రీశైలం నుండి హైదారాబాద్ వెళుతున్న బిహెచ్ఇఎల్ డిపో బస్సు, ఇన్నోవా కారు దోమలపెంట సమీపంలో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఐపిఎస్ అధికారి సుధాకర్ పటేర్‌తో పాటు మరో వ్యక్తి భగవత్ కృష్ణారావు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను అచ్చంపేట ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స కోసం వెల్దండ మండల సమీపంలోని యెన్నం హాస్పటల్‌కు తరలించారు. కాగా చికిత్స పొందుతూ ఇద్దరు మృతి చెందినట్లు సిఐ తెలిపారు. వారి మృతదేహాలను కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రిలో పంచనామా నిర్వహించి బంధువులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు.



ఐపిఎస్ అధికారి సుధాకర్ పటేర్

## సన్న బియ్యం పంపిణీ అభినందనీయం

### రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త :** ఉగాది సందర్బంగా రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణి చేయడానికి ఏర్పాట్లు చేయడం అభినందనీయమని రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి అన్నారు. సన్నబియ్యం పంపిణీ దేశంలోనే మొదటి సారి అవుతుందని చెప్పారు. ఈమేరకు శనివారం ఒక ప్రకటనలో ఈ కార్యక్రమం సన్న వడ్లు పండించే రైతులకు కూడా పరోక్షంగా లాభం చేకూరుతుందన్నారు. రాష్ట్రంలో ప్రజాపాలన సాగుతోందన్నారు. ఇందిరమ్మ బాటలో అనేక సంక్షేమ పథకాల అమలు జరుగుతున్నాయని వివరించారు. ఇందులో భాగంగా 3 కోట్ల 10 లక్షల లబ్ధిదారులకు సన్న బియ్యం పంపణీ అని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి అనేక సంస్కరణలు చేపడుతోందన్నారు. గతంలో ఇందిరాగాంధీ గరీబి హటావో అనే నినాదంతో అనేక సంస్కరణలు తీసుకువచ్చింది. పేదలకు భూములు పంపిణీ, బ్యాంకుల జాతీయకరణ చేసిందన్నారు.


తెలంగాణ ప్రభుత్వం

**పురపాలక సంఘ కార్యాలయము :: మిర్యాలగూడ జిల్లా నల్లగొండ**

లేఖ నెం.యం.ఇ/2203/యం.యం/2025 **ఇన్విటేషన్ ఆఫ్ కొటేషన్ నోటీస్** తేది: 29.03.2025

పురపాలక సంఘం మిర్యాలగూడ పెద్దచెరువు గట్టు మినీ చెరువు గట్టు సుందరీకరణ ఏర్పాటు చేయుట మరియు ఫ్లై ఓవర్ ప్రాంతం మరియు మునిసిపల్ కార్యాలయ ప్రాంతం యొక్క సుందరీకరణ కొరకు అంచనా ఖర్చు చేయడానికి వివిధ సంస్థలు మరియు ఏజెన్సీల నుండి కొటేషన్‌లు కోరబడుతున్నవి. వారి నుండి పిలవడం జరుగుతుంది. ఈ క్రింది చూపిన మెటీరియల్స్‌కు కొటేషన్లు కోరబడుచున్నవి. పెద్ద చెరువు గట్టు సుందరీకరణ: 1) ఫుడ్ కోర్టులో కూర్చునే బెంచ్‌లు నెలకొల్పుట. 2) ట్రెండీ చెకర్స్ టైల్స్‌తో ఫౌంటెన్ గ్యాలరీ ఫ్లోరింగ్. 3) 2 సీటర్ See Saw 2 సీటర్ స్వింగ్, మెర్రీ గోరౌండ్ 4 సీటర్, నిచ్చెనతో స్లైడర్ లాంటి పిల్లల ఆటల వస్తువుల ఏర్పాటు. 4) స్పైనాకర్, చెస్ట్ ప్రెస్, షోల్డర్ ప్రెస్, బ్యాక్ ఎక్స్‌టెన్షన్, లెగ్ ఎక్స్‌టెన్షన్ & స్టాండింగ్ ట్విస్టర్ లాంటి ఓపెన్ GYM ఐటమ్‌ల ఏర్పాటు. 5) స్మార్ట్ ఆటోమేటెడ్ వాటర్ డిస్పెన్సింగ్ యూనిట్‌లు. 6) UV రెసిస్టెంట్ కెమికల్ కోటింగ్ కలిగి ఉన్న కళాత్మక పనితో తయారైన [illegible] శిల్పం సరఫరా మరియు ఫిక్సింగ్. 7) కళాత్మక పనితో అందమైన డస్ట్‌బిన్‌లు. 8) ఫౌంటెన్ యొక్క స్థాపన మరియు ఏర్పాటు. 9) 200 KV ట్రాన్స్‌ఫార్మర్ స్థాపన మరియు ఏర్పాటు. 9) కాలిబాట ఇరువైపులా ఆకుపచ్చదనం యొక్క వృద్ధి. 10) ఫోర్ వే వెంబడి LED విద్యుద్దీపాలతో 6 మీటర్ల ఎత్తున అలంకార ప్రాయంగా విద్యుత్ స్తంభం ఏర్పాటు. 11) 3.20 మీటర్ల వెడల్పు కాలిబాట వెంబడి త్రీసీటర్ బెంచీల ఏర్పాటు. 12) గేట్‌ల యొక్క నిర్మాణం. 13) 3.20 మీటర్ల వెడల్పు కాలిబాట వెంబడి త్రీసీటర్ బెంచీల సరఫరా. ఫ్లై ఓవర్ ఏరియా మరియు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా యొక్క సుందరీకరణ:- 1. కళాత్మకంగా పెయింటింగ్. 2. శిల్పాలు. 3. మొక్కలు నాటడం. 4. సెల్ఫ్-సర్వీస్ రెస్టారెంట్ కళాత్మకంగా ప్లాట్‌ఫారం. 5. కళాత్మకమైన కూర్చునే బెంచ్‌లు. 6. కళాత్మకంగా ఉండే డస్ట్‌బిన్‌లు వగైరా. పైన చూపబడిన పెద్ద చెరువు మినీ ట్యాంక్ బండ్ సుందరీకరణ ఏర్పాటు మరియు ఫ్లై ఓవర్ మరియు మునిసిపల్ కార్యాలయ ప్రాంతం సుందరీకరణ కొరకు మెటీరియల్స్ రేట్స్ 3 రోజులలో అనగా 29.03.2025 నుండి 02.04.2025 వరకు మునిసిపాలిటీ కార్యాలయంలో ఇవ్వగలరు.

DIPR.No.12073-PP/CL/Advt/1/2024-25, తేది: 29.03.2025 సం/- కమిషనర్, మిర్యాలగూడ మునిసిపాలిటీ

**The Singareni Collieries Company Limited**
(A Government Company)
Regd. Office: KOTHAGUDEM- 507101, Telangana.
E-PROCUREMENT TENDER NOTICE

Tenders have been published for the following Services/Material Procurement through e-procurement platform. For details, please visit https://tender.telangana.gov.in-or- https://scclmines.com

**NIT/Enquiry No. - Description / Subject - Last date and time for Submission of bid(s).**

**EST24O0157** - Procurement of Danger Tags to STPP, Jaipur, Mancherial, Telangana on value rate contract basis for a period of two years - **11.04.2025 - 12.01 PM.**

**EST24O0159** - Electrical wiring in Quarters, Guest houses, Office buildings, Stores Sheds and Other establishments at STPP, Jaipur, Mancherial, Telangana on value rate contract basis for a period of two years - **11.04.2025 - 12.01 PM.**

**EST24O0160** - Procurement of submersible pumps to STPP, Jaipur, Mancherial, Telangana - **11.04.2025 - 12.01 PM.**

**EST24O0161** - Procurement of Stanvac make Insulation Spray (up to 11KV) for HT & LT Switchgear and motors at STPP, Jaipur, Mancherial, Telangana - **15.04.2025 - 12.01 PM.**

**EST24O0162** - Procurement of level switches installed in Air handling units of HVAC system and level sensing probes installed in unloading spouts of fly ash and HCSD silos at STPP, Jaipur, Mancherial, Telangana - **15.04.2025 - 12.01 PM.** **GM (E&M), STPP**

**E102400431** - Procurement of NFLP Field Switches and Ring Main units - **15.04.2025 - 17:00 Hrs.**

**E152400441** - Procurement of Fish Plates with Bolt and Nut for 30 LB Rails under Rate Contract for a period of 2 years - **16.04.2025 - 17:00 Hrs.**

**E132400442** - Procurement of Soya Lecithin (Industrial Fluid grade) for use in SME manufacturing plants located at Ramagundam (RGM) and Manuguru (MNG) areas of SCCL for a period of 24 months - **16.04.2025 - 17:00 Hrs.**

**E102400432** - Procurement of Short firing Cables 7/0.455 - 17.04.2025 - 17:00 Hrs. **GM (MP)**

**NIT/Enquiry No. - Description / Subject / Estimated Contract Value - Last date and time.**

**CRP/CVLRG-II/TN-105/2024-25, Dt.26.03.2025** - Re-surfacing of existing internal roads at Mahakavi Pothana colony, RG.II Area, Godavarikhani, Peddapalli Dist., Telangana state - Rs. 2,03,67,539/- - **10.04.2025 - 04.30 PM.**

**CRP/CVL/KGM/TN-106/ 2024-25 dt.27.03.2025** - Construction of Cement Concrete drains and ramps in front side of MD and MC type quarters at P.V Narasimha Rao Colony, Sathupalli, Khammam District, Telangana state - Rs. 58,13,004/- - **11.04.2025 - 04.30 PM.** **GM (Civil)**

PR/2025/ADVT/STPP/MP/CVL/32
DIPR.No.12389-PP/CL/Advt/1/2024-25, Dt: 29.03.2025





డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తీర్మానాన్ని సీఎం రేవంత్‌రెడ్డి సభలో ప్రవేశపెట్టి ఆమోదింప చేయడంతో అసెంబ్లీ సమావేశాలపై జాతీయ దృష్టి పడింది. డీలిమిటేషన్ వల్ల జనాభా తగ్గించిన రాష్ట్రాలు నష్టపోకూడదని సిఎం అన్నారు. ప్రస్తుతం ఉన్నలోక్‌సభ నియోజకవర్గాలనే కొనసాగించాలని చెప్పారు. అసెంబ్లీ నియోజకవర్గాలను 153కుపెంచాలని సూచించారు. ప్రస్తుత జనాభాకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ సీట్లను పెంచాలని తెలిపారు. డీలిమిటేషన్ పై కేంద్రం ఇంకానిర్ణయం తీసుకోలేదని కొందరు అంటున్నారని సీఎంరేవంత్ రెడ్డి చెప్పారు. జనాభా నియంత్రణపైకేంద్రం ఆదేశాలను దక్షిణాది రాష్ట్రాలు పాటించాయని గుర్తు చేశారు. ఉత్తరాది రాష్ట్రాలు జనాభాను నియంత్రించలేదన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు ప్రస్తుతం లోక్‌సభలో 24 శాతం ప్రాతినిధ్యం ఉందని చెప్పుకొచ్చారు. డీలిమిటేషన్‌జరిగితే లోక్ సభలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం 19 శాతానికి పడిపోతుందని ఆందోళన చెందారు. డీలిమిటేషన్ అనేది దక్షిణాది రాష్ట్రాలను లిమిట్‌లో పెట్టడానికే, దీనిపై అందరూ ఒకేమాటపై ఉండాలని సూచించారు. ప్రభుత్వం పెట్టే తీర్మానానికి పార్టీలకు అతీతంగా మద్దతు ఇవ్వాలని వివరించారు. ఏపీ, తెలంగాణ శాసనసభ నియోజకవర్గాలను పెంచాలని పునర్విభజన చట్టంలోఉందన్నారు. జనాభా లెక్కలతర్వాత నియోజక వర్గాలు పెంచుతామని కేంద్రం చెప్పిందని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. 2011జనాభా ప్రకారమే సిక్కిం, జమ్ముకశ్మీర్ నియోజక వర్గాలను పెంచారు. రాజకీయ ప్రయోజనం లేకపోవడంతోనే తెలుగు రాష్ట్రాల అసెంబ్లీ సీట్లు పెంచలేదు. 24శాతం ప్రాతినిధ్యం ఉన్నదక్షిణాదిరాష్ట్రాలు కేంద్రానికి 36శాతం పన్నులుకడుతున్నాయి. ఆర్థిక ప్రయోజనాలను వదులుకున్నా రాజకీయ ప్రయోజనాలను వదులుకోబోం. డీలిమిటేషన్‌పై ఆనాడు వాజపేయి చేసిన తీర్మానానికి బీజేపీ కట్టుబడి ఉందా? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

# విజయవంతంగా సాగిన తెలంగాణ అసెంబ్లీ

**డాక్టర్ వై.నాగేశ్వర్‌రావు**

తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈసారి దద్దరిల్లాయి. అధికార,విపక్షాలు అమీతుమీ అన్నట్లుగానే సభ చర్చల్లో పాల్గొన్నాయి. గతం కంటే మరింత ప్రజాస్వామికంగా సభలు జరిగాయి. విపక్షసభ్యులు ఈసారి సభలోనినాదాలతో, ధర్నాలతో హోరెత్తించకుండా సుదీర్ఘ ప్రసంగాలు చేసేందుకే యత్నించారు. గతపదేళ్ల పాలనపై అధికార పక్షసభ్యులు, మంత్రులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తగా, విపక్ష సభ్యులు కాంగ్రెస్ 15 నెలల పాలన తీరుపై విమర్శలు సంధించారు. ఈసారి సిఎం రేవంత్‌రెడ్డి సభలో రాజకీయ ఆసక్తికరమైన, సుదీర్ఘమైన ప్రసంగాలు రెండు,మూడు దశల్లో చేశారు. విపక్షాలు సంధించిన ప్రశ్నలకు ఆయనే స్వయంగా సమాధానాలు చెప్పేందుకు యత్నించారు.పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుండగా ఆ అంశాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ ఉపఎన్నికలు రావనిసభలో సిఎం రేవంత్ రెడ్డి చెప్పడంతో విపక్ష సభ్యులు ఆందోళనకు దిగారు. మొత్తంగా ఈసారి సభలు ఆసక్తిగానే సాగాయి. ఈనెల 12న ప్రారంభమైన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈసారి 11రోజుల పాటు కొనసాగాయి. మొత్తం 97గంటల పాటు సమావేశాలు జరిగాయి.16 స్టార్డ్ కశ్చన్లకు మంత్రులు మౌఖికంగా సమాధానం ఇచ్చారు. 27స్టార్ట్ క్వశ్చన్లకు రాత పూర్వక సమాధానాలు ఇచ్చారు.79 అన్‌స్టార్డ్ క్వశ్చన్లకు సమాధానాలు ఇచ్చారు. 22 మంది సభ్యులు సప్లిమెంటరీ ప్రశ్నలు వేశారు. సభ్యులు 146 ప్రసంగాలు చేశారు. మొత్తం మూడు తీర్మానాలను అసెంబ్లీ ఆమోదించింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న డీలిమిటేషన్ విధానానికి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టగా సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. బంజారాలు,లంబాడాల మాతృభాష 'గోర్‌బోలీ'ని రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం అమోదింపజేసినందుకు పలువురు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క, సిఎం రేవంత్‌రెడ్డి ఒకరోజు ఢిల్లీ పర్యటనకు వెళ్లినప్పుడు అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు సభను సమన్వయం చేశారు. అసెంబ్లీ కార్యదర్శి డా.వి.నరసింహాచార్యులు ఉభయ సభల నిర్వహణకు సమన్వయం చేశారు. లంబాడా,బంజారాల చిరకాల ఆకాంక్ష ఆయన 'గోర్‌బోలి' భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలని కేంద్రాన్ని కోరుతూ మంత్రి జూపల్లి కృష్ణారావు సభలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభఏకగ్రీవంగా ఆమోదించింది. అసెంబ్లీ రికార్డుల ప్రకారం సభలో సభ్యులుగా ఇప్పటి వరకు కాంగ్రెస్ సభ్యులు 65 మంది, బిఆర్ఎస్ 38మంది, బిజెపి 8మంది, ఎంఐఎం 7 మంది, సిపిఐ ఒకరు ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర మూడవ శాసనసభ 5వ సమావేశాలు సజావుగా జరగడానికి సహకరించిన శాసనసభ సభ్యులకు, రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రతిపక్షాల



సభ్యులకు, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఉద్యోగులు, పోలీసుశాఖ అధికారులు, సిబ్బంది, శాసనసభ అధికారులు, సిబ్బంది,మీడియా ప్రతినిధులకు అసెంబ్లీ స్పీకర్‌గడ్డం ప్రసాద్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా చర్చలు అర్థవంతంగా జరిగాయని పేర్కొన్నారు. తమ నియోజకవర్గాలలోని సమస్యలను సభ్యులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. సమావేశాలు ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రతిఫలించాయని సంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈసారి అసెంబ్లీలో 38పద్దులపై సంపూర్ణంగా చర్చలు జరిగాయి, ఒక దశలో 5,6సార్లు రాత్రి పొద్దుపోయేవరకు చర్చలు సాగాయి. సభలో మంత్రులు అన్ని పద్దులపై సమాధానాలు ఇచ్చారు. సభ ప్రారంభం రోజు ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించారు. తర్వాత రెండు రోజులపాటు గవర్నర్ ప్రసంగంపై చర్చసాగింది.ధన్యవాద తీర్మానంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సమాధానం ఇచ్చారు. తర్వాత 17,18 తేదీలలో ఒక స్థానిక సంస్థల్లో 42శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు, రెండు విద్యా,ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ బిల్లులపై చర్చ ఆమోదం జరిగాయి. ఇలా మొత్తం 12బిల్లులను ప్రవేశపెట్టగా, అందులో అవయవమార్పిడి చట్టసవరణ బిల్లు కూడా ఆమోదంపొందింది. ఈసారిప్రశ్నోత్తరాలు రెండుసార్లుమాత్రమే ఉన్నప్పటికీ, జీరో అవర్‌లో దాదాపు 270సార్లు సభ్యులు మాట్లాడారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు మూడో రోజు (శనివారం) హాట్ హాట్‌గా జరిగింది. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై శనివారం చర్చ జరిగింది. రుణమాఫీ, బకాయిల చెల్లింపు తదితర అంశాలపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ మధ్య పోటాపోటీగా మాటల యుద్ధం సాగింది. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గవర్నర్ ప్రసంగ తీర్మానంపై సుదర్ఘీంగా సమాధానమిచ్చారు. తదుపరి తెలంగాణ శాసనసభలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సవరణ బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టింది. తెలుగు విశ్వవిద్యాలయం ఇక నుంచి సురవరం ప్రతాప్‌రెడ్డి విశ్వవిద్యాలయంగా మారనుంది. ఉభయసభలు ఆమోదించాయి. శాసనమండలి సభ సమావేశాలు 8రోజులపాటు జరగ్గా, అందులో 51గంటల పాటు 9నిమిషాల పాటు కొనసాగింది. సభ్యులు 130సార్లు ప్రసంగించారు. 12బిల్లులను ఆమోదించింది. డిలిమిటేషన్ వ్యతిరేక తీర్మానాన్ని మండలి ఆమోదించింది. రిటైర్డ్ అయిన 8 మంది ఎమ్మెల్సీలకు, మేలో రిటైర్ కాబోయే మరొక ఎమ్మెల్సీకి సిఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా మండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి సన్మానం చేయించారు. తెలంగాణలో చారిత్రాత్మకమైన బిల్లులు ఆమోదం పొందాయి. బీసీలకు మేలు జరిగే బీసీ రిజర్వేషన్లకు సంబంధించి రెండు బిల్లులకు తెలంగాణ శాసనసభ ఆమోదం లభించింది. బీసీలకు 42 రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభలో ప్రవేశపెట్టిన బిల్లులను శాసనసభ,శాసనమండలి ఆమోదించింది. అలాగే, తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లునుసైతం అసెంబ్లీ ఆమోదంతెలిపింది. 1979లో మండల్ కమిషన్ వేశారని, మండల్ కమిషన్‌తోనే బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత ప్రారంభమైందని సీఎంఅన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుపై కేంద్రం నుంచి అంగీకారం కోసం పోరాడుతామని, ప్రధాని మోడీని కలిసేందుకు అన్నిపార్టీల నేతలు ముందుకురావాలని పిలుపు నిచ్చారు. దీనికి సంబంధించి ఏప్రిల్ తొలివారంలో అఖిల పక్షాన్ని వెంటతీసుకుని సిఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లే అవకా శంఉంది. చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించేలా అవసరమైన రాజ్యాంగ సవరణ జరిగేలా అందరం కలిసి పోరాడుదామని, పార్లమెంటులో చట్టంకోసం మోదీ, రాహుల్‌గాంధీని కలుద్దామన్నారు. రాష్ట్రంలో మొత్తం జనాభాలో బలహీనవర్గాలకు చెంది న జనాభా 56.36శాతం ఉన్నట్లు పక్కాగా లెక్కతేలిందని తెలియచేశా రు.బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వం ప్రకటన చేసినప్పటినుండి, కమిషన్‌ఏర్పాటు, మంత్రివర్గం, శాసనసభ ఆమోదంవరకూ జరిగిన ప్రక్రియను వివరిస్తూ దీనికి గుర్తుగా ఫిబ్రవరి 4వ తేదీన సామాజిక న్యాయదినోత్సవం కింద ప్రకటించినట్లు చెప్పారు. పార్లమెంట్‌లో బిసి రిజర్వేషన్లబిల్లు ప్రస్తావనకువచ్చేలాతమ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీని కూడా కలుస్తామన్నారు. రాహుల్‌గాంధీ అప్పాయింట్‌మెంట్ తీసుకోవాల్సిందిగా టిపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌ను కోరుతున్నానని, ప్రధాని మోడీ అప్పాయింట్‌మెంట్ ఇప్పించే బాధ్యత తీసుకోవాలని కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్,బిజెపి సభాపక్ష నాయకుడిని కోరుతున్నట్లు సభలో ప్రకటించారు. కాగా వారం రోజుల క్రితమే ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ప్రధానికి లేఖ రాశారు. కాంగ్రెస్,బిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం,సిపిఐ నాయకులతో ప్రధానిని కలిసేందుకు అపాయింట్‌మెంట్ కోరుతూ లేఖ రాశారు. స్థానికసంస్థలతో పాటు విద్య,ఉద్యోగ రంగాల్లో వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు 42శాతానికి పెంచాలని రెండు బిల్లులను ఏకగ్రీవంగా శాసనసభ అమోదించినట్లుగా ప్రధానికి లేఖలోతెలిపారు. ఈనేపథ్యంలో బిల్లులకు కేంద్ర మద్దతు కోరేందుకు అపాయింట్ మెంట్‌ఇవ్వాలని ఆ లేఖలో ప్రధానిని కోరారు. ఇదిలా ఉండగా, అపాయింట్‌మెంట్ కోసం ప్రధానికి రాసిన లేఖ కాపీలను కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లకు సిఎం పంపినట్లు సమాచారం. ●

రాష్ట్రం
తమిళనాడు

# కొత్త 'దళ 'పతి!

**ఎ.వి.వి ప్రసాద్**

ఇల్లు అలకాలి. ముగ్గులు పెట్టాలి, పండుగరావాలి. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ 'సమరోత్సాహం' చూస్తుంటే ఇల్లు అలకడం పూర్తికాకుండానే పండుగ వచ్చేసినట్లు భావిస్తున్నట్లుగా కనిపిస్తోంది. తాను జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలనుకోవడంలో తప్పులేదుకానీ, 'విభజన' రేఖలపై నిలబడి ఆ చక్రాన్ని వేలికి ధరించాలనుకోవడంలోనే కొంత 'అత్యాశ' పేరుకు పోయినట్లుగా కూడా కనిపిస్తోంది.తండ్రి, డిఎంకె పార్టీ వ్యవస్థాపక అధినేత కరుణానిధి కంటె తాను ఒక మెట్టుపైన నిలబడాలనే ధోరణి కూడా స్టాలిన్ వ్యవహారశైలిలో ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా యేడాది వ్యవధి ఉంది. పార్లమెంటుకు ఇంకా నాలుగేళ్ల వ్యవధి ఉంది. ఈ పరిస్థితిలో ఇప్పటి నుంచి రంగం సిద్ధం చేసుకోవడం అవసరమని ఆయన భావించి ఉండవచ్చు. త్రిభాషా సూత్రం, నియోజక వర్గాల పునర్విభజన (డీ లిమిటేషన్) అందుకు మెట్లుగా ఆయన భావించి ఉండవచ్చు. అయితే తానొక్కడే యుద్ధంలోకి దిగకుండా తనతోపాటు మొత్తం దక్షిణాదిని, ఉత్తరాదిలో కూడా భావసా రూప్యతగల ఇద్దరు, ముగ్గురిని కలుపుకొని బరిలోకి దిగడంలోనే ఆయన విస్తృత రాజకీయ వ్యూహం ఏమిటో అర్థమవుతోంది. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీలకు అది కాంగ్రెస్ కావచ్చు, బిజెపి కావచ్చు. దక్షిణాది రాష్ట్రాలలోని ప్రాంతీయ పార్టీలు ఎంతోకొంత మద్దతు నివ్వడం, ఫలితంగా అప్పటి వాటి డిమాండ్లు కొంత వరకైనా సాధించుకోవడం ఇప్పటి దాకా జరుగుతోంది. బహుశా ఆ కారణంగానే కేంద్రంతో యుద్ధం ప్రకటించే సాహసం దక్షిణాదిలోని ఏ పార్టీ చేయలేకపోతోంది. కానీ ఇప్పుడున్న కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ మినహా ఇతర ఏ రాష్ట్రం నుంచి మద్దతు లేకపోవడంతో దానిని తాను ఉపయోగించుకోవాలని కూడా స్టాలిన్ భావించి ఉండవచ్చని పరిశీలకులు భావిస్తున్నారు. దక్షిణాదిలోని ఐదు రాష్ట్రాలలో రెండు చోట్ల కాంగ్రెస్, ఒకచోట డిఎంకె అధికారంలో ఉన్నాయి. ఈ రెండు పార్టీలు పరస్పరం పొత్తు కొనసాగిస్తున్నవే. ఎపిలోని టిడిపి జనసేన కూటమి ఎన్‌డిఎలో భాగస్వామ్య పక్షాలు గనుక అక్కడి నుండి మినహా మిగిలిన నాలుగు రాష్ట్రాల నుంచి సిఎంలు స్టాలిన్ బాటపట్టడంతో ఇప్పుడు అదో పెద్ద కూటమిగా మారినట్లు కనిపిస్తోంది. కొన్ని దశాబ్దాలుగా డిఎంకె పార్టీ హిందీ వ్యతిరేక విధానాన్నే అనుసరిస్తోంది గనుక ఇప్పుడు ఆ వివాదాన్ని తిరిగి లేవనెత్త డంలో ఆశ్చర్యమేమీ లేదు. అయితే ఆ అంశం లో స్టాలిన్ ఒంటరి వాడు కావచ్చు. మిగిలిన రాష్ట్రాలు త్రిభాషా సూత్రాన్ని ఎక్కువ వ్యతిరేకించకపోవడంతో దానిపై 'ఇతరుల' మద్దతు ఆయనక లభించకపోవచ్చు. అందుకే 'డీలిమిటేషన్' జెండాను అందుకొన్నట్లుగా కనిపిస్తోంది.



ఎంకె స్టాలిన్

స్టాలిన్ పిలుపుని వ్వగానే మార్చి 22న చెన్నైలో జరిగిన 'మహాసదస్సు'కు నలుగురు సిఎంలు, ఇద్దరు డిప్యూటీ సిఎంలు, ఏడు రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరై స్టాలిన్‌కు పూర్తి మద్దతు ప్రకటించారు. ఆ వార్త సహజంగానే జాతీయ రాజకీయాల్లో పెను సంచలనం కలిగించింది. అక్కడితో స్టాలిన్ వ్యూహం చాలావరకు ఫలించి నట్లేనని చెప్పాలి. తెలంగాణ అసెంబ్లీలో గత గురువారం (27,మార్చి) చెన్నై చర్చల డీ లిమిటేషన్ తీర్మానాన్ని ప్రతిపాదించి ఆమోదించడంతో మరోమెట్టు ఎక్కినట్లయింది. వెంటనే స్టాలిన్ తన హర్షాన్ని ప్రకటించారు కూడా. లభించిన మద్దతుతో డీలిమిటేషన్‌తోపాటు మరికొన్ని అంశాలు కూడా స్టాలిన్ బృందం తెరపైకి తెచ్చింది. వాటిలో ప్రధానం రాజకీయంగా దక్షిణాదికి తగిన ప్రాధాన్యం లభించాలనీ, లేకుంటే 'దక్షిణాది జెండా' ఎగరేస్తామనీ పరోక్షంగా హెచ్చరించి నట్లయింది. రాజకీయ ప్రాధాన్యమంటే ప్రధాని, లేదా రాష్ట్రపతి పదవుల్లో ఒకటి ఉత్తరాదికి ఉంటే, రెండోది దక్షిణాదికి లభించాలని. ఈ వాదం కూడా పాతదే అయినా స్టాలిన్ కొత్తగా తలకెత్తుకోవడంతో తర్వాత 'డీలిమిటేషన్' చప్పబడినా, రెండోది ప్రధానంగా 'లైవ్'లో ఉంటుంది. అంటే స్టాలిన్ దక్షిణాది రాజకీయ వ్యూహాలకు కేంద్ర బిందువుగా జాతీయ స్థాయిలో కొనసాగుతారనుకోవాలి. దక్షిణాదిలో ప్రాంతీయ పార్టీల ప్రభావం ఎక్కువ గనుక, ఆ పార్టీలకు ప్రతినిధిగా చెలామణి కావాలని కూడా స్టాలిన్ భావించి ఉండవచ్చు. దేశ జనాభాలో దక్షిణాది వాటా దాదాపు 20శాతంగా ఉండడంతో కేంద్రంలో తగిన రాజకీయ ప్రాతినిధ్యం లభించాలని కోరుకోవడం సబబే అయినా దానికోసం 'విభజన రేఖలు' తెరపైకి తేవడమే ఆశ్చర్యం కలిగిస్తుంది. తమిళనాడును ప్రత్యేక దేశంగా పరిగణించాలనే డిమాండ్లు కూడాగతంలో వచ్చాయి. ఇప్పుడటువంటిది కాకపోయినా, దక్షిణాదికి తగిన ప్రాతినిధ్యం కేంద్రంలో లభించాలన్న డిమాండ్ స్టాలిన్ ప్రభృతుల నుంచి గట్టిగా వినిపిస్తోంది. ఉమ్మడి ఎపి నుంచి పూర్తిస్థాయి రాష్ట్రపతి,ప్రధానిగా గతంలో నీలం సంజీవరెడ్డి, పివి నరసింహారావుకు మాత్రమే అగ్రస్థానం లభించింది. గతంలో ఎమ్జిఆర్, ఎన్టీఆర్, జయలలిత ముఖ్యమంత్రి స్థాయి దాటి ప్రధాని పదవినలంకరించాలని గట్టిగా యత్నించినా రకరకాల కారణాల వల్ల వారు అందుకోలేకపోయారు. ఇప్పుడు స్టాలిన్‌కు ఆ ఆలోచన ఉన్నట్లు గట్టిగా కనిపిస్తోంది. అయితే రాష్ట్రపతి పదవిమీద ఎపి సిఎం చంద్రబాబు కన్నుకూడా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత దక్షిణాది నేతల కూటమిలోని తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డికి ఆ అవకాశం లేదు. ఎందుకంటే ఆయన పార్టీ అధినేత రాహుల్‌గాంధీ ప్రధాని పదవికి పోటీలో ఉన్నారు గనుక. తాజాగా ఏర్పడిన 'దక్షిణాది కూటమి'లో ప్రస్తుతం తొలి స్థానంలో ఉన్నది స్టాలిన్ గనుక రానున్న ఎన్నికల్లో ఆయన ఆ పాత్రను రక్తి కట్టించగలరనే అనుకోవాలి. ఏదిఏమైనా ఈ కొత్త కూటమి ఇల్లు అలకడం పూర్తి చేస్తోంది. త్వరలో జరిగే బహిరంగ సభతో 'ప్రాసెస్' ముందుకు కదిలి పండుగ ఎప్పటికి వస్తుందో చూడాలి. ●

దేశం
నేపాల్

# రాచరికం వైపు!

**గన్ని మోహన్**

భారత్‌కు సరిహద్దుల్లోనే ఉన్న హిమాలయదేశంలో రాజకీయ సంక్షోభం పెరిగిపోయింది. గణతంత్ర రాజ్యంగా కొనసాగుతున్న నేపాల్‌లో రాచరిక వ్యవస్థకే ప్రజలు మొగ్గు చూపిస్తున్నారు. ఇందుకు తగ్గట్టుగానే ఆందోళనలు పెరిగిపోయాయి.2008వ సంవత్సరంలో రాచరికపాలనలో అణిచివేతను సహించలేని ప్రజలనుంచి లేచిన నిరసన ఉద్యమంతో రాచరిక వ్యవస్థను రద్దుచేసి నేపాల్‌లో లౌకిక, సమాఖ్య, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యం స్థాపించారు. అప్పటి ప్రధానమంత్రి మాజీ తిరుగుబాటు కమాండర్ పుష్పకమల్‌దహాల్ నేతృత్వంలో రాజ్యాంగసభను ఏర్పాటుచేసారు. 48 నెలల్లోపు కొత్తరాజ్యాంగం రూపొందించే పని అప్పగించినా అది పూర్తికాలేదు. 2015లో సంభవించిన భూకంపంలో తొమ్మిదివేలమంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. అప్పటి నుంచి పునర్నిర్మాణ కార్యాచరణ అంతంతమాత్రంగానే ఉంది. దివంగత ప్రధాని సుశీల్‌కొయిరాలా ఆధ్వర్యంలో రాజ్యాంగం ఎట్టకేలకు ఆమోదించారు. కానీ ఇప్పటికీ కొత్తరాజ్యాంగం అమలుకు రాలేదు. అప్పటినుంచి ప్రజల జీవన స్థితిగతుల్లో పెద్దగా మార్పులేమీ రాలేదు. రాజకీయంగా అవినీతి, ఆర్థికఅస్థిరత, తరచూ ప్రభుత్వాలు మారుతుండటం, కొన్ని పార్టీలు చైనావైపు, మెజార్టీ భారత్‌వైపు మొగ్గుచూపించడం వంటి పరిస్థితుల్లో మళ్లీ రాజరిక వ్యవస్థవైపే ప్రజలు మొగ్గు చూపిస్తున్నారు.సుమారు 17ఏళ్ల తర్వాత నేపాల రాజు ఖాట్మండు అంతర్జాతీయ విమానాశ్రయానికి వచ్చినప్పుడు ఆయనకు ఎదురైన స్వాగతమే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనంగా మారడంతో నేపాల్ రాజకీయ పార్టీల్లో గుబులు బయల్దేరింది.గత నెల 19వ తేదీ ప్రజాస్వామ్య దినోత్సవం సందర్భంగా మాజీ రాజు జ్ఞానేంద్రషా ప్రజలనుంచి మద్దతుకోరారు. ఇది ఉద్యమానికి బీజంవేసింది. దేశవ్యాప్తంగా రాజరికవ్యవస్థకు మద్దతు పలుకుతూ ప్రస్తుత పాలకులపై నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ పరి స్థితిని అణిచివేసేందుకు ప్రస్తుత ప్రభుత్వం ఏకంగా జ్ఞానేంద్రషాపైనే ఫోకస్‌పెట్టింది. ఇప్పటి పరిస్థితులన్నింటికీ ఆయనే కారణమని పేర్కొంటూ ఆయన్ను అరెస్టుచేసేందుకు ఉపక్రమిస్తోంది అందుకు సంబంధించి న్యాయపరంగానూ, రాజ్యాంగపరంగానూ నిపుణుల సలహాలు తీసుకున్న హోంశాఖ నేపాల్ రాజును అరెస్టు చేయాలని నిర్ణయించింది. ఖాట్మండులో ఉవ్వెత్తున ఎగిసిపడిన ఆందోళనల్లో రాచరిక మద్దతుదారులు, భద్రతా దళాలమధ్య హింసాత్మక ఘర్షణలు పెరిగిపోయాయి. నిరసనకారులు బారికేడ్లు బద్దలుకొట్టి దూసుకువచ్చారు. దీనితో భద్రతాదళాలు భాష్పవాయుగోళాలను ప్రయోగించడంతో ఆందోళన కారులు మరింత రెచ్చిపోయారు. ప్రముఖ రాజకీయ పార్టీ కేంద్ర కార్యాలయంతోపాటు ఒక వాణిజ్య కాంప్లెక్స్, మీడియాహౌస్ భవనాలకు నిప్పుపెట్టారు.ఈ ఘటనల్లో 12 మందికిపైగా పోలీసులు గాయపడ్డారు.



జ్ఞానేంద్రషా

నేపాల్ ప్రధాని కెపిశర్మ ఓలి ఈపరిస్థితిని సమీక్షించేందుకు అత్యవసర కేబినెట్ సమావేశంఏర్పాటు చేసారు. ఈ పరిస్థితికి అంతటికీ మాజీ రాజు జ్ఞానేంద్రషాయే బాధ్యుడని ఆయన్ను అరెస్టుచేస్తే ఆందోళన సర్దుకుంటుందని నిర్ణయించారు.ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో నేపాల్ మాజీరాజు పారిపోకుండా ఉండేందుకు త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని కూడా తాత్కాలికంగా మూసివేసారంటే ఇకరాజు అరెస్టు ఒక్కటే తరువాయి అన్నట్లుగా పరిస్థితులున్నాయి. వాస్తవానికి 17ఏళ్లక్రితం 2008 మే 28న నేపాల్ రాజు జ్ఞానేంద్రషా ఆధ్వర్యంలో ఉన్న హిందూ రాచరిక వ్యవస్థను రద్దుచేసారు. 239 సంవత్సరాలుగా ఉన్న రాచరికపాలనకు ఆనాటితో ముగింపు పలికారు. దశాబ్దకాలంగా జరిగిన అంతర్యుద్ధంలో 16వేలమందికిపైగా ప్రాణాలు బలిగొన్న రాచరిక వ్యవస్థ వద్దంటూ ఆనాడుపెద్ద ఉద్యమమే నడిచింది. అయితే రానురాను 13 ప్రభుత్వాలు మారినా దేశంలో ఏమాత్రం అభివృద్ధిలేకపోవడంతో ప్రజలు అసహనంతో రగిలిపోతున్నారు. అందువల్లనే మాజీ రాజు ఇచ్చిన పిలుపుమేరకు రాజా దేశాన్ని రక్షించండి అనే నినాదంతో ఇప్పుడుఆయన మద్దతుదారులు దేశవ్యాప్త ఉద్యమంతో మళ్లీ రాచరిక వ్యవస్థకు మద్దతును కూడగడుతున్నారు. 2005లో షా అధికార పగ్గాలు చేపట్టాక రాచరిక వ్యవస్థకు క్షీణదశ మొ దలైంది. రాచరికంలో అణిచివేత పతాకస్థాయికి చేరడంతో జ్ఞానేంద్రషా శకంముగిసేందుకు దారి తీసింది. అంతకుముందు నేపాల్ రాజును ప్రజలు ఆరాధ్యదైవంగా భావించేవారు 2020లో మళ్లీ దిరికార్డ్ నేపాల్ రాచరిక వాదులు, హిందూ సమూహాల సామూహిక ప్రదర్శనలతో రాజరిక వ్యవస్థకు మద్దతుగా ప్రదర్శనలు జరిగాయి. ఈ ఆందోళనల్లో అత్యధిక శాతం అతిపెద్ద హిందూజాతీయ వాద సంస్థ రాష్ట్రీయ ప్రజాతంత్రపార్టీ ఆధ్వర్యంలోనే జరుగుతోంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ గణాంకాల ప్రకారం కొన్ని సంవత్సరాలుగా ఆర్థికవృద్ధి అడుగంటింది. వాస్తవ జిడిపి 2015 లో తొమ్మిదిశాతం గరిష్టానికి చేరింది. గత సంవత్సరం ఐదుశాతం కంటే తక్కువకు పడిపోయింది. రిటైల్ ద్రవ్యోల్బణం గతఏడాదిలో 4.6శాతంగా ఉంది. మౌలిక వనరుల కల్పన లేనేలేదు. కేవలం పర్యాటకమే ఆధారంగా నడిచే ఈ హిమాలయ దేశంలో సొంతరాజ్యాంగం కూడా అమలుకు రాలేదు. అందువల్లనే ఇప్పుడు ప్రజలు తిరగబడుతున్నారు. నేతల అసమర్థ పాలనకు చెక్‌పెడుతున్నారు. అయితే మళ్లీ మాజీ రాజు జ్ఞానేంద్రషాయే వస్తారా లేక మరెవ్వరయినా రాజవంశీకులు వస్తారా అన్నది నిర్ధారణ కావాల్సి ఉంది. ఇటీవలి కాలంలో ఖాట్మండుతో సహా కొన్ని ప్రాంతాల్లో మాజీ రాజుజ్ఞానేంద్రషా విస్తృతంగా పర్యటనలు చేసారు. దీన్ని బట్టిచూస్తే మళ్లీ ఆయన సింహాసనం అధిరోహించాలన్న పట్టుదలతో ఉన్నారని తెలుస్తోంది. అందుకే ఇప్పటి ప్రభుత్వం నేపాల్ రాజును అరెస్టు చేసేందుకు ఉపక్రమిస్తోంది. ఆయన అరెస్టుతో మొత్తం సర్దుకుంటుందని ప్రగాఢ విశ్వాసంతో ఉంది. ●

# తరుగుతున్న నీటి వనరులు, పెరుగుతున్న అవసరాలు

**సుంకవల్లి సత్తిరాజు**

ఒకప్పుడు భారతీయ సమాజంలో చెరువులకు,చెట్లకు అధిక ప్రాధాన్యత నిచ్చేవారు. నదులను దైవంగా భావించే వారు. ఇప్పటికీ నదులకు పుష్కరాలు జరుపుతూ నదుల ప్రాధాన్యత చాటి చెబుతున్నారు. మన విశ్వాసాలు ఎలా ఉన్నా, ఎవరు నమ్మినా, నమ్మకపోయినా మన సంస్కృతీ సాంప్రదాయాల్లో దాగి ఉన్న నిగూఢమైన సందేశాన్ని కాదనలేం. పంచభూతాల్లో పరమాత్మను పూజించడం,వనాలు,వృక్షాలు, నదులను దేవతలుగా భావించడంవలన వాటి పరిరక్షించడంలో అధిక శ్రద్ధ చూపడం జరిగింది. గతంలో భూగర్భ జలాలు సమృద్ధిగా ఉండేవి.జనాభా పరిమితంగా ఉండడం వలన ఉన్న జనాభాకు సరిపడా పంటలు పండించడానికి నీరు సంమృద్ధిగా లభించేది. చెరువుల క్రింద ఎన్నో ఆయకట్టు భూములుండేవి.వాటికి చెరువుల నుండి నీరు మళ్లించి పంటలను పండించి,భూములను సస్యశ్యామలం చేసేవారు. కేవలం కొన్ని అడుగుల లోతులో నీరు లభ్యమయ్యేది.నాటి కాలంలో బావుల తవ్వకం మానవ శక్తితో ముడిపడిఉండేది. రోజుల తరబడి వర్షంకురిసినా ఇప్పటి మాదిరిగా పరిస్థితులు ఉండేవికావు. కురిసిన ప్రతీ చినుకు నేలలోకి ఇంకిపోవడం వలన భూగర్భజలాలు పుష్కలంగా ఉండేవి.కాలక్రమంలో అనేక మార్పులొచ్చాయి. బావులు మాయమైపోయాయి. బావులను పూడ్చి, డ్రిల్లింగ్ మెషీన్ల సహాయంతో బోర్‌వెల్స్‌ను తవ్వి సబ్‌మెర్సిబుల్ మోటార్లు అమర్చి వందల అడుగుల లోతుల్లో నిక్షిప్తమైన జలరాశులను వెలికితీసి, వ్యవసాయం చేస్తున్నారు. అయితే ఇదే సందర్భంలో వ్యవసాయానికి నీటిని విచ్చలవిడిగా వినియోగించడం వలన భూగర్భ జలాలు తరిగిపోతున్నాయి.భవిష్యత్తులో భూగ్రహం మీద జీవరాశుల మనుగడ దుర్భరంగా మారే ప్రమాదం పొంచి ఉన్న దృష్ట్యా ఇతర గ్రహాలపై స్థిరపడడానికి శాస్త్రవేత్తలు తమ కృషిని ముమ్మరం చేసారు. అంతరిక్ష పరిశోధనలు విస్తృతంగా కొనసాగుతున్నాయి. నివాసయోగ్యం కాని గ్రహాలపై పరిశోధనలు చేయడం కంటే, భూగ్రహాన్ని సంరక్షించుకోవడంపై దృష్టిసారించడమే ఉత్తమోత్తమం. సకల జీవరాశుల మనుగడకు నీరు అత్యంత ఆవశ్యకం. భూవాతావరణ పరిరక్షణకు పచ్చదనం అవసరం.అలాంటి పచ్చదనం పరిఢవిల్లాలంటే నీరు అవసరం. భారతదేశంలో నదులు, సరస్సులు, చెరువులు వంటి నీటివనరులతో పాటు, భూగర్భజలాల లభ్యత కూడా ఉంది.భూగర్భ జలాలు అత్యంత సహజసిద్ధమైన నీటివనరులు. బోరు బావుల ద్వారా అధిక మొత్తం భూగర్భజలాలను వెలికితీసి వ్యవసాయానికి, త్రాగు నీటికి, ఇంటి పనులకు, పశువులకు, ఇతర అవసరాలకు భూగర్భజలాలను ఉపయోగిస్తున్నాం. సౌదీఅరేబియా వంటి కొన్ని దేశాల్లో నీటి లభ్యత అతిస్వల్పం. కేవలం మూడు శాతంకంటేతక్కువ వర్షపాతంగల ఈ దేశంలోసముద్ర జలాల్లోని ఉప్పును నిర్లవణీకరణ ప్రక్రియ ద్వారా తొలగించి ఉప్పు నీటిని మంచినీరుగా మారుస్తున్నారు.ఎడారి దేశాలైన సౌదీ అరేబియా, ఖతార్‌లు తమ నీటి అవసరాల కోసం ఉప్పునీటిని మంచి నీటిగా మార్చే డీశాలినేషన్ ప్రక్రియను ఎన్నుకోవడం ప్రశంసనీయం. కువైట్ కూడా ఇదే విధమైన పరిజ్ఞానంతో మంచినీటిని సమకూర్చుకుంటున్నది. నదులు, చెరువులు అంతరించిపోయి, భూగర్భజలాలు అడుగంటిపోతున్న నేపథ్యంలో తీవ్రమైన నీటిసమస్యను అధిగమించడానికి నీటికొరత గల దేశాలన్నీ డీశాలినేషన్ టెక్నాలజీ అనుసరించక తప్పదేమో. అయితే ఇందుకు గల అవకాశాలను, సాధ్యాసాధ్యాలను మన దేశం కూడా పరిశీలించాలి. కేంద్ర పాలిత ప్రాంతమైన లక్షదీవుల్లో ఇప్పటికే ఇలాంటి ప్రక్రియ ప్రారంభమైనది. ప్రపంచంలో సహజసిద్ధమైన నీటివనరులు తగ్గిపోతున్నాయి. ప్రపంచంలో అత్యధిక నీటికొరతను ఎదుర్కొనే నగరాల్లో లండన్ కూడా ఉంది. జపాన్ లోని టోక్యో నగరం ప్రపంచంలో అత్యధిక నీటి కొరతగల నగరంగా పేర్కొనబడుతున్నది. భవిష్యత్తులో ప్రజల మధ్య,ప్రాంతాల మధ్య జలజగడాలు హోరెత్తి, భయనక పరిస్థితులు ఏర్పడబోతున్నాయి.సమీప భవిష్యత్తులో నీటికొరత వలన స్నానాలు కూడా చేయలేని పరిస్థితులు దాపురిస్తున్నాయి.అంతరిక్షంలో వ్యోమగాముల తరహాలోనే మానవ జీవితం మారే అవకాశం ఉంది.పారిశ్రామిక,సాంకేతిక ప్రగతితో ముందుకు



దూసుకుపోతూ, అంతరిక్షంలో విహరించాలని ఊహలు కంటూ, భూగోళాన్ని వదలి ఖగోళం వైపు దృష్టి సారించిన మానవ జీవులపై ప్రకృతి ప్రకోపించబోతున్నది.మానవతప్పిదాలే మారణహోమాలై, మానవాళిని మింగేయడానికి సంసిద్ధంగా ఉన్నాయి.జీవించడానికి అనుకూలమైన భూగ్రహాన్ని నీరు లేకుండా చేసి నిర్జీవంగా మార్చే చర్యలతో యావత్ మానవ ప్రపంచం మూల్యం చెల్లించక తప్పని పరిస్థితులు భూమిపై తాండవిస్తున్నాయి. జనానికి జీవనాధారమైన జలాన్ని మాయం చేసి, భవిష్యత్తును శాసించాలని చేసే ప్రయత్నాలు భీతి గొల్పుతున్నాయి. ఈ సమస్త సృష్టి జలం అనే ఇంధనంతో ముడిపడి ఉంది.సకల జీవరాశుల మనుగడకు వివిధ రూపాల్లో నీరు అవసరం.ప్రపంచంలో సగటున ప్రతీవ్యక్తి వివిధ అవసరాల కోసం 300లీటర్ల వరకు నీటిని వినియోగిస్తున్నాడు. భారతదేశంలో సగటున ఒకవ్యక్తివివిధ అవసరాల కోసం రోజుకి 135లీటర్ల నీటిని వినియోగిస్తున్నాడు. నీటిని శుద్ధి చేయడానికి మనం వాడే ఆర్వో ప్యూరిఫైయర్ల ద్వారా 75శాతం నీరు వృథా అవుతుంది.800కోట్ల జనాభాగల ప్రపంచంలో సుమారు 400కోట్ల జనాభా ప్రతీ ఏటా కనీసం ఒకనెలలో తీవ్ర నీటికొరతను ఎదుర్కొంటున్నారు. నీరు లేకుండా ఈప్రపంచంలో మానవ అవసరాలు తీరవు.పెరుగుతున్న పారిశ్రామీకరణ, అర్బనైజేషన్ వలన ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురౌతున్నారు. పరిశుభ్రమైన నీటిని వినియోగించేవారు ప్రపంచంలో అధికంగా ఉన్నారు. ప్రపంచంలో చైనా, అమెరికా, బ్రెజిల్, రష్యా, మెక్సికో, భారత్, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, కెనడా, ఆస్ట్రేలియా వంటి దేశాలు ప్రతిఏటా 878ట్రిలియన్ గ్యాలన్ల నీటిని ఉపయోగిస్తూ అధిక నీటిని ఉపయోగించే దేశాల జాబితాలో ఉన్నాయి. చైనా,అమెరికా దేశాలు రెండూ 673 ట్రిలియన్ గ్యాలన్ల నీటిని ఉపయోగిస్తున్నాయి. ఇండియా ప్రతీ ఏటా 30 ట్రిలియన్ గ్యాలన్ల నీటిని వినియోగిస్తూ నీటి వినియోగంలో ఆరవ స్థానంలో ఉంది.ప్రపంచం మొత్తం మీద ప్రతీఏటా సుమారు 4 ట్రిలియన్ క్యూబిక్ మీటర్ల స్వచ్ఛమైన నీటిని వినియోగిస్తున్నారు. గత వందసంవత్సరాల్లో నీటి వినియోగం విపరీతంగా పెరిగింది. జనాభా పెరుగుదల, పారిశ్రామీకరణ, వ్యవసాయం, పశుపోషణ వంటి వివిధ రంగాలతో పాటు అనేక రంగాలకు నీటి అవసరం ఏర్పడింది. ప్రపంచంలో ప్రతీవ్యక్తికి సగటున ప్రతీ రోజు 5 లీటర్ల నీరు అవసరం. అయితే కొన్నిదేశాల ప్రజలు విచ్చలవిడిగా త్రాగు నీటిని వినియోగిస్తున్నారు. మన దేశంలో బెంగళూరు, ఢిల్లీ, జైపూర్, చెన్నై, ఇండోర్, ముంబై, హైదరాబాద్, లక్నో వంటి భారతీయ నగరాలు నీటి కొరతను ఎదుర్కొంటున్నాయి. యమునా నది కలుషితం కావడం వలన ఢిల్లీ నగరవాసులు నీటికోసం భూగర్భ జలాలపై ఆధారపడి జీవిస్తున్నారు. ఇటీవల జరిగిన ఢిల్లీఅసెంబ్లీ ఎన్నికల్లో యమునా నదీజలాలు కలుషితం కావడం కూడా ఆమ్ ఆద్మీ పార్టీ అపజయానికి చాలావరకు కారణభూతమైన విషయాన్ని కాదనలేం. దేశవ్యాప్తంగా ఒకప్పటిచెరువులు, నాలాలు చరిత్రలో ముగిసిన అధ్యాయంగా మిగిలిపోతున్నాయి. ఇప్పుడు నగరాలు కాంక్రీటు అరణ్యాల్లా మారిపోయాయి. నీరుపోయేమార్గం లేక జనావాసాలు మునిగిపోతున్నాయి. వర్షపు నీరు వృథాగా మారి, భూగర్భ జలాలు స్థాయి పెరగడం లేదు. నీటి వాడకం విపరీతంగాపెరిగింది. సాగునీటికి,త్రాగునీటికి భూగర్భజలాలపై ఆధారపడడం,వందల అడుగుల లోతునుండి నీటిని తోడడం వలన భూగర్భ జలాలన్నీ అడుగంటిపోతున్నాయి. నీటివాడకం విపరీతంగా పెరిగిపోయింది. నదులన్నీ వరదలొస్తే పొంగిపొర్లుతున్నాయి. వరదొస్తే జలమయం,కరువొస్తే అయోమయం. ఇదీ మన నీటి నిర్వహణా సామర్థ్యంలో తొంగి చూస్తున్న లోపభూయిష్టమైన విధానం.చెరువుల ఆక్రమణ అరికట్టాలి. చెరువుల్లో పూడికతీయాలి. చెరువులను నీటితో నిండే పరిస్థితులను సృష్టించాలి. వర్షపు నీరురోడ్లపై ప్రవహించకుండా భూమిలో ఇంకిపోయేలా చేయాలి. నదీజలాలు వృథాకాకుండా ఆనకట్టలు నిర్మించాలి. వేసవికాలంలో నీటి కొరత లేకుండా రిజర్వాయర్లలోనీరునిల్వ ఉండేలా చూడాలి. నీటిని విచ్చలవిడిగా వినియోగించకుండా, పొదుపు చర్యలు పాటించాలి. పటిష్టమైన నీటి నిర్వహణా సామర్థ్యాన్ని పెంచాలి. నదుల అనుసంధానం వలన జల సమస్యలను పరిష్కరించవచ్చు. ప్రకృతిని పరిరక్షించడం ద్వారా వాతావరణంలోని అవాంఛనీయ పరిణామాలను అరికట్టవచ్చు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నీటి యాజమాన్య పద్ధతులు చేపట్టాలి. ●

# డబ్బు ప్యాకెట్ కేసులో హైకోర్టు మాజీ జడ్జి నిర్దోషి..

## ప్రత్యేక సిబిఐ కోర్టు తీర్పు



**చండీగఢ్, మార్చి 29:** జడ్జి ఇంటివద్దకు డబ్బు ప్యాకెట్ చేరవేత కేసులో పంజాబ్ హర్యానా హైకోర్టు మాజీ న్యాయమూర్తి నిర్మల్ యాదవ్ నిర్దోషిగా తేలారు. చండీగఢ్‌లోని ప్రత్యేక సిబిఐ కోర్టు శనివారం తీర్పునిస్తూ నిర్మల్ యాదవ్‌ను నిర్దోషిగా వెల్లడించింది. మరో ముగ్గురు నిందితులు కూడా నిర్దోషులేనని తేల్చింది. మరొక నిందితుడు సంజీవ్‌బన్సాల్ కేసు విచారణ సమయంలోనే మరణించాడు. 17 ఏళ్లనాటి అవినీతికేసుపై సిబిఐ ప్రత్యేక కోర్టు అదనపు సెషన్స్ జడ్జి జస్టిస్ అల్కామాలిక్ ఈమేరకు ఉత్తర్వులు జారీచేసారు. 2008 ఆగస్టు 13న నాటి పంజాబ్, హర్యానా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నిర్మల్‌జిత్‌కౌర్ నివాసానికి ప్రకాశ్‌రామ్ అనే వ్యక్తి వచ్చాడు. ఢిల్లీనుంచి వచ్చినపత్రాలు ఉన్నాయంటూ ఒక ప్యాకెట్ ఇచ్చాడు. కాగా ఆప్యాకెట్‌ను తెరిచి చూడాలని తన ప్యూన్‌కు జస్టిస్ నిర్మల్‌జీత్‌కౌర్‌చెప్పారు. దానిని తెరిచి చూడదా రూ.15 లక్షల నోట్లకట్టలు బయట పడ్డాయి. జస్టిస్ నిర్మల్‌యాదవ్‌నివాసానికి బదులు జస్టిస్ నిర్మల్ జిత్‌కౌర్ ఇంటికి ఆ డబ్బుప్యాకెట్ చేరినట్లు తెలిసింది. దీనితో ప్రకాశ్‌రామ్‌ను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. కేసు నమోదుచేసారు. నాటి గవర్నర్‌ఎస్‌ఎఫ్ రోడ్రిగ్స్ పాలనాయంత్రాంగం ఈకేసు దర్యాప్తును సిబిఐకి అప్పగించింది. మరోవైపు హర్యానా మాజీ అదనపు అడ్వకేట్ జనరల్ సంజీవ్‌బన్సాల్ తన ప్యూన్‌ప్రకాశ్‌రామ్ ద్వారా రూ.15లక్షల సొమ్మును జస్టిస్ నిర్మల్ యాదవ్‌కు పంపినట్లు దర్యాప్తులో తేలింది.

అనంతరం ఉత్తరాఖండ్ హైకోర్టులో న్యాయమూర్తిగా పనిచేసిన జస్టిస్ నిర్మల్ యాదవ్ పదవీ విరమణ రోజయిన 2011 మార్చి 4న సిబిఐ ఛార్జిషీటు దాఖలుచేసింది. డబ్బుచేరవేసిన న్యాయవాది సంజీవ్ బన్సాల్,రూ.15 లక్షలు పంపించిన ఢిల్లీ వ్యాపారి రవీందర్‌సింగ్, ఆయన వ్యాపారభాగస్వామి రాజీవ్‌గుప్తా డబ్బుప్యాకెట్ డెలివరీచేసిన మరో వ్యక్తి నిర్మల్ సింగ్‌పై అభియోగాలు మోపింది. జస్టిస్‌నిర్మల్ యాదవ్ అవినీతికి పాల్పడినట్లు సిబిఐ కోర్టు ఆరోపించింది. అవినీతి నిరోధక చట్టం ఐపిసిలోని పలు సెక్షన్లకింద నిందితులపై అభియోగాలునమోదుచేయాలని కోర్టు ఆదేశించింది. జస్టిస్ నిర్మల్‌యాదవ్ ఈఆరోపణలను ఖండించారు. న్యాయవ్యవస్థలోని సహచరులు తనను టార్గెట్‌చేసి ఈ కుట్రకు పాల్పడ్డారని ఆరోపించారు. తనపై జరుగుతున్న సిబిఐ విచారణను హైకోర్టులో సవాల్‌చేసారు. 84 మంది సాక్షుల్లో 69 మందిని సిబిఐ విచారించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో 10 మంది సాక్షులను నాలుగు వారాల్లోగా మళ్లీ విచారించేందుకు సిబిఐకి హైకోర్టు అనుమతినిచ్చింది అలాగే అనవసరంగా వాయిదాలు వేయవద్దని ట్రయల్ కోర్టుకు సూచనలు జారీ చేసింది. ఈక్రమంలోనే ఈకేసులోని నిందితులందరినీ నిర్దోషులుగా సిబిఐ ప్రత్యేక కోర్టు ప్రకటించింది.

# పాకిస్థాన్ ఇప్పటికైనా ఉగ్రవాదాన్ని వదులుకోవాలి..

## జమ్మూకాశ్మీర్ డిప్యూటీ సిఎం సురీందర్ చౌధరి



**జమ్ముకశ్మీర్, మార్చి 29:** సరిహద్దు అవతల పన్నుతున్న కుట్రల వల్ల తమ పిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారని జమ్మూకశ్మీర్ డిప్యూటీ సిఎం సురీందర్ చౌధరి ఆవేదన వ్యక్తం చేశారు. హింసతో ఏమీ సాధించలేమనే విషయాన్ని తెలుసుకుని పాకిస్థాన్ ఇప్పటికైనా ఉగ్రవాదాన్ని వదులుకోవాలని హితవు పలికారు. మూడు దశాబ్దాలుగా అక్కడ ఉన్న ఉగ్రవాదం అంతమై మంచి పరిస్థితులు రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కేంద్ర, ప్రభుత్వం కానీ, జమ్ముకశ్మీర్ ప్రభుత్వం కానీ మన పిల్లల బలిదానాలను ఎప్పటికీ కోరుకోవు. సరిహద్దు అవతల పనుతున్న కుట్రల కారణంగానే వారు ప్రాణాలు కోల్పోతున్నారు. గత 30 ఏళ్లుగా మనపై దాడులుచేస్తున్నా వారు ఏమీ సాధించలేదని ఉగ్రచర్యలకు భారత్ లొంగదని పాకిస్తాన్ గుర్తుపెట్టుకోవాలి. ఆ దేశం ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం వల్ల తనకు తానుగా ప్రమాదాన్ని తెచ్చిపెట్టుకుంటోంది అని సురీందర్ చౌధరి అన్నారు. కథువా జిల్లాలోని సఫియాన్ అడవిలో ఉగ్రవాదులతో రెండు రోజులపాటు జరిగిన ఎన్‌కౌంటర్‌లో పాకిస్థాన్‌కు చెందిన ఉగ్ర సంస్థ జైష్ ఎ మొహమ్మద్‌తో సంబంధం ఉన్న ఇద్దరు ఉగ్రవాదులను భద్రతా బలగాలు హతమార్చాయి. ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ముగ్గురు పోలీసులు ప్రాణాలు కోల్పోగా, ఒక డిఎస్పీతో పాటు నలుగురు సైనికులు గాయపడ్డారు. ఈ ఆపరేషన్ ఇప్పటికీ కొనసాగుతోంది. మృతిచెందిన పోలీసులకు నివాళులర్పించిన అనంతరం సురీందర్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. కథువా జిల్లాలోని అడవుల్లో టెర్రరిస్టులు ఉన్నారన్న సమాచారంతో నేషనల్ సెక్యూరిటీ గార్డ్, బిఎస్‌ఎఫ్, జమ్మూకశ్మీర్ పోలీసులు, స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ బృందాలు గత ఐదు రోజులుగా గాలింపు చర్యలు చేపట్టాయి. ఇంకా ముగ్గురునలుగురు ఉగ్రవాదులు స్థానికంగా నక్కి ఉన్నట్లు సమాచారం. ఆర్మీ దుస్తుల్లో ఉన్న ఉగ్రవాదులుతమను మంచినీళ్లు అడిగారని స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో అప్రమత్తమైన భద్రతా బలగాలు వారికోసం వేట కొనసాగిస్తున్నాయి.


# వియత్నాంలో ఉన్న రాహుల్ సభలో ఎలా మాట్లాడతారు?

## అమిత్‌షా ప్రశ్న



**న్యూఢిల్లీ, మార్చి 29:** లోక్‌సభలో తనకు మాట్లాడేందుకు సమయం ఇవ్వడంలేదని విపక్షనేత రాహుల్‌గాంధీ ఆరోపించిన సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. సభలో మాట్లాడే సమయంలో ఆయన వియత్నాంలో ఉన్నారని వ్యాఖ్యానించారు. సభలో మాట్లాడటానికి నియమాలు ఉన్నాయనే సంగతి బహుశా ప్రతిపక్ష నాయకుడికి తెలియకపోవచ్చు. సభలను ఇష్టానుసారం నడపలేము. బడ్జెట్‌పై చర్చల్లో మొత్తం సమయంలో 42 శాతం సమయం ఆయనకు ఇచ్చారు. పార్లమెంటులో చర్చ జరుగుతున్నప్పుడు ఆయన వియత్నాంలో ఉన్నారు. తిరిగి వచ్చి మాట్లాడతానని పట్టుబట్టారు. పార్లమెంటు అన్నది వారి పార్టీలా కాకుండా, నిబంధనలకు అనుగుణంగా నడుస్తోంది. వారు సభా నియమాలు, నిబంధనలు పాటించాలి అని షా పేర్కొన్నారు. ఇక, దేశంలో ఎమర్జెన్సీ లాంటి పరిస్థితి నెలకొందని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల గురించి రిపోర్టర్ అడిగిన ప్రశ్నకు షా బదులిస్తూ నిజంగా ఎమర్జెన్సీ ఉంటే కాంగ్రెస్ నేతలు జైల్లో ఉండేవారన్నారు. కర్ణాటక ప్రభుత్వం కాంట్రాక్టుల్లో ముస్లింలకు 4 శాతం కోటా ప్రకటించడాన్ని షా తప్పుబట్టారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం హస్తం పార్టీ మతం ప్రాతిపదికన కాంట్రాక్టులు ఇవ్వడం సమంజసం కాదన్నారు. ఈ సందర్భంగా తమిళనాడులో జరిగే ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తుందన్నారు.

# మూసివేత దిశగా 'యుఎస్ ఎయిడ్'!




**వాషింగ్టన్, మార్చి 29:** ప్రపంచంలో అతిపెద్ద సహాయ సంస్థ అయిన అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ మూసివేస్తానని ముందే ప్రకటించిన అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్‌అన్నంత పని చేశారు. ఇప్పటికే అందులోని వేలమంది సిబ్బందిని తొలగించిన అమెరికా అధ్యక్షుడు తాజాగా సంస్థలో మిగిలిన అన్ని ఉద్యోగాలను తొలగిస్తామని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న యుఎస్ ఎయిడ్ మిషన్లను మూసివేస్తామని ప్రకటించారు. కాగా వినాశకరమైన భూకంపం సంభవించిన మయన్మార్‌కు తమ తరఫున సహాయం అందిస్తామని అన్నారు. మయన్మార్‌కు సహాయక సామగ్రి అందచేస్తామని ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలోనే ఈ నిర్ణయాన్ని వెలువరించారు. చట్టం ప్రకారం అవసరంలేని పదవులను జులై, సెప్టెంబర్‌లలో తొలగిస్తామని ఏజెన్సీ ఉద్యోగులకు మెయిల్స్ అందాయని అధికారిక వర్గాలు పేర్కొన్నట్లు తెలుస్తోంది. దాదాపు 120 దేశాలకు మానవతా దృక్పథంతో సహాయం చేయడానికి, ఆ దేశాల అభివృద్ధికి, భద్రతకు నిధులు సమకూర్చడానికి యుఎస్ ఎయిడ్‌ను నెలకొల్పారు. ఆయా దేశాలకు ఈ సంస్థ వందల కోట్ల డాలర్లను సహాయంగా అందిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా 60 సంవత్సరాలకు పైగా సేవలందించి ఎంతో మంది ప్రాణాలను కాపాడిన ఏజెన్సీని మూసివేస్తే ఎన్నో దేశాలపై తీవ్ర ప్రభావం పడుతుందని మానవతా సహాయ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యుఎస్‌ఎయిడ్‌లోని 83 శాతం కార్యక్రమాలకు అధికారికంగా ముగింపు పలుకుతున్నామని విదేశాంగ మంత్రి మార్క్ రుబియో ఇటీవల పేర్కొన్నారు. '5200 కాంట్రాక్టులను రద్దు చేశాం. ఇప్పటివరకు వేలాది కోట్లడాలర్లు ఖర్చు పెట్టినా ఫలితమివ్వకపోగా కొన్ని సందర్భాల్లో ప్రతికూల ఫలితాలు ఇచ్చాయి. ఏదేమైనా అమెరికా జాతీయ ప్రయోజనాలే ముఖ్యం. ఈ సంస్కరణల కోసం తీవ్రంగా శ్రమించిన డోజ్ సిబ్బంది ధన్యవాదాలు అని ఆయన తెలిపారు.

# కొత్త పన్ను రేట్లు ఏప్రిల్1 నుంచి అమలు

## యుపిఐ చెల్లింపుల వ్యవస్థలోనూ మార్పులు




**న్యూఢిల్లీ, మార్చి 29:** కొత్త ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి అమలుకు వస్తోంది. బడ్జెట్‌లోపొందుపరిచిన కొత్త పన్ను శ్లాబ్‌రేట్లు అమలవుతాయి. వీటితోపాటు యుపిఐ చెల్లింపుల వ్యవస్థలోకూడా మార్పులు వస్తున్నాయి. అలాగే యునిఫైడ్ పింఛన్ స్కీం వంటి కొత్త స్కీంలు కూడా అమలుకు రాబోతున్నాయి. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో కొత్తశ్లాబ్‌లను పన్నురేట్లను ప్రకటించిన సంగతి తెలిసిందే. వ్యక్తులు ఎవ్వరైనా 12 లక్షల వరకూ సాలీనా ఆదాయం పొందుతున్నవారిని పన్ను చెల్లింపుల వ్యవస్థనుంచి మినహాయించారు. ఇక వేతన జీవులు మాత్రం ప్రామాణిక తగ్గింపు 75 వేలవరకూ అనుమతులు వచ్చాయి. దీన్నిబట్టిచూస్తే ఎవరైతే సాలీనా 12.75 లక్షల జీతం పొందుతున్నారో వారు ఆదాయపు పన్నునుంచి మినహాయింపు పొందుతారు. ఆదాయపు పన్నులపరంగా నాలుగు లక్షలవరకూ ఎలాంటి పన్నులేదు. నాలుగు నుంచి 8 లక్షలవరకూ ఐదుశాతం, ఎనిమిదినుంచి 12 లక్షల వరకూ పదిశాతం,12 నుంచి 16 లక్షలవరకూ 15శాతం, 16 నుంచి 20 లక్షలవరకూ 20శాతం, 20 నుంచి 24 లక్షలవరకూ 25శాతం, 24 లక్షలకు మించి ఆదాయం ఉన్న వారు 30శాతం చొప్పున పన్నులు చెల్లించే నిబంధనలు అమలుకు వస్తున్నాయి. గత ఏడాది ఆగస్టులోనే యూనిఫైడ్ పెన్షన్‌స్కీంను కేంద్రం ప్రారంభించింది. అయితే ఏప్రిల్ 2025నుంచి అమలుచేస్తామని ప్రకటించింది. ఈ వ్యవస్థ 23 లక్షలమంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకుమేలుచేస్తుందని వెల్లడించింది. 25 ఏళ్ల కనీస సర్వీసు ఉన్న వ్యక్తులు 12నెలల సగటు జీతంలో 50శాతం పదవీవిరమణ అనంతరం పింఛన్‌గా వస్తుంది. మరింత భద్రత, సామర్థ్యంతోకూడినయుపిఐ చెల్లింపులు వ్యవస్థను ఎన్‌పిసిఐ ప్రకటించింది. ఇవన్నీ కూడా ఏప్రిల్ ఒకటినుంచే అమలుకు వస్తున్నాయి. థర్డ్‌పార్టీయుపిఐ ప్రొవైడర్లు అంటే ఫోన్‌పే, గూగుల్‌పే వంటివి ఎన్పీసీఐ నిబంధనలు ఖచ్చితంగా అమలుచేయాలి. అలాగే చెల్లుబాటులోలేని ఫోన్‌నెంబర్లను తొలగించాలన్న ఆదేశాలు అమలుచేస్తాయి. ఇన్ యాక్టివ్ నంబర్లను తొలగించాలని ఆదేశించింది. బ్యాంకులు, పిఎస్‌పి యాప్ మేర మొబైల్‌నంబర్ రద్దు, డిజిటల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్‌లు వారి డేటాబేస్‌ను ఎన్పీసీఐ నిబంధనలక అనుగుణంగా అప్‌డేట్‌చేయాలని ఆదేశించింది. సుదీర్ఘకాలంగా ఇనాక్టివ్‌గా ఉన్న నంబర్లన్నింటినీ థర్డ్‌పార్టీ యాప్‌లు కూడా తమ డేటాబేస్‌నుంచి తొలగించాలి. ఇక కొత్త ఆర్థికసంవత్సరంలో జిఎస్టీ వ్యవస్థ కూడా ప్రక్షాళనకు వస్తోంది. పన్ను చెల్లింపుదారులకు మరింతభద్రత కల్పించేందుకు జిఎస్టీపోర్టల్‌లోమల్టీ ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ ప్రవేశపెడుతోంది. ఈవేబిల్లులు 180 రోజులకు మించకుండా జారీ అవుతాయి. మూలవనరులవద్ద పన్ను తగ్గింపునకు సంబంధించి జీఎస్టీఆర్ 7 దాఖలు ద్వారా నెలలతరబడి వేచి ఉండాల్సిన అవసరం లేదు. ప్రమోటర్లు, డైరెక్టర్లు జిఎస్టీ సువిధా కేంద్రానికి వెళ్లి బయోమెట్రిక్ ఆథెంటికేషన్ చేసుకోవచ్చు.

# బ్రిటన్ ప్రభుత్వం భారత్‌కు క్షమాపణలు చెప్పాల్సిందే..

## జలియన్ వాలాబాగ్ మారణహోమంపై బ్రిటన్ ఎంపి బాబ్ బ్లాక్‌మాన్

**లండన్, మార్చి 29:** భారత్‌లో శతాబ్దం కిందట చోటుచేసుకున్న జలియన్‌వాలాబాద్ ఊచకోత ఉదంతం ఎప్పటికీ మరిచిపోలేని సంఘటన. భారతీయులపై నాటి బ్రిటిష్ పాలకులు జరిపిన మారణహోమాన్ని ఆదేశ ఎంపి బాబ్ బ్లాక్‌మన్ బ్రిటన్‌పార్లమెంటులో గుర్తుచేసారు. 1919 ఏప్రిల్ 13న జరిగిన ఆ దారుణఘటనను పార్లమెంటులో లేవనెత్తిన విపక్ష కన్సర్వేటివ్ పార్టీ ఎంపి భారత ప్రభుత్వానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసారు. ఆరోజు జరిగిన కాల్పుల్లో వేలాదిమంది అమాయక పౌరులు చనిపోయారని పలువురు గాయపడ్డారని ఎంపి విచారం వ్యక్తంచేసారు. 1919 ఏప్రిల్ 13న జలియన్ వాలాబాద్ వద్దశాంతియుత సమావేశంపై జనరల్ డయ్యర్ బ్రిటిష్ బలగాలను ఆదేశించడంతో బలగాలు తమ వద్ద ఉన్న బుల్లెట్లు పూర్తయ్యేవరకూ కాల్పులు జరిపారన్నారు. 1500మందికిపైగా ప్రాణాలు కోల్పోయారన్నారు. మరో 1200 మంది గాయపడ్డారని తెలిపారు. జనరల్ డయ్యర్ చర్య బ్రిటిష్ సామ్రాజ్యంపై మాయని మచ్చగా మిగిలిపోయిందని, 2019లో అప్పటి ప్రధాని థెరిసా మే ఈ ఘటన ఓ మచ్చగా అభివర్ణించారని గుర్తుచేసారు. ఆసమయంలో ప్రభుత్వం ప్రకటన చేయలేదని, మళ్లీ ఏప్రిల్ 13 రాబోతోందని, దానికంటేముందు ప్రస్తుత ప్రభుత్వం ఒక ప్రకటన చేయాలని కోరారు. భారతప్రజలకు బ్రిటన్ ప్రభుత్వం అధికారికంగా క్షమాపణలు చెప్పాలని ఎంపి బాబ్ బ్లాక్‌మాన్ డిమాండ్ చేసారు.




## పార్లమెంటులో చర్చలను అడ్డుకొనేందుకు కేంద్రం వ్యూహం: ప్రియాంకా గాంధీ




**న్యూఢిల్లీ, మార్చి 29:** పార్లమెంటులో సరైన చర్చలు జరగకుండా బిజెపి అడ్డుకుంటోందని కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా విమర్శించారు. చర్చలను ఎలాగైనా నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం వివిధ వ్యూహాలు పన్నుతోందన్నారు. పార్లమెంటు బయట మీడియాతో మాట్లాడిన ప్రియాంక ప్రజాస్వామ్య ప్రక్రియను కేంద్రం చిన్నచూపు చూస్తోందని దుయ్యబట్టారు. గత కొన్ని పార్లమెంటు సమావేశాలను గమనిస్తున్నా ఏ విధంగానైనా చర్చలను అడ్డుకోవడమే వారి విధానంగా కనిపిస్తోందని ప్రియాంకా గాంధీ వాద్రా పేర్కొన్నారు.

# చైనా ఒక మంచి మిత్రుడే..

## బంగ్లా కేర్‌టేకర్ చీఫ్ మహ్మద్ యూనస్

**బీజింగ్, మార్చి 29:** చైనాను ఒక మంచి మిత్రుడిగా చూడటం తమ దేశానికి ఎంతో ముఖ్యమని బంగ్లాదేశ్ తాత్కాలిక సారథి మహ్మద్‌యూనస్ అన్నారు. బంగ్లాదేశ్,చైనాల మధ్యసంబంధాలు కొత్తదశలోకి ప్రవేశిస్తాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఎన్నో ఏళ్లుగా మా బంధం బలంగా ఉంది. ఇరుదేశాలమధ్య వ్యాపారం ఇంకా బలంగా ఉంది.చైనా సహకారం వల్ల మేం చాలాప్రయోజనం పొందుతున్నామని అన్నారు. నాలుగురోజుల పర్యటనలో భాగంగా బుధవారం చైనాకువెళ్లిన యూనస్ పర్యటన ముగించుకుని బిమ్స్‌టెక్ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు థాయిలాండ్‌కు వెళ్లనున్నారు. పర్యటనలో భాగంగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశం అయిన యూనస్ బంగ్లాదేశ్ ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణకోసం చైనానుంచి పెట్టుబడులు పెంచాలని కోరారు. తీస్తానది సమగ్ర నిర్వహణ, పునరుద్ధరణ ప్రాజెక్టులో పాల్గొనేందుకు చైనా కంపెనీలను బంగ్లాదేశ్



ఆహ్వానించింది. చైనా ఇస్తున్న రుణాలకు వడ్డీలను తగ్గించాలని ఆదేశ నిధులు అందుతున్న ప్రాజెక్టులకు కమిట్‌మెంట్ ఫీజును మాఫీ చేయాలని యూనస్ కోరారు. అలాగే పలు అభివృద్ధిపనులకు మద్దతు ఇవ్వాలన్నారు. షేక్ హసీనా పదవిని కోల్పోయిన తర్వాత తాత్కాలికసారథి నేతృత్వంలోని బంగ్లాదేశ్ విదేశాంగ విధానంలో మార్పులు వచ్చాయి. భారత వ్యతిరేక దేశాలయిన పాకిస్థాన్, చైనాలకు బంగ్లాదేశ్ దగ్గరవుతూ వస్తోంది ఆదేశాలతో వాణిజ్యసంబంధాలు బలోపేతం చేస్తోంది. దానిలో భాగంగానే 53 ఏళ్లలో తొలిసారి ఇటీవల పాక్ నుంచి నేరుగా బంగ్లాకు కార్గోషిప్, సరకు రవాణానౌకలు చేరుకున్నాయి. ప్రస్తుతం చైనాతో వాణిజ్యసంబంధాలు బలోపేతం చేసుకోడానికి యూనస్ ఎంతో ఆసక్తితో ఉన్నారు.




# ప్రధాని మోడీ ఒక గొప్పనేత

## నాకు మంచి మిత్రుడు: ట్రంప్

**వాషింగ్టన్, మార్చి 29:** భారత ప్రధాని నరేంద్ర మోడీ ఒక గొప్ప ప్రధానమంత్రి అని తనకు మంచి స్నేహితుడని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ కితాబునిచ్చారు. ఆయన చాలా తెలివైన వ్యక్తి అని తనకు అత్యంత మిత్రుడని అన్నారు. మోడీ ఇటీవలే అమెరికాలో పర్యటించారు. ఆయన చాలా తెలివైన వ్యక్తి. మేమిద్దరం మంచి స్నేహితులం. మా మధ్య మంచి చర్చలు జరిగాయి. అవి ఇరుదేశాలకు ఉపయోగకరమైనవిగా భావిస్తున్నానన్నారు. భారత ప్రజలకు గొప్ప ప్రధానమంత్రి ఉన్నారని, ఆదేశంతో నాకు మంచి సంబంధాలున్నాయి. కానీ ఆదేశంతో నాకున్న ఏకైక సమస్య సుంకాలు. ప్రపంచం లోనే అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో భారత్‌కూడా ఉంది. వారు బహుశా వాటిని గణనీయంగా తగ్గించబోతున్నారని తాను విశ్వసిస్తున్నానన్నారు. ఏప్రిల్ 2న వారు మన దిగుమతులపై ఎంతసుంకాలు వసూలుచేస్తే నేను కూడా వారినుంచి అంతే వసూలుచేస్తానని ట్రంప్ అన్నారు. మోడీ తన అమెరికా పర్యటనలో సుంకాలు, వసలు, ఇరుదేశాల వ్యూహాత్మక అంశాలపై ప్రధానంగా ఇరువురునేతలు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ట్యారిఫ్‌ల విషయంలో ఎవరికీ మినహాయింపులేదని మోడీతో స్వయంగా చెప్పానన్నారు. ఇరు దేశాలకు ఉపయోగకరంగా ఉండేలా వాణిజ్య ఒప్పందంచేసుకోవాలని నిర్ణయించుకున్నామన్నారు. భారత్ అమెరికా ట్రేడ్ అండ్ ట్యారిఫ్ చర్చల్లో భారత్ ధృఢవైఖరిని ప్రదర్శించింది. కొన్ని వస్తువులపై ట్యారిఫ్ కోతలకు అంగీకరించినప్పటికీ దేశప్రయోజనాలకే ప్రథమ ప్రాధాన్యం ఇస్తోంది. సుంకాలు తగ్గించినంత మాత్రాన అమెరికా ఒత్తిడికి లొంగినట్లు కాదని కేంద్ర ప్రభుత్వ అధికారి ఒకరు వెల్లడించిన సంగతి తెలిసిందే.

# కార్నీతో మాట్లాడా..ఇరువురం చర్చించుకున్నాం

## ఫోన్‌చాట్ తర్వాత డొనాల్డ్‌ట్రంప్ వెల్లడి



**టొరంటో, మార్చి 29:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ పొరుగుదేశం కెనడాతో సుంకాల పేరుతోకయ్యానికి కాలుదువ్వుతున్నారు. ఈక్రమంలోనే కెనడా ప్రధాని మార్క్ కార్నీ ట్రంప్‌లు ఫోన్‌లో సంభాషించుకన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ తన సోషల్‌మీడియా వేదిక ట్రూత్‌లో స్వయంగా వెల్లడించారు. తాను కార్నీతో మాట్లాడానని మామద్య మంచి సంభాషణ జరిగిందన్నారు. చాలా విషయాలపై ఒక అంగీకారానికి వచ్చామని కెనడా ఎన్నికలు ముగిసిన అనంతరం భేటీ అవుతామన్నారు. వాణిజనయం, రాజకీయం వంటి పలు అంశాలపై చర్చిస్తామన్నారు. అది ఇరుదేశాలను గొప్పగా చేస్తోందని ట్రంప్ అన్నారు. అయితే కెనడా ప్రధాని కార్యాలయం మాత్రం స్పందించలేదు. ఏప్రిల్ 28న ఆదేశంలో ఎన్నికలు జరుగుతున్నాయి. ట్రంప్ ఇప్పటికే కెనడా దిగుమతులపై భారీగా ట్యారిఫ్‌లు విధించగా ఇటీవల వాహనదిగుమతులపైనా 25శాతం సుంకం ప్రకటించారు. ఈ కార్యాచరణపై కార్నీ తీవ్రంగా స్పందించారు. ట్రంప్ ట్యారిఫ్ ప్రకటన అనంతరం కార్నీ ఎన్నికల ప్రచారాన్ని అర్థంతరంగా ముగించుకుని కేబినెట్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. వాణిజ్య యుద్ధంలో అనుసరించే వ్యూహాలపై చర్చించారు. అమెరికా సుంకాల విధింపు అన్యాయమని ఇరుదేశాలమధ్య ఉన్న స్నేహబంధం నేటితో ముగుస్తోందన్నారు. సుంకాలుప్రతీకార వాణిజ్యచర్యలతోనే ఎదుర్కొంటామన్నారు. వచ్చేనెల 2నుంచి అమెరికాకు దిగుమతిఅయ్యే వాహనాలపై 25శాతంసుంకాలు అమలులోకి వస్తాయని ట్రంప్‌ప్రకటించారు. ఈ నిర్ణయం కెనడా ఆటోపరిశ్రమకు విఘాతం వంటిదని కెనడాపారిశ్రామికవేత్తలు పేర్కొంటున్నారు. సుమారు ఐదు లక్షల ఉద్యోగాలపై ప్రతికూల ప్రభావంపడుతుందని అంచనావేసారు.

# వివాదాల సుడిలో పెంటగాన్ చీఫ్ పీట్ హెగ్సెత్




**వాషింగ్టన్, మార్చి 29:** అమెరికా బలగాలు ఇటీవల యెమెన్‌పై భీకర దాడులు చేయ డానికి సంబంధించిన ప్రణాళికలు ముందుగానే ఓ పాత్రికేయుడికి తెలియడం అమెరికాలో కలకలం సృష్టిస్తోంది. దీనిపై విచారణకు అధికారులు ఆదేశించారు. ఈ ఆరోపణల వేళ మరో వివాదం తెరపైకి వచ్చింది. సమాచారం లీక్ విషయంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న యుఎస్ రక్షణ శాఖ మంత్రి పీట్ హెగ్సెత్ తన భార్యతో కలిసి పలు కీలక విదేశీ సమావేశాలకు హాజరవడం ఆరోపణలకు దారితీసింది. రెండు ముఖ్యమైన సమావేశాలకు రక్షణమంత్రి భార్య జెన్నీఫర్ హాజరైనట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. అందులో ఒకటి మార్చి 6న బ్రిటన్ రక్షణమంత్రి జాన్ హీలేతో జరిగిన సమావేశం కావడం గమనార్హం. దేశానికి సంబంధించిన సున్నితమైన అంశాలను చర్చించిన ఆ సమావేశాల్లో జెన్నీఫర్ పాల్గొన్నట్లు సమాచారం. యుకె సాయుధ దళాల అధిపతి అడ్మిరల్ టోనీ రాడాకిన్ కూడా ఇందులో పాల్గొని ఇరుదేశాల మధ్య భవిష్యత్ సైనిక సహకారంపై చర్చించినట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఉక్రెయిన్‌తో సైనిక నిఘా భాగస్వామ్యాన్ని నిలిపివేసినట్లు అమెరికా ప్రకటించిన ఒకరోజు తర్వాత ఈ సమావేశం జరిగినట్లు తెలిపాయి. గత నెలలో బ్రెస్సెల్స్‌లోని నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్ (నాటో) ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశానికి కూడా హెగ్సెత్ సతీమణి హాజరైనట్లు తెలుస్తోంది. ఆ సమావేశంలో నాటో దేశాలు ఉక్రెయిన్ యుద్ధం, కీవ్‌కు మద్దతు, ఇతర విషయాల గురించి చర్చించారు. విదేశీ నేతలతో సమావేశం అయ్యే సమయంలో ప్రతినిధులు తమ కుటుంబసభ్యులను వెంట తీసుకెళ్లే అవకాశం ఉంటుంది. అయితే చర్చల స్థాయి, రహస్యం, సున్నితత్వం ఆధారంగా కుటుంబసభ్యులు అందులో పాల్గొనాలా, లేదా అనే విషయం ఆధారపడి ఉంటుంది. అధికారుల కుటుంబసభ్యులు జాతీయ భద్రతా చర్చల్లో పాల్గొనడం చాలా అరుదు. హెగ్సెత్ భార్య జెన్నీఫర్ గతంలో ఫాక్స్‌న్యూస్ ప్రొడ్యూసర్‌గా పనిచేశారు. అదే సమయంలో ఆయనను కలిశారు. 2019లో వీరు వివాహబంధంతో ఒక్కటయ్యారు. అనంతరం కొద్దికాలంపాటు ఆమె ఫాక్స్‌నేషనల్ వైస్‌ప్రెసిడెంట్‌గా వ్యవహరించారు.

# బంగ్లా మాజీ పిఎం షేక్ హాసీనాపై సిఐడి కేసు



**ఢాకా, మార్చి 29:** దేశం విడిచి పారిపోయిన బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై అక్కడి పోలీసులు కేసు నమోదు చేశారు. మహ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు కుట్ర పన్నుతున్నారనే అభియోగంపై హసీనాతోపాటు మరో 72 మందిపై కేసులు నమోదైనట్లు అక్కడి ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. 'కుట్ర వ్యవహారంలో షేక్ హసీనాపై ఢాకా మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో కేసు నమోదైంది. కోర్టు ఆదేశాల మేరకు దీనిపై క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ (సిఐడి) విచారణ ప్రారంభించింది' అని పోలీసు ఉన్నతాధికారి ఒకరు మీడియాకు వెల్లడించారు. గతేడాది డిసెంబరు 19న షేక్ హసీనా ఆన్‌లైన్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు సిఐడికి స్పష్టమైన సమాచారం ఉంది. 'జాయ్ బంగ్లా బ్రిగేడ్' పేరుతో వ్యవస్థను ఏర్పాటు చేసి తద్వారా బంగ్లాలో మళ్లీ హసీనా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్నది ఆ సమావేశం ముఖ్య ఉద్దేశం. ఈ నేపథ్యంలో ప్రభుత్వాన్ని అస్థిర పరిచేందుకు హసీనా కుట్ర పన్నుతున్నారంటూ సిఐడి ఆమెపై కేసు నమోదు చేసింది. బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చోటుచేసుకున్న ఆందోళనకర పరిస్థితుల నేపథ్యంలో గతేడాది ఆగస్టు 5న దేశం వీడిన షేక్ హసీనా భారత్‌లో ఆశ్రయం పొందుతున్న సంగతి విదితమే. ఈ క్రమంలో హసీనాతోపాటు ఆమె మంత్రివర్గంలో ఉన్న నేతలు, సలహాదారులు, సైనికాధికారులపైనా నేరారోపణలు నమోదయ్యాయి. ఈ క్రమంలో ఢాకా కేంద్రంగా ఉన్న ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ (ఐసిటి) ఇప్పటికే ఆమెకు అరెస్టు వారెంట్ జారీ చేసింది.

# మట్టి పాత్రలు వాడండి.. ఆరోగ్యాన్ని రక్షించుకోండి

## గవర్నర్, సిఎం, మంత్రులకు మట్టి పాత్రలను పంపిణీ చేసిన బిసి సంక్షేమ శాఖ

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రజలు మట్టి పాత్రలను వాడి ఆరోగ్యాన్ని రక్షించుకోవాలని బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. మట్టిపాత్రలను ఉపయోగించి కుల వృత్తులను కాపా డాలని పిలుపునిచ్చారు. విశ్వావసు నామ ఉగాది పండగ సందర్భంగా శాలి వాహన కుమ్మరి సంఘం, బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతోపాటు మంత్రులు ఇతర ముఖ్యనేతలకు ఉగాది పండగకు ఉపయోగపడే కుండ, మట్టి పాత్రలను మంత్రి పంపిణీ చేశారు. మట్టిపాత్రల్లో.. మట్టికుండ, వాటర్ బాటిల్, జగ్, కప్స్ ఉన్నాయి. ప్రతి ఒక్కరూ ఈ ఉగాది నుండి మట్టి పాత్రలను వాడాలని, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ కులవృత్తులను ప్రోత్సహించాలని సూచించారు.

**తెలుగు ప్రజలందరికీ విశ్వావసు నామ ఉగాది శుభాకాంక్షలు: మంత్రి పొన్నం ప్రభాకర్**

తెలుగు ప్రజలందరికీ బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలను తెలిపారు. ఈ విశ్వావసు నామ ఉగాది పండగ సందర్భంగా.. అందరికీ శుభం జరగాలని తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని ఆశీర్వాదం కోరుతున్నానని తెలిపారు. ప్రజాపాలనలో తీసుకున్న అనేక కార్యక్రమాలు ప్రజల బాగుకొరకు, ప్రజలకు మంచి జరగాలని భవిష్యత్ పునాది ఉగాది పండగ ఉండాలన్నారు. ఉగాది పండగ పూట సన్న బియ్యం కార్యక్రమం ప్రారంభిస్తున్నామని.. ప్రజాపాలన ప్రభుత్వంలో అనేక కార్యక్ర మాలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. సంక్షేమం-అభివృద్ధి జోడెద్దు లలాగా కార్యక్రమాలు జరుగుతున్నాయని.. ప్రజలంతా పాడి పంటలతో, సమృద్ధి వర్షాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్టు మంత్రి తెలిపారు. ప్రజలందరికీ వృత్తిపరంగా, వ్యవహారపరంగా తెలంగాణ.. రైజింగ్ తెలంగాణగా ముందుకు కొనసాగాలని.. ఉగాది పండగ మన అందరికీ శుభం కలగాలని ఈ విశ్వావసు నామ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.



ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జిల్లా ఎస్పీ నరసింహా

# నేడు హుజూర్‌నగర్‌కు సిఎం రేవంత్‌రెడ్డి రాక

### 1500 మంది పోలీసు బలగాలతో పహారా

**హుజూర్‌నగర్ (గరిడేపల్లి), మార్చి 29, ప్రభాతవార్త :** హుజూర్‌నగర్ పట్టణానికి ఆదివారం ఉగాది పండుగ రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తుండటంతో అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేశారు..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. దీనికోసం ప్రభుత్వ యంత్రాంగం అధికారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అంతా సిద్ధం చేశారు. సభా ప్రాంగణాన్ని రాజీవ్ ప్రాంగణంగా నామకరణం చేశారు. రెండు రోజులుగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్నగర్ లో ముఖ్యమంత్రి కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు. గత మూడు రోజులుగా జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్ తో పాటు జిల్లా ఎస్పీ నరసింహా, అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి హుజూర్నగర్ సి ఐ చరమందరాజు పట్టణంలోనే మకాం వేసి ఎప్పటికప్పుడు అన్ని కార్యక్రమాలను అవసరమైన ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కే నరసింహా శనివారం మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ అన్ని రక్షణ ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను, మార్గాలను, సభా ప్రాంగణాన్ని, పార్కింగ్ ప్రదేశాలను, హెలిపాడ్ ప్రదేశాన్ని పరిశీలించినట్లు తెలిపారు. 1500 పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ఇతర శాఖల సిబ్బందితో సమన్వయంగా పనిచేసే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సభకు వచ్చే వాహనాల తో ఎలాంటి ఇబ్బంది కలగకుండా

# లైసెన్స్ పునరుద్ధరణకు లంచం

### అడ్డంగా దొరికిన మార్కెట్ కమిటీ సెక్రటరీ

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** పండ్ల వ్యాపారం లైసెన్స్ పునరుద్ధరణ కోసం లంచం డిమాండ్ చేసిన వ్యవసాయ మార్కెట్ సెక్రెటరీ అవినీతి నిరోధక శాఖ అధికారులకు అడ్డంగా దొరికిపోయాడు. ఔట్సోర్సింగ్ ఉద్యోగి సెక్యూరిటీ గార్డ్ ద్వారా వ్యాపారి నుండి 60000 నగదు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కరీంనగర్ వ్యవసాయ మార్కెట్లో రెండేళ్లుగా ఫ్రూట్ మార్కెట్ కూడా నిర్వహిస్తున్నారు. వ్యాపార నిర్వహణ కోసం లైసెన్స్ కలిగిన వ్యాపారి తిరిగి పునరుద్ధరించుకునేందుకు మార్కెట్ కమిటీ సెక్రటరీ సంప్రదించగా డబ్బులు డిమాండ్ చేశారు. వ్యాపారం చేసుకోవడానికి లైసెన్సు తప్పనిసరి కావడంతో చేసేది లేక ఆ వ్యాపారి డబ్బులు ఇచ్చేందుకు అంగీకరించి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఫిర్యాదు అందిన వెంటనే రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు శనివారం వ్యాపారి వద్ద నుంచి లంచం డబ్బులు తీసుకుంటుండగా దాడులు నిర్వహించి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వ్యవసాయ మార్కెట్ సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ పురుషోత్తం, మార్కెట్ కమిటీ సెక్యూరిటీ గార్డ్ కరివేద శ్రీనివాస్ రెడ్డి ద్వారా డబ్బులు తీసుకుంటుండగా పట్టుకొని రసాయనిక పరీక్షలు నిర్వహించారు. లంచం తీసుకున్నట్లు నిర్ధారణ కావడంతో ఇద్దరినీ అదుపులోకి తీసుకొని ఎసిబి కార్యాలయానికి తరలించారు. పూర్తి విచారణ అనంతరం నిందితులిద్దరిని కరీంనగర్ ఏసీబీ కోర్టులో హాజరు పరచనున్నట్లు డిఎస్పీ రమణమూర్తి తెలిపారు.

# అధికారులంతా జవాబుదారీతనంతో పనిచేయాలి

### నేటి నుండి రేషన్‌కార్డుదారులకు ఉచితంగా సన్నబియ్యం

### ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు



శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్‌బాబు

**మంథని, ప్రభాతవార్త:** చట్టానికి లోబడి అధికారులంతా జవాబుదారీతనంతో పని చేయాలని ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సంద ర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లా డుతూ ప్రజలకు ఉపయోగపడే కార్యా లయాల నిర్మాణ పనులను ప్రజా ప్రభు త్వం చేపడుతుందని మంత్రి తెలిపారు. మంథని డివిజన్ కేంద్రంలో సమీకృత అధికారుల సముదాయం, నూతన ఆర్డిఒ కార్యాలయ నిర్మాణం చేపట్టామని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఉద్దేశంతో మాత్రమే ప్రభుత్వ కార్యా లయాలను నిర్మిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. అధికా రుల్లో జవాబుదారీతనం తీసుకుని రావ డానికి చర్యలు చేపట్టామని అన్నారు. చట్టానికి లోబడే అధికారులంతా పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. మండల కేంద్రాలలో కూడా కార్యాలయాలు అంతా ఒకే ప్రాంగణంలో ఉండే విధంగా అనువైన స్థలాలను ఎంపిక చేయాలని మంత్రి కలెక్టర్‌కు సూచించారు. కమాన్‌పూర్ మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు కార్యాచరణ చేపడతామని, దీనికి ప్రజలు సంపూర్ణంగా సహకరించాలని మంత్రి కోరారు. షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు ప్రతిపాదనలు పరిశీలిస్తామని మంత్రి తెలిపారు. పాఠకుల కోసం ఆధునిక సౌకర్యాలతో గ్రంథాలయం నిర్మిస్తామని అందుకు అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని మంత్రి సూచించారు. ఉగాది నుండి రేషన్‌కార్డుదారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరా చేయనున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ కమాన్‌పూర్ మండలంతో పాటు రామగిరి, ముత్తారం మండలాల్లో కూడా నూతన తహశీల్దార్ కార్యాలయాల భవనాలను నిర్మిస్తున్నామని, మంథనిలో డివిజన్‌కు సంబంధించిన అన్ని కార్యాలయాలు ఒకచోట ఉండే విధంగా సమీకృత కార్యాలయాల సముదాయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్నామని అన్నారు. మంథని రెవెన్యూ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.




# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సకాలంలో పరిష్కరించాలి

### రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

### సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సమీక్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సకాలంలో పరిష్కరించాలని, ఫిర్యాదులపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి సంబంధిత నిందితులను అరెస్టు చేయాల్సి ఉంటుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ, డిసిపి, ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, కే.లక్ష్మీ ్మనారాయణ, కుత్రం నీలాదేవి, రేణిగుంట్ల ప్రవీణ్, జిల్లా శంకర్‌లతో కలిసి జిల్లా అధికారులతో కలిసి ఆయన సమీక్ష చేశారు. పెద్దపల్లి జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను, విద్య, వైద్యం సంక్షేమ రంగంలో ఎస్సీ వర్గాల ప్రజలకు అందిస్తున్న సదుపాయాలను అదనపు కలెక్టర్ వివరించారు. చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, జిల్లాలో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ సమస్యలను పరిష్కరించి బాధితులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# 6, 7 తరగతుల బాలురకు ఇక ప్యాంట్లు

### నిక్కర్లకు బదులుగా ఇవ్వాలని విద్యా శాఖ నిర్ణయం

### 19,91,986 మందికి ఉచిత యూనిఫామ్స్ పంపిణీ

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో చదివే 6, 7 తరగతి విద్యార్థులకు పాఠశాల విద్య శాఖ శుభవార్త చెప్పింది. ఇప్పటి వరకు వారికి పంపిణీ చేస్తున్న ఉచిత యూనిఫామ్స్‌లో నిక్కర్లకి బదులుగా ప్యాంట్లను పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన ఇండెంట్‌ను ఇవ్వాలని పాఠశాల విద్య శాఖ అధికారులు టెస్కోకి లేఖ రాశారు.

రాష్ట్రంలో 6వ తరగతి చదివే విద్యార్థులు 92,448 మంది, 7వ తరగతి విద్యార్థులు 92,448 మంది ఉంటారని లెక్కలు వేసి వారికి ఇప్పటి వరకు నిక్కర్లను పంపిణీ చేసే వారమని.. ఇకపై వారికి ప్యాంట్లను ఇవ్వనున్న నేపథ్యంలో అందుకు అవసరమైన క్లాత్(గుడ్డ)ను సరఫరా చేయాలని లేఖలో పేర్కొంది.

అందుకు అవసరమైన మేజర్‌మెంట్లను కూడా వారికి పాఠశాల విద్య శాఖ లేఖలో పంపించింది. రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థలు, ఎయిడెడ్, ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్స్, మోడల్ స్కూల్స్, కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు(కెజిబివి), అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్(యుఆర్ఎస్)లలో 1వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదివే విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్స్‌ను సరఫరా చేస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్రంలో వివిధ యాజమాన్యాల పరిధిలో చదివే మొత్తం 19,91,986 మంది విద్యార్థులకు ఉచితంగా రెండు జతల యూనిఫామ్స్‌ను ప్రభుత్వం సరఫరా చేస్తున్న విషయం తెలిసిందే.

ఈ నేపథ్యంలోనే గత ఏడాది వరకు రాష్ట్రంలోని 6, 7 తరగతుల వారికి నిక్కర్లను 8 నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు ప్యాంట్లను పంపిణీ చేసే వారు. అయితే గత రెండు, మూడు సంవత్సరాలుగా 6, 7 తరగతులు చదివే బాలురకు కూడా నిక్కర్లకు బదులుగా ప్యాంట్లను సరఫరా చేయాలని అటు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సంఘాలు కూడా కోరుతున్నాయి. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది 2025-26లో 6, 7 తరగతులకు చెందిన బాలురకు నిక్కర్లకు బదులుగా .. ప్యాంట్లను పంపిణీ చేయాలని పాఠశాల విద్య శాఖ నిర్ణయించింది.

# విపక్షాలపై వివక్ష చూపొద్దు

### లోకసభ స్పీకర్ ఓంబిర్లాకు ఎంపి చామల కిరణ్‌కుమార్ రెడ్డి లేఖ




**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** పార్లమెంటరీ విధానాలు, ప్రజాస్వామ్య నిర్దిష్ట ప్రమాణాల అమలులో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వహిస్తుందని, ఈ నేపథ్యంలో తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రస్తుత అధికార ప్రభుత్వం పార్లమెంట్ లోపల అనుసరిస్తున్న విధానాలు, స్థిరమైన ప్రజాస్వామ్య ప్రమాణాలను అమలు చేయడంలో విఫలమౌతుందని భువనగిరి ఎంపి చామలకిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు లోకసభ స్పీకర్ ఓం బిర్లాకు ఎంపి చామల కిరణ్‌కుమార్ రెడ్డి లేఖ రాసారు. ప్రస్తుతం ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయంటూ లేఖలో పేర్కొన్నారు. దేశప్రజలకు ప్రాతినిధ్యం వహించే పార్లమెంట్ సభ్యులుగా తమరి దృష్టికి తీసుకువస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యం విలువలను కాపాడేవిధంగా సమర్థంగా పనిచేయాల్సిన పార్లమెంట్‌లో పార్టీలకతీతంగా అందరు సభ్యులకు వివిధ అంశాలను సభ దృష్టికి తీసుకువస్తూ వాటిపై సమగ్రంగా చర్చించడానికి, మాట్లాడడానికి రాజ్యాంగబద్ధంగా సమాన అవకాశాన్ని కల్పించాల్సి ఉండగా సభలో ఇటీవల కొన్ని ఆందోళనకరమైన పరిణామాలు పార్లమెంటు పవిత్రతను నీరుగార్చేలా ఉన్నాయంటూ లేఖలో పేర్కొన్నారు. విపక్ష పార్టీలపై వివక్ష చూపకుండా పలు అంశాలను తమరి దృష్టికి తీసుకువస్తూ తక్షణ చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు.

లోక్‌సభలో ఉపసభాపతి నియామకం జరగకపోవడం.. 2019 నుండి ఉపసభాపతి పదవి ఖాళీగా ఉంది. రాజ్యాంగంలోని 93వ అధికరణం ప్రకారం ఎన్నిక జరగాల్సి ఉండగా ఉపసభాపతి లేకపోవడం ఒక ప్రమాదకరమైన దృష్టాంతాన్ని ఏర్పరుస్తోంది, ఇది సభ నిష్పక్షపాతతను మరియు పనితీరును ప్రభావితం చేస్తోందన్నారు. ప్రోటోకాల్ ప్రకారం ప్రధాన ప్రతిపక్ష నేత వేదికపై నిలబడినప్పుడు వారికి మాట్లాడే అవకాశాన్ని ఇవ్వాల్సిన సంప్రదాయాన్ని పదేపదే పట్టించుకోవడం లేదు. ఇది గత పార్లమెంటరీ ప్రవర్తనలకు భిన్నంగా ఉండటమే కాకుండా, సభలో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని తగ్గిస్తుంది. ప్రతిపక్ష ఎంపిలు పాయింట్ ఆఫ్ ఆర్డర్ తీసుకురాగానే వారి మైక్రోఫోన్లు ఆఫ్ చేయడం ఒక సాధారణ ఘటనగా మారిపోయింది, అయితే అధికార పక్ష సభ్యులు మాత్రం స్వేచ్ఛగా మాట్లాడే అవకాశాన్ని పొందుతున్నారు. ఈ విధానం ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల గొంతు నొక్కడమే అవుతుందన్నారు.




# కవిత లెక్క తప్పింది.. అందుకే నిజామాబాద్‌లో ఓడించారు

### మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవర్తి

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** తెలంగాణ అప్పు సిఎం తప్పు చెబుతున్నారు అని కవిత అంటున్నారని, అయితే కవిత లెక్క తప్పింది కాబట్టే నిజామాబాద్ లో ఓడించారని మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవర్తి అనిల్ అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాటవ్లాడారు. తెలంగాణ అప్పు నాలుగున్నర లక్షల కోట్లు అని కవిత చెబుతుందని అన్నారు. తెలంగాణ ఏర్పాటుకు తర్వాతా 90వేల కోట్లుగా ఉందని, ఎఫ్ఆర్‌బిఎం 78వేల కోట్లు ఎస్‌పివి 11 వేల కోట్లు, కార్పొరేషన్ లోన్లు 5వేల కోట్లుగా పేర్కొంటున్నారు. రాష్ట్రాన్ని మీకు అప్పగిస్తే 7లక్షల 28వేల కోట్ల అప్పు పదేళ్లలో చేశారన్నారు. కార్పొరేషన్‌లోన్లు ఒక లక్ష 27వేల కోట్లుగా ఉందన్నారు. కార్పొరేషన్లకు ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుందన్నారు. అవేకాక ఇతర అప్పులు కూడా కార్పొరేషన్‌లు చేశాయన్నారు. గతంలో ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ పదవి విరమణ రోజునే వచ్చేదని, కానీ బిఆర్ఎస్ హయంలో అలా చేయలేదన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, పెండింగ్ బిల్లులు, అగ్రికల్చర్ ఉచిత కరెంట్ చెల్లించాల్సింది లక్ష కోట్లుగా ఉందన్నారు. పదేళ్లలో మీరు చేసిన అప్పు 8లక్షల 19 వేల ఒక వంద 58 కోట్లుగా ఉందని మండిపడ్డారు.

# రిజర్వేషన్ల అంశంపై బిసి కుల సంఘాలతో సిఎం చర్చించాలి

### బిసి సంఘాల ప్రతినిధుల డిమాండ్

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** బిసి రిజర్వేషన్ల బిల్లు కేంద్రానికి పంపి రాష్ట్ర ప్రభుత్వం చేతులు దులుపుకోవాలని చూడడం సరికాదని తెలంగాణ రాష్ట్ర బిసి సంఘాల అగ్రనేతలు పేర్కొన్నారు. శనివారం నగరంలో 96 బిసి కుల సంఘాలు, 30 బిసి సంఘాల సమావేశానికి జాతీయ బి.సి సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, బిసి సంఘం అధ్యక్షులు రాజారాం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ గురించి విస్తృతంగా చర్చించారు. అనంతరం ఆయా బిసి సంఘాల ప్రతినిధుల నుద్దేశించి బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్. కృష్ణయ్య, బిఆర్ఎస్ మండలి పక్షనాయకుడు మధుసూదనాచారి, ఎమ్మెల్సీ ఎల్.రమణ, బిసి కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణ మోహన్, బిసి సంఘం నేత వి.జి.ఆర్.నారగోని తదితరులు మాట్లాడారు. బిసి బిల్లు అమలు కోసం న్యాయ నిపుణులతో చర్చించి బీసీ బిల్లు అమలు చేయడంతో భిన్నా భిప్రా యాలు వ్యక్తం అవుతు న్నందున లోతుగా చర్చించి అమలు కోసం పగడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. ఈ బిల్లులను కేంద్రానికి పంపి రాష్ట్ర ప్రభుత్వం చేతులు దులుపుకోవాలని చూడడం సరికాదు. బిసి కుల సంఘా లతో సిఎం రేవంత్‌రెడ్డి చర్చలు జరపాలన్నారు. బిహార్, తమిళనాడు ప్రభుత్వాలు గతంలో అను సరించిన విధాన ప్రక్రియను ఇక్కడ కూడా పాటించాలని కోరారు. ఈ ధపా సుప్రీం కోర్టుకు ఎవరైనా వెళ్లినా బీసీల కేసు గెలిచే అవకాశం ఉంది. దీనిపై ఇంకా చర్చించాలి. పకడ్బంది చర్చలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



బిసి సంఘాల ప్రతినిధుల సమావేశంలో పాల్గొన్న ఆర్. కృష్ణయ్య, మధుసూదనాచారి, ఎల్.రమణ, వకుళాభరణం కృష్ణమోహన్, విజిఆర్ నారగోని, గుజ్జ సత్యం తదితరులు

# ఏప్రిల్ 4న జాతీయ విద్యావిధానంపై సదస్సు

### విద్యావేత్తలతో సెమినార్ నిర్వహించనున్న తెలంగాణ విద్యాకమిషన్

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జాతీయ విద్యా విధానం (ఎన్ఈపి)-2020ని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదు. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ(బిజెపి).. దేశంలో కొత్త విద్యా విధానాన్ని తీసుకురావాలని భావించి.. 2020లో జాతీయ విద్యా విధానం-2020 పేరుతో ప్రతిపాదనలు చేసింది. ఎన్ఈపిని గత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో కేంద్రం ఆమోదించింది కూడా. అయితే దేశంలోని చాలా రాష్ట్రాలు ఎన్ఈపిని అమలు చేయడం లేదు. తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాలు అయితే ఏకంగా తాము ఎన్ఈపిని అమలు చేయబోమని కేంద్రానికి స్పష్టం చేశాయి. విద్యారంగంలో పలు సంస్కరణలతో ఎన్ఈపిని రూపొందించారు. ఎన్ఈపి తెలంగాణ రాష్ట్రంలో గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ అమలు చేయలేదు. 2023 డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇప్పటి వరకు ఎన్ఈపి అమలుపై స్పష్టత ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 4న ఎన్ఈపి-2020పై తెలంగాణ విద్యా కమిషన్ ప్రత్యేకంగా సదస్సును నిర్వహించనుంది. జాతీయ విద్యా విధానం-2020పై పలువురు విద్యావేత్తలు, సామాజిక వేత్తలు, విద్యారంగ నిపుణులతో ప్రత్యేక సెమినార్‌ను నిర్వహించాలని తెలంగాణ విద్యా కమిషన్ నిర్ణయించింది. సెమినార్‌లో ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ శాంతా సిన్హా, ప్రొఫెసర్ రమా మేల్కోటే, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మనన ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి, అగ్రికల్చర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, టిజిపిఎస్‌సి కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ అమీర్ ఉల్లాఖాన్ వంటి ప్రొఫెసర్లతోపాటు పలువురు విద్యారంగ నిపుణులతో సెమినార్‌ను తెలంగాణ విద్యా కమిషన్ నిర్వహించనుంది. సెమినార్‌లో వక్తలు చెప్పిన అభిప్రాయాల మేరకు తెలంగాణ విద్యా కమిషన్ ప్రభుత్వానికి నివేదికను సమర్పించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. తద్వారా రాష్ట్రంలో ఎన్ఈపి అమలుపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.




సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్

# 'ఆపరేషన్ కగార్' హత్యాకాండలను ఆపాలి

### ఎన్‌కౌంటర్లపై సుప్రీంకోర్టు జడ్జిచే న్యాయవిచారణ జరిపించాలి: తెలంగాణ పౌర హక్కుల సంఘం డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), మార్చి 29, ప్రభాతవార్త:** మధ్యభారతంలో ఆపరేషన్ కగార్ పేరుతో కొనసాగిస్తున్న ప్రభుత్వ హత్యాకాండలను తక్షణమే ఆపాలని, 7 లక్షల మంది పారామిలటరీ బలగాలను వెనక్కి పంపించాలని, ఎన్‌కౌంటర్ హత్యాకాండలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచే న్యాయవిచారణ జరిపించాలని తెలంగాణ పౌర హక్కుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి ఎన్.నారాయణరావు మాట్లాడుతూ సుక్మా జిల్లా గోందోడు ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్ హత్యాకాండలో 20 మంది బలయ్యారని, 14 నెలల కగార్ హత్యాకాండలో 470 మంది చనిపోయారని, ఎన్‌కౌంటర్లన్ని ప్రభుత్వ హత్యలేనని, ఎన్‌కౌంటర్‌లో పాల్గొం టున్న పోలీసులందరిపై 302 హత్యానేరం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. తక్షణమే ఈ బూటకపు ఎన్‌కౌంటర్లను ఆపాలని వారు డిమాండ్ చేశారు.

### త్రిశంకు స్వర్గంలో విఆర్వోలు

# జిఒ 129 వల్ల విఆర్వోలకు నష్టం

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** జిఒ నెంబరు 129 కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినట్టుగా లేదని, టిఆర్ఎస్ ప్రభుత్వ వారసులు జారీ చేసినట్టుగా ఉందని విఆర్ఓ జెఏసి చైర్మన్ గొల్కొండ సతీష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వము శనివారం జారీ చేసిన జిఒ నెంబర్ 129 వలన రద్దయిన విఆర్వోల భవిష్యత్తును త్రిశంకుస్వర్గంలో నెట్టేశారని అన్నారు. స్పష్టత లేని జిఒల వలన ఎన్నో ఏళ్ల నుండి రెవెన్యూ శాఖలో ప్రజల సేవ చేస్తూ ప్రభుత్వ పథకాలను అద్భుతంగా అమలు చేస్తున్నటువంటి రద్దయిన విఆర్ఓల భవిష్యత్తును తుంగలోకి తొక్కేశారన్నారు.

గత సర్వీసుని పరిగణలోకి తీసుకోకుండా జిఒలో నిర్ధారించడం మా ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినట్టుగా తాము భావిస్తున్నామన్నారు. క్వాలిఫికేషన్‌లో పేరుతో ఎగ్జామ్ పేరుతో ఆత్మగౌరవం దెబ్బతీస్తూ విఆర్ఓలు తలెత్తి బతకకుండా అవమానపరుస్తూ కొంతమంది అధికారులు చేస్తున్న కుట్రలో భాగంగానే ఈ విధంగా ప్రభుత్వం ద్వారా ఉత్తర్వులు జారీ అవుతున్నాయన్నారు. జిఒలో తెలిపినటువంటి సర్వీసు జాబ్‌చార్ట్ మేటర్‌లో విలేజ్ అకౌంట్స్ లేని విధానాన్ని మళ్లీ జిఒలో అమలుపరచడం జిఒని తప్పుల తడకగా రూపొందించడం ప్రభుత్వానికి అవమానకరంగా ఉందన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ తీసుకొని జిఒలో ఉన్నటువంటి తప్పిదాలను సరిదిద్ది ఎన్నో ఏళ్ల నుండి సర్వే చేస్తున్నటువంటి రద్దయిన విఆర్ఓలను పూర్తిస్థాయి సర్వీసులు కామన్ సీనియారిటీతో నియమించే విధంగా చర్య తీసుకోవాలన్నారు.

జిఒనెంబర్ 129 సవరణ చేసి ఎలాంటి ఎగ్జామ్స్ లేకుండా పూర్తిస్థాయి సర్వీస్‌తో పాటు రద్దయిన ప్రతి విఆర్ఓను గ్రామ రెవెన్యూ వ్యవస్థలో తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచున్నాము.

కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకి రావాలని అహర్నిశలు కష్టపడి రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల శ్రమదానం చేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురాగలిగాము ఏ ప్రభుత్వమైతే అధికారంలోకి తీసుకురాగలిగాము ఆ ప్రభుత్వం ద్వారానే అన్యాయానికి గురిగాక తప్పులేదు.. ఒకవేళ ప్రభుత్వం జిఒని సవరణ చేయకుండా అనాలోచిత విధానంతో అవగాహన లేని అధికారుల మాటలు నమ్మి ఇంకా విఆర్ఓలకు నష్టం చేయాలనుకుంటే ఉద్యమ బాట తప్పదన్నారు.

ఈ మేరకు చైర్మన్ గొల్కొండ సతీష్, జనరల్ సెక్రటరీ హరాలే సుధాకరరావు, అదనపు సెక్రటరీ పల్లెపాటు నరేష్ జనరల్ కాందారి బిక్షపతి వైస్ చైర్మన్, ఎస్కే మౌలాన వైస్ చైర్మన్, సర్వేశ్వర్ వైస్ చైర్మన్ ప్రతిభ, చింతల మురళి వైస్ చైర్మన్. వెంకట్ రెడ్డి వైస్ చైర్మన్‌లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.




# గుజరాత్ టైటాన్స్ ఆల్‌రౌండ్ షో

### 36 పరుగుల తేడాతో ముంబయి ఇండియన్స్ ఓటమి

**అహ్మదాబాద్, మార్చి 29:** ఐపిఎల్ 2025 సీజన్‌లో 9వ మ్యాచ్‌లో గుజరాత్‌టైటాన్స్ ఆల్‌రౌండ్‌షో చూపించింది. ముంబయి ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 36 పరుగుల తేడాతో విజయం సాధించింది. 197 పరుగుల లక్ష్యఛేదనలో ముంబయి ఆరువికెట్ల నష్టానికి 160 పరుగులు మాత్రమే చేయగలిగింది. ముంబయి బ్యాటర్లలో సూర్యకుమార్‌యాదవ్48, తిలక్‌వర్మ 39లు మాత్రమే రాణించారు. గుజరాత్ బౌలర్లలో ప్రసిద్‌కృష్ణ రెండు, మహ్మద్ సిరాజ్‌రెండు, కగిసోరబాడ, సాయికిశోర్‌లు తలో వికెట్‌తీసారు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌చేసిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లనష్టానికి 196 పరుగులుచేసింది. ఓపెనర్ సాయిసుదర్శన్ 41 బంతుల్లో 4 ఫోర్లు రెండుసిక్స్‌లతో 63 పరుగులుచేసి అర్ధశతకంతో రాణించాడు. శుభ్‌మన్‌గిల్ 27 బంతుల్లో నాలుగుఫోర్లు ఒకసిక్స్‌తో 38 పరుగులుచేస్తే జోస్ బట్లర్ 24 బంతుల్లో ఐదుఫోర్లు ఒక సిక్స్‌తో 39 పరుగులుచేసి జట్టు విజయానికి దోహదంచేసారు. కగిసో రబాడ ఏడు, సాయికిశోర్ ఒకే ఒక్కపరుగుచేసినా నాటౌట్‌గా నిలిచారు. ఈమ్యాచ్‌లో ముంబయి జట్టులోపటిష్టమైన బ్యాటింగ్ లైనప్ ఉన్నప్పటికీ గుజరాత్ బౌలర్ల ధాటికి ఖంగుతిన్నారు. ఈసీజన్‌లోనే ముంబయి వరుసగా రెండో ఓటమిని చవిచూసింది. మరోవైపు గుజరాత్ టైటాన్స్ ఈసీజన్‌లో బోణికొట్టింది.

## రాష్ట్ర ప్రజలకు కెసిఆర్ ఉగాది శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, మార్చి 29:**ఉగాది పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ శుభాకాంక్షలు తెలియజేశారు.రైతన్నలు తమ వ్యవసాయ పనులను ఉగాదినుండి కొత్తగాప్రారంభిస్తారని, వ్యవసాయ నామ సంవత్సరంగా ఉగాది నిలుస్తుందన్నారు.ప్రకృతితో మమేకమై, వ్యవసాయ ఉత్పత్తి సంబంధాలలో పరస్పర సహకారం ప్రేమాభిమానాలతో పాల్గొనే సబ్బండ వర్ణాలకు, ఉగాది గొప్ప పర్వదినం అని కేసీఆర్ అన్నారు.ప్రజల శ్రామిక సాంస్కృతిక జీవనంలో,ఆది పండుగగా ఉగాదికి ప్రత్యేక స్థానం ఉన్నదన్నారు. చెట్లు పచ్చగా చిగురిస్తూ, ప్రకృతి మాత నూతనోత్సాహాన్ని సంతరించుకుంటుందని, అదే నూతనోత్సాహం ప్రజల జీవితాల్లో నిండాలని కేసీఆర్ కోరుకున్నారు. రైతన్నలు, సబ్బండ వర్గాల సంక్షేమం దిశగా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్యాచరణ చేపట్టి, ప్రజల జీవితాల్లో మరింతగా గుణాత్మక మార్పును తీసుకురావాలని ఆశించారు.అప్పుడే విశ్వావసు నామ నూతన సంవత్సరానికి సంపూర్ణత లభిస్తుందని కేసీఆర్ అన్నారు.ఉగాది పచ్చడి మాదిరి, జీవితంలో షడ్రుచులను ఆస్వాదిస్తూ ప్రతీ సందర్భాన్ని వివేచనతో ఎదుర్కోవడం ద్వారానే మంచి చెడులు అర్థమై జీవితానికి పరిపూర్ణత చేకూరుతుందని కేసీఆర్ తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో సాగునీరు తాగునీరు పుష్కలంగా లభించి,సమృద్ధిగా పంటలు పండి, ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరిసేలా దీవించాలని ప్రకృతి మాతను కేసీఆర్ ప్రార్థించారు.



నలుగురు శిశువులను చూపుతున్న వైద్యులు

## ఒకే కాన్పులో నలుగురికి జన్మనిచ్చిన మహిళ

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** నగరంలోని నీలోఫర్ హాస్పిటల్‌లో శనివారం ఓ మహిళ ఒకే కాన్పులో నలుగురికి జన్మనిచ్చింది. ఇద్దరు ఇద్దరు మగ శిశువులు, ఇద్దరు ఆడ శిశువులు కాగా వీరందరు నెలలు నిండకుండానే జన్మించారని వైద్యులు తెలిపారు. ఫలితంగా ఆ నలుగురికి శ్వాస సంబంధిత సమస్యలు తలెత్తడంతో వైద్యులు వెంటిలేటర్ సహాయం అందించారు. గత నెల22న నగరంలోని హస్తినాపూర్‌కు చెందిన అమృత(24) నీలోఫర్ ఆసుపత్రికి ఏడున్నర నెలలకు పురిటినప్పులతో రావడంతో వెంటనే వైద్యులు ఆమెకు ఆపరేషన్ చేయడంతో ఒకే కాన్పులో జన్మినిచ్చింది. మగ శిశువులలో ఒకరు 1.6కేజీలు, 1.5కేజీలు, ఆడ శిశువులు 1.4కేజీ, 1.2కేజీల బరువుతో పుట్టారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్.రవికుమార్, ఎన్‌హెచ్‌ఓడి నియోనోటాలజీ ప్రొఫెసర్ డాక్టర్ ఎల్.స్వప్న పర్యవేక్షలో అమృత ఆసుపత్రిలో చేరారు. మొదటోల్ల నలుగురికి తల్లిపాలు ఇవ్వడం ఇబ్బంది పడడంతో హుమర్ మిల్క్ బ్యాంక్ నుంచి పాలు ఇవ్వడం ప్రారంభించారు. వైద్యుల పర్యవేక్షణలో పిల్లలకు ఇన్ఫెక్షన్, జాండిస్, కంటి సమస్యల నుంచి వీరంతా బయటపడ్డారని వైద్యులు వివరించారు. కాగా ఆ నలుగురిలో ఒకరికి కంటికి శస్త్రచికిత్స చేసినట్లు వైద్యులు తెలిపారు. 35 రోజుల వైద్యుల పర్యవేక్షణ, చికిత్స అనంతరం శనివారం నలుగురు పిల్లలు ఒకరు 1.7కేజీలు, 1.92కేజీలు, ఆడ శిశువులు 1.86కేజీ, 1.54కేజీల బరువుతో ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యారు. వీరిని ఆసుపత్రి అధికారులు అభినందించారు. కాగా తల్లి, ఆ నలుగురు శిశువులు ఆరోగ్యంగా కేవలం తల్లిపాలపైనే డిశ్చార్జ్ అవడం విశేషం.

## జిపిఒలుగా మాజీ విఆర్‌ఒలు, విఆర్‌ఎలు

### జిఒ విడుదల చేసిన ప్రభుత్వం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 29:**గ్రామ పాలన అధికారులుగా మాజీ వీఆర్‌వోలు(విలేజ్‌రెవెన్యూ అధికారి), వీఆర్‌ఏల నియామకంపై తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఈ మేరకు ఇందుకు సంబంధించి విధివిధానాలు, అర్హతలు ఖరారు చేస్తూ రెవెన్యూశాఖ శనివారం జీవో ఇచ్చింది. డిగ్రీ అర్హత ఉన్నటువంటి మాజీ వీఆర్‌వోలు, వీఆర్‌ఏలకు జీపీవో(గ్రామపాలన అధికారులు)గా అవకాశం కల్పించనుంది. ఇంటర్‌తో పాటు 5 ఏళ్ల వీఆర్‌వో లేదా వీఆర్‌ఏగా అనుభవం ఉన్నవారు దీనికి అర్హులు. స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ఎంపిక జరుగుతుంది.

## స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఉగాది శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 29:** తెలుగు నూతన సంవత్సరాది ఉగాది సందర్భంగా తెలుగు ప్రజలందరికీ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ నూతన విశ్వావసు నామ తెలుగు సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని కోరారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పుష్కలంగా పండి రైతులు ఈ ఏడాదిలో ఆనందంగా ఉండాలని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఈ ఏడాది మరింత సమర్థవంతంగా ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందిస్తుందని తెలిపారు. రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుంది.బంధుమిత్రులతో కలిసి మీరందరూ ఆనందోత్సాహాలతో, సాంప్రదాయంగా ఉగాది పండుగను జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు.

# బొగ్గు రవాణాలో ఆల్‌టైం రికార్డు

### ఒక్క రోజులో 3.25 లక్షల టన్నులు సరఫరా

### సింగరేణి సిఎండి బలరామ్

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** సింగరేణి చరిత్రలో ఆల్ టైం రికార్డ్ నమోదైంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక్క రోజులోనే 3.25 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేసినట్లు సీఎండీ ఎన్.బలరామ్ వెల్లడించారు. ఈ నెల 28వ తేదీన ఒకే రోజు మూడు షిఫ్టులలో కలిపి సింగరేణి మొత్తం మీద 3,25,243 టన్నుల బొగ్గును వినియోగదారులకు రవాణా చేసినట్లు వివరించారు. హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి శనివారం ఉదయం డైరెక్టర్లు, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీనిలో రైల్వే రేకుల ద్వారా గత ఏడాదితో పోల్చితే అత్యధికంగా బొగ్గు రవాణా చేయటం కూడా మరో ఆల్ టైం రికార్డే నన్నారు. అందరూ సమష్టిగా కృషి చేయడం వల్లనే ఈ అరుదైన రికార్డు సాధ్యమైందనీ, ఇదే ఒరవడితో వర్షాకాలం వరకు అత్యధిక బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించి తద్వారా విద్యుత్ డిమాండ్ కు తగినంత బొగ్గును థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేయాలన్నారు.

రానున్న మూడు నెలల కాలంలో ఇదే విధంగా పని చేస్తూ వచ్చే ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన 76 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధనకు కృషి చేయాలని తెలిపారు. దేశంలో విద్యుత్ డిమాండ్ గరిష్ట స్థాయికి చేరుతున్నప్పటికీ నిరంతరాయంగా విద్యుత్ సరఫరాకు వీలుగా రాష్ట్రంతో పాటు, ఒప్పందం ఉన్న అన్ని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు ప్రణాళికాబద్ధంగా, సరిపడా బొగ్గును సరఫరా చేయగలిగామన్నారు. ఫలితంగా గతంలో ఎన్నడూ లేనంతగా థర్మల్ విద్యుత్ కేంద్రాల వద్ద 7.24 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని గుర్తుచేశారు. రానున్న రోజుల్లోనూ ఇదే విధంగా అన్ని థర్మల్ కేంద్రాలకు సమృద్ధిగా బొగ్గు సరఫరా చేయడానికి సమష్టిగా కృషి చేయాలన్నారు. కాగా, ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కొత్తగూడెం వెంకటేశ్ ఖని (వీకే) ఓపెన్ కాస్ట్‌కు పూర్తిస్థాయి పర్యావరణ అనుమతులు లభించాయన్నారు. ఈ మేరకు ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన ఎన్విరాన్మెంట్ అప్రైజల్ కమిటీ సమావేశంలో అనుమతులు లభించినట్లు వెల్లడించారు. వీకే ఓపెన్ కాస్ట్ ను అతి త్వరలో ప్రారంభించుకోబోతున్నామని, అనతి కాలంలోనే రొంపేడు ఓపెన్ కాస్టు (ఇల్లందు) గనికి కూడా అనుమతులు రానున్నాయని, కనుక వచ్చే ఏడాది నిర్దేశిత 76 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడానికి సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణరావు, ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, ఈడీ ఎస్ డి ఎం.సుభానీ, జీఎంలు మనోహర్, రాజశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటు మృతులకు రూ.6లక్షల చొప్పున నష్టపరిహారం

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, మార్చి 29:** రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో గత ఐదేళ్లలో పిడుగుపాటు, అగ్నిప్రమాదాల కారణంగా మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారాన్ని విడుదల చేసింది. ఈమేరకు ఆయా జిల్లా కలెక్టర్లకు సమాచారం పంపించి బాధిత కుటుంబాలకు ప్రభుత్వ సాయం అందేలా విపత్తు నిర్వహణ విభాగం ఆదేశాలు జారీ చేసింది. పిడుగు పాటుతో మృతి చెందిన వారి ఒక్కో కుటుంబానికి ఆరు లక్షల రూపాయిల చొప్పున ,అగ్నిప్రమాద బాధిత కుటుంబాలకు నాలుగు లక్షల చొప్పున నష్టపరిహారం అందిస్తున్నామని రెవెన్యూ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఈ పరిహారం త్వరితగతిన అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఆరుగురికి, నాగర్ కర్నూల్ జిల్లాలోని ఆరుగురికి, కొమరం భీమ్ జిల్లాలో నలుగురికి, హనుమకొండ జిల్లాలో ముగ్గురికి, నారాయణపేట్, జోగులాంబ, మహబూబాబాద్, మెదక్ జిల్లాలో ఇద్దరికి రాజన్న సిరిసిల్ల జిల్లా, జనగాం, యాదాద్రి, పెద్దపల్లి.వరంగల్,ఆదిలాబాద్, జగిత్యాల్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, నల్గొండ, కామారెడ్డి, నిర్మల్, సూర్యాపేట జిల్లాలలో ఒక్కొక్కరికి ఈ నష్టపరిహారం మంజూరైంది. అదేవిధంగా హైదరాబాద్‌లోని రెడ్‌హిల్స్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్నిప్రమాదంలో అశువులు బాసిన పదిమంది కుటుంబాలకు మనిషికి రూ.4 లక్షల చొప్పున 40 లక్షల రూపాయిలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇదేగాక హైదరాబాద్‌లోని రుబీహోటల్ అగ్నిప్రమాద ఘటనలో మృతి చెందిన 8 మంది కుటుంబాలకు రూ.32 లక్షల రూపాయిలను ప్రభుత్వం మంజూరు చేసింది.

# రాష్ట్రంలో 6,729 మందిపై వేటు

**వీరిలో 10 మంది ట్రాన్స్‌కో, జెన్‌కో డైరెక్టర్లు**

**త్వరలో విద్యుత్ సంస్థల్లో మరికొందరి తొలగింపు**

**వీరందరి స్థానంలో కొత్త నియామకాలు!**

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఒకే ఆర్డర్‌తో దాదాపు 6,729 మంది పైన వేటు వేసింది. వీరిలో 10 మంది ట్రాన్స్‌కో, జెన్కో డైరెక్టర్లు కూడా ఉన్నారు. ఈ 6,729 మందిలో ప్రభుత్వంలోని పలు శాఖల్లో వివిధ హోదాల్లో పని చేస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు, కాంట్రాక్టుపై పని చేస్తున్న వారు ఉండగా, వారందరిపై వేటు వేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఇందులో అటెండర్ నుంచి ఐఏఎస్ల వరకు ఉన్నారు. ఈ లిస్టులో హైదరాబాద్ మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డితో సహ వైటీడీఏ వైస్ చైర్మన్ జి.కిషన్‌రావు, కన్సల్టెంట్ ఇంజినీరు బీఎల్ఎన్ రెడ్డితో పాటు, ట్రాన్స్‌కో, జెన్‌కో డైరెక్టర్లు కూడా ఉన్నారు. ఈ మేరకు సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెలాఖరులో 31వ తేదీలోపు అన్ని శాఖల్లోని రిటైర్డ్ ఉద్యోగులను గుర్తించి తొలగించాలని వెల్లడించారు. అయితే, వీరి ప్లేస్‌లో కొత్త ఉద్యోగ నియామకాలు చేపట్టాలని సీఎం రేవంత్ ఆలోచన చేస్తున్నారు. కాగా, తెలంగాణ ప్రభుత్వ నిర్ణయం మేరకు మున్సిపల్ శాఖ పరిధిలోని 177 మంది రిటైర్డ్ ఉద్యోగులను తొలగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. వీరందరిని తక్షణమే తొలగిస్తున్నట్లు అందులో స్పష్టం చేశారు. అయితే, ఈ జాబితాలో హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, మెప్మా, కుడా, హైదరాబాద్ వాటర్ వర్క్స్, మెట్రో రైల్, రెరా, వైటీడీఏ ఇలా వివిధ విభాగాల్లో పని చేస్తున్న విశ్రాంత ఐఏఎస్ లు, ఆర్డీవోలు, డీఎఫ్ఓలు, ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు, సెక్షన్ ఆఫీసర్లతో పాటు పలు క్యాడర్లకు చెందిన అధికారులు సైతం ఉన్నారు. మరోవైపు, విద్యుత్ శాఖలో మరికొందరు డైరెక్టర్లు తదితరులను కూడా తొలగించేందుకు సర్కార్ కసరత్తు చేస్తుంది.

## ఎంఎంటిఎస్ ట్రైన్ బాధితురాలికి అండగా ఉంటాం

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (కంటోన్మెంట్), మార్చి 29, ప్రభాతవార్త:** సికింద్రాబాద్ యశోదలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎంఎంటీఎస్ ట్రైన్ అత్యాచార యత్నం ఘటనలో గాయపడిన బాధితురాలిని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడితూ నడుస్తున్న ఎంఎంటీఎస్ రైలులోంచి దూకిన యువతిని బీజేపీ మహిళా మోర్చా నేతలు యశోద ఆస్పత్రిలో చేర్పించిన తరువాత మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం యువతి ఆరోగ్యం బాగుందని వివరించారు. యువతి వైద్య ఖర్చులు అన్ని తామే భరిస్తామని తెలిపారు. కేవలం చికిత్స వరకే కాకుండా అన్ని విదాలా అండగా ఉంటామన్నారు. చికిత్స అనంతరం ఏపీకి పంపిన తరువాత అక్కడి హెల్త్ మినిస్టర్‌తో మాట్లాడి సహకారం అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. రైల్వే లా అండ్ ఆర్డర్ డీజీతో కూడా మాట్లాడా నని యువతి స్టేట్మెంట్ తీసుకుని ఫర్దర్ ఇన్వెస్టిగేషన్ చేస్తారన్నారు.




మీడియాతో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

## కేంద్రం హామీలు ఇస్తే తప్పకుండా అమలు చేస్తాం

### కొత్త విద్యావిధానం కస్తూరి రంగన్ సూచనల మేరకు అమలు

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వంద శాతం తప్పకుండా అమలు చేస్తున్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిఅన్నారు. శనివారం ఢిల్లీలో కేంద్ర మంత్రి మాట్లాడారు. దేశంలో త్రీ లాంగ్వేజ్ ఫార్ములా కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోనే రూపుదిద్దుకుందని, దేశంలో హిందీ తప్పనిసరిగా నేర్చుకోవాలని ఒత్తిడి చేశామా? అని ప్రశ్నించారు. కొత్త విద్యా విధానం తీసుకొచ్చేందుకు తమిళనాడుకు చెందిన కస్తూరి రంగన్ నేతృత్వం వహించారని, ఆయన సూచనల మేరకే 2022లో కేంద్ర ప్రభుత్వం ఈ కొత్త విద్యా విధానం తీసుకొచ్చిందన్నారు. ఇన్నేళ్ల తర్వాత స్టాలిన్‌కు కొత్త ఎడ్యుకేషన్ పాలసీ గుర్తు కొచ్చిందని అన్నారు. ఎన్నికలు వస్తున్నాయనగానే ఎక్కడ లేని సమస్యలు ఆయనకు గుర్తొస్తాయి. నాలుగేళ్లలో తమిళనాడులో ఏం జరిగిందో అందరికీ తెలుసు అన్నారు. అవినీతి, లిక్కర్ స్కామ్ నుంచి తమిళనాడు ప్రజలను పక్కదారి పట్టించేందుకు సిఎం స్టాలిన్ కొత్త నాటకాలకు తెరలేపారన్నారు.

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏ రాష్ట్రానికి వెళ్లినా అక్కడి భాషతోనే ఆయన ప్రసంగం ప్రారంభిస్తారన్నారు. ప్రాంతీయ భాషలకు ఆయన అంతలా గౌరవం ఇస్తారని తెలిపారు. ఉన్నత పాఠశాల విద్య వరకు మాతృభాషలోనే చదువుకోవాలని కొత్త విద్యా విధానం చెబుతుందన్నారు. తమిళనాడు నుంచి ఆలిండియా సర్వీసులకు ఎవరైనా ఎంపికై ఉత్తరప్రదేశ్‌లో పనిచేయాల్సి వస్తే ఎలా పని చేస్తారు. హిందీ నేర్చుకుంటే ఉత్తరాదిలో పనిచేయడం సులభం కదా అన్నారు. తమిళనాడు డిఎంకె నేతల పిల్లలందరూ ఢిల్లీలో, ఉత్తరాదిన చదువుకుంటున్నారు. డిఎంకె నేతలు నిర్వహించే విద్యాసంస్థల్లో హిందీ బోధన ఉందని అన్నారు. తమిళనాడులో సిబిఎస్ఈ సహా ప్రైవేట్ విద్యాసంస్థల్లో హిందీ బోధన జరుగుతుందని, వ్యాపారాలు చేసుకునేందుకు హిందీ అవసరం కానీ. రాజకీయాల వచ్చే సరికి హిందీ వద్దా? అంటూ ప్రశ్నించారు. తమిళనాడు ప్రజల్లోనూ హిందీ విషయంలో ఎలాంటి అభ్యంతరం లేదు. రాజకీయాల కోసమే డిఎంకె నేతలు, కాంగ్రెస్ నాయకులు ఈ నాటకాలు చేస్తున్నారు. ఇప్పటికిప్పుడు తెలంగాణ, కర్ణాటకలో ఎన్నికలు జరిగితే బిజెపి అధికారంలోకి వస్తుంది.

## హామీలు అమలు చేయకపోతే ప్రజాఉద్యమం తప్పదు

### కేటాయింపులపై సమగ్ర చర్చ జరగలేదు

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే రాష్ట్రంలో ప్రజా ఉద్యమం తప్పదని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు(సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. 6 గ్యారంటీల అమలుపై స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. 11 రోజులపాటు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో బడ్జెట్ కేటాయింపులపై సమగ్ర చర్చ జరగలేదన్నారు. హైదరాబాద్‌లోని ఆర్‌టిసి క్రాస్‌రోడ్స్‌లో గల పార్టీ రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి జ్యోతితో కలిసి జాన్‌వెస్లీ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలను ఎలా అమలు చేస్తారో, నిధులను ఎలా కేటాయిస్తారో ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించలేదని జాన్ వెస్లీ విమర్శించారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలను కుదించారనీ, జీరో అవర్‌లోనూ ప్రజా సమస్యలు ఎక్కువగా ప్రస్తావనకు రాలేదన్నారు. విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామంటూ కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చినప్పటికీ.. బడ్జెట్‌లో 7.57 శాతం నిధులను మాత్రమే విద్యకు కేటాయించిందని వెస్లీ విమర్శించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే దిశగా ప్రభుత్వ చర్యలున్నాయని మండిపడ్డారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం చేస్తామంటూ కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, అవి ఎప్పుడిస్తారు, ఎలా ఇస్తారో చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామన్నారనీ, దాని అమలు గురించి బడ్జెట్‌లో ప్రస్తావన లేదన్నారు. దళితులు, గిరిజనులకు రూ.12 లక్షల చొప్పున ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను అమలు చేయాలని జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. బీసీలకు రూ.20 వేల కోట్లు కేటాయిస్తామంటూ కామారెడ్డి డిక్లరేషన్‌లో ప్రకటించారని.. కానీ బడ్జెట్‌లో రూ.11,400 కోట్లు మాత్రమే కేటాయించిందని విమర్శించారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీ తీర్మానం చేయడాన్ని ఆహ్వానిస్తున్నామన్నారు.



## గల్ఫ్ భరోసా ప్రవాసీమిత్ర సంస్థ పోస్టర్

### ఆవిష్కరించిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, మార్చి 29:** గల్ఫ్ కార్మిక కుటుంబాలకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గల్ఫ్ భరోసాకు సంబంధించి ప్రవాసీ మిత్ర సంస్థ రూపొందించిన పోస్టర్, డాక్యుమెంటరీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన నివాసంలో శనివారం ఆవిష్కరించారు. గల్ఫ్ కార్మికుల సామాజిక భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన నేపథ్యంలో ఈ డాక్యుమెంటరీని రూపొందించారు. కార్యక్రమంలో తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్, ప్రవాసీ మిత్ర ప్రతినిధులు మంద భీమ్ రెడ్డి, పి.సునీల్ కుమార్‌రెడ్డి, చెన్నమనేని శ్రీనివాసరావు, పి.ఎల్.కే. రెడ్డి, కళ్యాణ్ కుమార్, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

### ఒకేసారి ఇద్దరు యువతులను ప్రేమించి

## పెళ్లి చేసుకున్న యువకుడు

### ఇరు కుటుంబాలను ఒప్పించి ఒక్కటైన ముగ్గురు!

### కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఘటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 29:** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లింగపూర్ మండలం గుమ్నూర్‌కు చెందిన సూర్యదేవ్ అనే యువకుడు ఒకేసారి ఇద్దరిని వివాహం చేసుకుని వార్తల్లోకి ఎక్కాడు. ఈ పెళ్లి చూడటం కోసం జనాలు భారీగా తరలివచ్చారు. బంధుమిత్రులు, గ్రామస్థుల సమక్షంలో వేదమంత్రాల సాక్షిగా ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల ప్రకారం వివాహం చేసుకుని, ఆ ముగ్గురు ఒక్కటయ్యారు. ప్రస్తుతం ఈ పెళ్లి వార్త కాస్త సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. వీడెవడ్రా బాబూ. ఒక్కరు దొరకడమే కష్టం అనుకుంటే ఏకంగా ఇద్దరిని ఒకేసారి ప్రేమించి,ఒకే పెళ్లి మండపంలో వివాహం చేసుకున్నాడు. వీడు నిజంగా మగాడ్రా బుజ్జీ అంటూ పెళ్లికాని ప్రసాదులు పోస్టులు పెడుతున్నారు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, సూర్యదేవ్ పక్క పక్క గ్రామాలకు చెందిన ఇద్దరు యువతులు లాల్‌దేవి, జల్కర్‌దేవిలతో గత కొంతకాలంగా ప్రేమాయణం సాగించాడు. విషయం ఆ ఇద్దరికి తెలియడంతో అది కాస్తా పంచాయతీ పెద్దల దాకా వెళ్లింది. ఆదివాసీ పెద్దలు, గ్రామస్థులు, ఇరు కుటుంబాల సభ్యులు, యువతులతో మాట్లాడారు. యువకుడిని వదిలేసేందుకు ఆ ఇద్దరు యువతులు ససేమిరా అన్నారు. ఇద్దరు కలిసి సూర్యదేవ్‌ను పెళ్లి చేసుకోవడానికి సిద్ధమని చెప్పారు. ఆ ముగ్గురు కలిసి జీవించేందుకు నిర్ణయించుకుని, పెళ్లి చేసుకుంటామని కుటుంబసభ్యులు, పెద్దలకు తెలిపారు. దీంతో చేసేదేమీ లేక అందరూ అందుకు అంగీకరించారు. ఆ ముగ్గురు పేర్ల మీద పెళ్లి పత్రికను ముద్రించారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల ప్రకారం ఇద్దరి యువతల మెడలో పెద్దల సమక్షంలో, బంధువుల మధ్య తాళి కట్టాడు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## టమాటా ధరలు ఢమాల్

### రైతుల వద్ద కిలో రూ.2 నుండి 5 మించని రేటు

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** తెలంగాణలో టమాట పంట రైతుల కంట కన్నీరు తెప్పిస్తోంది. కనీసం రవాణా చార్జీలు కూడా రాకపోవడంతో రోడ్ల మీద పారబోస్తున్నారు. దిగుబడి పెరిగి కష్టాలు తీరుతాయని ఆశించిన రైతులు మార్కెట్లో ధరలు చూసి ఆవేదన చెందుతున్నారు. దాదాపు ఏడెనిమిది నెలల నుంచి టమాట ధర పతనమై రైతుల జీవితాల్లో తీవ్ర అందోళనను కలిగిస్తున్నది. దీంతో పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదని రైతులు వాపోతున్నారు. మార్కెట్లో రైతులకు కిలో రూ.2 నుంచి రూ.6 మించి పలకడం లేదు. ఈ ధరలతో లాభాల గురించి దేవుడెరుగు కనీసం పెట్టుబడులైన వాస్తే చాలని రైతులు బావిస్తున్నారు. ఆశించిన మేర ధరలు లేకపోవడంతో రైతులు పొలాలోనే వదిలి వేస్తున్నారు. అయితే వ్యాపారులు మాత్రం కిలో టమాట రూ.20 నుంచి రూ.30 అమ్ముతున్నారు. మార్కెట్‌కు తీసుకొచ్చిన 25 కిలోల టమాట బాక్స్ ధర రూ.50 నుంచి రూ.150 మాత్రమే రైతులకు లభిస్తోంది. ఈ ధరలతో తమకు గిట్టుబాటు ధర కూడా కావడం లేదని రైతులు దిగాలు చెందుతున్నారు. టమాట ఎకరా సాగుకు విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులకు రూ.70 నుంచి రూ.80 వేల వరకు రైతులు ఖర్చు చేస్తున్నా ప్రస్తుతం మార్కెట్లో కిలో రూ.2నుంచి రూ.6 వరకు ధర పలుకుతుండంతో రైతులకు నష్టాలే తప్ప లాభాలు లేవు.

### పదో తరగతి

## జవాబు పత్రాలకు భద్రత కరవు

### ఆర్టీసి బస్సులో జవాబుపత్రాలు తరలిస్తుండగా చినిగిపోయిబయటపడిన జవాబు పత్రాలు

### ఆందోళన చెందుతున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులు

**ఖమ్మం విద్యావిభాగం, మార్చి 29, ప్రభాతవార్త:** పదవ తరగతి జవాబు పత్రాల తరలింపులో ఆలసత్వం ఆలుముకుంది. శనివారం జరిగిన పదవ తరగతి బయాలజీ జవాబు పత్రాలను బండిల్‌గా తయారుచేసి కారేపల్లి నుంచి పోస్టల్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది ఆర్టీసి బస్సులో తరలిస్తుండగా బండిల్స్ పగిలిపోయి జవాబుపత్రాలు బయటపడ్డాయి. ఈ వ్యవహారం ఇటు విద్యాశాఖను అటు పోస్టల్ డిపార్ట్‌మెంట్‌ను కలవరపెట్టగా వారి నిర్లక్ష్యానికి విద్యార్ధులు వారి తల్లిదండ్రులు, విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. కారేపల్లిలోని మోడల్‌స్కూల్‌లో వంద మందికి పైగా విద్యార్థులు పరీక్ష వ్రాశారు. వ్రాసిన జవాబు పత్రాలు విద్యాశాఖ సిబ్బంది బండిల్స్‌గా సీల్స్ వేసి సంబంధిత పోస్టల్ సిబ్బందికి అప్పగించారు. వారు కట్టుదిట్టంగా ఆర్ఎంఎస్ కార్యాలయానికి తరలించాల్సి ఉండగా మార్గమధ్యలోనే బండిల్స్‌కు చుట్టిన క్లాత్ చినిగిపోయి అందులో ఉన్న జవాబుపత్రాలు బయటకు కనిపిస్తున్నాయి. దీనిని గమనించిన కొందరు వ్యక్తులు సంబంధిత అధికారులకు సమాచారం అందివ్వడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. పదవతరగతి పరీక్షలు అత్యంత కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నప్పటికి ఇటువంటి ఆనాలోచిత చర్యలు జవాబుపత్రాలకు భద్రతలేని వ్యవహారం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గతంలో ప్రశ్నాపత్రాల లికేజి చూచిరాతలు, మాస్‌కాఫియింగ్, ప్రశ్నాపత్రాల తారుమారు ఒక ప్రశ్నానికి బదులు మరో ప్రశ్నాపత్రం రిలీజ్ చేయడం వంటివి వెలుగులోకి వచ్చేవి. ప్రస్తుతం వాటికి భిన్నంగా జవాబు పత్రాల బండిలు తరలింపులో తీవ్ర నిర్లక్ష్య వైఖరి వెలుగులోకి రావడంతో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. పోస్టల్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది నిర్లక్ష్య వైఖరి విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారింది. జరిగిన ఘటనపై ప్రభాతవార్త డిఈవో సోమశేఖర శర్మను వివరణ కోరగా పదవతరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించామని తమ శాఖ పరిధిలో ఎక్కడ ఎటువంటి నిర్లక్ష్యం లేదని పరీక్షలు ముగిశాక ఆయా బండిల్స్‌ను పోస్టల్ డిపార్ట్‌మెంట్‌కు అప్పగించామని వారి పరిధిలో ఈ ఘటన జరిగిందని తెలిపారు. జరిగిన తీరుపై డిఈవో, ఆర్డీవో ఇతర అధికారులు విచారణ జరపి సంబంధిత వివరాలను జిల్లా కలెక్టర్‌కు ఇతర ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు ఆయన తెలిపారు.

# 'రాబిన్‌హుడ్' సక్సెస్ మీట్

హీరో నితిన్ సమ్మర్ క్లీన్ ఫ్యామిలీ బ్లాక్ బస్టర్ రాబిన్‌హుడ్. శ్రీలీల కథానాయికగా నటించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ హై బడ్జెట్‌తో నిర్మించారు. ఈ చిత్రంలో నట కిరీటి రాజేంద్రప్రసాద్ కీలక పాత్ర పోషించారు. ఆస్ట్రేలియా డైనమిక్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ప్రత్యేక అతిథి పాత్రలో నటించారు. మార్చి 28న విడుదలైన ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా బ్లాక్ బస్టర్ రెస్పాన్స్‌తో హౌస్ ఫుల్ కలెక్షన్స్‌తో సక్సెస్ ఫుల్ రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సక్సెస్‌మీట్ నిర్వహించారు. ప్రెస్ మీట్‌లో డైరెక్టర్ వెంకీ కుడుముల మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. రిలీజ్ అయిన మా రాబిన్ హుడ్ సినిమాకి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. మేము రెండు థియేటర్స్‌ని విజిట్ చేశాము. ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తున్నారు. నితిన్ పెర్ఫార్మెన్స్‌తో పాటు వెన్నెల కిషోర్ రాజేంద్రప్రసాద్ ట్రాక్‌ని హిలేరియస్‌గా ఎంజాయ్ చేస్తున్నారు. అలాగే క్లైమాక్స్‌లో వచ్చే ఎమోషన్, ట్విస్ట్ ల గురించి గొప్పగా మాట్లాడుతున్నారు. ఆడియన్స్ రియాక్షన్ చూస్తున్నప్పుడు చాలా హ్యాపీగా అనిపించింది. సినిమాని చిన్నపిల్లలు కూడా చాలా ఎంజాయ్ చేస్తున్నారు. వార్నర్ క్యామియోకి కూడా చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఆయన ఎంట్రీకి థియేటర్ అదిరిపోయింది. ఇది ఫ్యామిలీ అందరికీ నచ్చే సినిమా. ఈ ఉగాదికి చాలా మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్ అవుతుంది. అందరూ థియేటర్స్‌కి వెళ్లి సినిమా చూడండి. ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారు అన్నారు. నిర్మాత వై రవిశంకర్ మాట్లాడుతూ, రిలీజ్ అయిన మా రాబిన్ హుడ్ సినిమాకి ప్రేక్షకులనుంచి అద్భుతమైనటువంటి రెస్పాన్స్ రావడం చాలా ఆనందంగా ఉంది. మేము సినిమాని థియేటర్స్‌లో చూసి వచ్చాం. ఆడియన్స్ అందరూ చాలా ఎంజాయ్ చేస్తున్నారు. ఇదిఆడిటోరియంలో సూపర్‌హిట్ సినిమా. థియేటర్స్‌లో అందరూ ఎంజాయ్ చేసే క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్. ఫ్యామిలీయూత్ అందరూ వెళ్లి ఎంజాయ్ చేసే సినిమా. ఇందులో మంచి కథతో పాటు బ్యూటిఫుల్ సాంగ్స్ ఎంటర్టైన్మెంట్ ఫైట్స్ అన్ని ఎలిమెంట్స్ ఉన్నాయి. ఈ సినిమా సమ్మర్‌కి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా నిలుస్తుందని నమ్ముతున్నాం. గ్రాడ్యుల్‌గా ఈ సినిమా పెరుగుతూ వెళ్తుందని గట్టిగా నమ్ముతున్నాం. డిస్ట్రిబ్యూటర్స్ అందరు కాల్ చేసి చాలా బాగుందని చెప్పారు. ప్రతి షోకి కలెక్షన్స్ ఇంప్రూవ్ అవుతున్నాయి. సినిమా ఖచ్చితంగా విన్నర్ అవుతుందని నమ్ముతున్నాం.



# అల్లు అర్జున్ 22యేళ్ల నటప్రస్థానం పూర్తి

విసుగును వీడి..విజయంకోరి.. విరామం ఎరుగక పనిచేయలోయ్.. అసాధ్య మనేది అసలే లేదని, చరిత్ర నేర్పెను పవిత్ర పాఠం అన్న కవి మాటలు లక్ష్యం దిశగా పయనం సాగించే ప్రతి వ్యక్తి విషయంలో అక్షర సత్యాలు. విజయ మనేది ఏ ఒక్కర్ని రాత్రికి రాత్రే వరించదు. తన బలము, బలహీనతలను బేరిజు వేసుకుని, జయ పజయాలను సమానంగా స్వీకరిస్తూ, ఉన్నత లక్ష్యాన్ని సాధించాలనే పట్టుదలతో శ్రమించే వ్యక్తులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు. ఆత్మ విశ్వాసంతో, సంకల్పంతో సాధించలేనిది ఏమీ లేదు అని నిరూపిస్తారు. సరిగ్గా పైన చెప్పిన విషయాలు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ విషయంలో అక్షర సత్యాలు. ఈ రోజు ఆయనకు ఐకాన్ స్టార్ అనే కిరీటం, ప్రపంచ స్థాయి గుర్తింపు, ఉత్తమ నటుడిగా నేషనల్‌అవార్డు.. ఇవన్నీ రాత్రికి రాత్రే వరించలేదు.. దీని వెనుక 22ఏళ్ల పట్టుదల, ఆత్మవిశ్వాసం, అనుకున్నది సాధించాలనే తపన అతన్ని కార్యోన్ముఖుడిని చేసింది. గంగోత్రిసమయంలో ఆయన ఒసాధారణ హీరో.. ఇప్పుడు ప్రపంచస్థాయి గుర్తింపు, భారతదేశంలో అత్యున్నత స్థానంలో ఉన్న హీరోల్లో ఒకరిగా నిలిచాడు. పుష్ప2 చిత్రంతో భారతదేశంలోనే అత్యధిక వసూళ్లు సాధించిన తొలిచిత్రంగా సరికొత్త రికార్డును నెలకొల్పి విజయపథంలో దూసుకెళ్లిన ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ తొలి చిత్రం గంగోత్రి విడుదలై నేటికి 22 ఏళ్లు అంటే నటుడిగా ఐకాన్‌స్టార్ 22 ఏళ్లు పూర్తిచేసుకున్నాడు. గంగోత్రి సినిమాతో తన సినీ ప్రయాణాన్ని ప్రారంభించిన అల్లు అర్జున్, తనపై వచ్చిన విమర్శలను సవాల్‌గా తీసు కున్నాడు.. మలి చిత్రం ఆర్యలో తన మేకోవర్‌తో అందర్ని ఆశ్చర్య పరిచాడు. ఆ చిత్రంలో వన్‌సైడ్ లవర్ ఆర్యగా ఆయన నటనకు వచ్చిన ప్రశంసలు అన్నీ ఇన్నీ కావు. ఇక ఈ చిత్రమే ఆయన కెరీర్‌కు టర్నింగ్ పాయింట్ నిలిచింది. ఇక సినిమా సినిమాకు ఇంతింతయు, నటుడింతయి అన్న చందాన తన స్టార్‌డమ్‌ను పెంచుకుంటూ ఎవరూ ఊహించని ఉన్నతస్థానంలో నిలిచాడు. ఈ రోజు ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ అంటే క్రేజీ పాన్ ఇండియా స్టార్, ఆయన డేట్స్ కోసం బాలీవుడ్‌లో కూడా ప్రముఖ నిర్మాణ సంస్థలు, దర్శకులు వెయిట్ చేస్తున్నారంటే ఆయన క్రేజ్ ఎలాంటిదో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇక అల్లు అర్జున్ ఆర్య2, పరుగు, బన్నీ, హ్యాపీ, వంటి కమర్షియల్ సినిమాల మధ్యలో వేదం వంటి కాన్సెప్ట్ ఓరియెంటెడ్ సినిమాలో నటించి నటుడిగా మరో మెట్టు ఎదిగాడు. అంతేకాదు తెలుగు సినీ పరిశ్రమలో మొట్టమొదటి సారి సిక్స్ ప్యాక్ బాడీ చూపించిన హీరోగా దేశ ముదురులో కనిపించి అందరిని సంభ్రమశ్చర్యాలకు గురి చేశాడు. అప్పట్లో ఆయన సిక్స్ ప్యాక్ హాట్ టాపిక్‌గా మారింది.



## గౌరీ జి. కిషన్ నయా లుక్



# 'అర్జున్ S/O వైజయంతి' ఫస్ట్ సింగిల్

నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ అర్జున్ S/O వైజయంతి. ఈ చిత్రంలో విజయశాంతి పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. ఈ యాక్షన్‌ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో ఈ రెండు పాత్రలు మధ్య డైనమిక్స్ కీలకంగా వుండబోతున్నాయి. ప్రదీప్ చిలుకూరిదర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఇటివలే రిలీజ్ చేసిన టీజర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు మేకర్స్ మ్యూజిక్ ప్రమోషన్స్‌ని కిక్ స్టార్ట్ చేయబోతున్నారు. ఈ సినిమా ఫస్ట్ సింగిల్ నయాల్ది సాంగ్‌ని మార్చి 31న రిలీజ్ చేస్తున్నారు. కళ్యాణ్ రామ్ స్టన్నింగ్ క్లాస్ లుక్‌లో, ఉగ్రూతలూగించే మాస్ డ్యాన్స్ చేస్తూ కనిపించిన పోస్టర్ అదిరిపోయింది. బ్యాక్ డ్రాప్ లో కార్నివాల్ వాతావరణం, డ్యాన్స్ ట్రూప్ పండుగ వైబ్ ని పెంచుతోంది. నాయల్ది మాస్ డ్యాన్స్ నంబర్ అని పోస్టర్ సూచిస్తోంది. ఈ సినిమా కోసం అజనీష్ లోక్‌నాథ్ బ్లాక్ బస్టర్ ఆల్బమ్ కంపోజ్ చేశారు. ఈ చిత్రంలో సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీరాజ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి రామ్ ప్రసాద్ సినిమాటోగ్రాఫర్‌గా పని చేస్తున్నారు. ఎడిటింగ్ తమ్మిరాజు నిర్వహించగా, స్క్రీన్‌ప్లేను శ్రీకాంత్ విస్సా రాశారు. ఈ సినిమా రిలీజ్ డేట్ ని మేకర్స్ త్వరలో అనౌన్స్ చేస్తారు.

నటీనటులు: నందమూరి కళ్యాణ్ రామ్, విజయశాంతి, సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీరాజ్, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: ప్రదీప్ చిలుకూరి, నిర్మాతలు: అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్ డీవోపీ: రామ్ ప్రసాద్, బ్యానర్లు: అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్, ఎడిటర్: తమ్మిరాజు, సమర్పణ: ముప్పా వెంకయ్య చౌదరి, స్క్రీన్ ప్లే: శ్రీకాంత్ విస్సా.



# 'కథాసుధ' మీట్ ది ప్రెస్

కొత్త వారిని తయారు చేయడంలో ఆనందం వేరు. మంచి కథలకు, కొత్త టాలెంట్‌ని ఎంకరేజ్ చేయడానికి కథాసుధ గొప్ప వేదికఅన్నారు దర్శకేంద్రుడు కె రాఘవేంద్రరావు. కథాసుధకి సంబంధించిన టైటిల్, ప్రోమో లాంచ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. ఈ ఈవెంట్‌లో బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి, డైరెక్టర్ సతీష్ వేగ్నేశ, బివిఎస్ రవి, తనికెళ్ళభరణితో పాటు కథాసుధ టీం అంతా పాల్గొన్నారు. ప్రెస్‌మీట్‌లో దర్శ కేంద్రుడు కె రాఘవేంద్రరావు మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. బిగినింగ్ డేస్‌లో దర్శకుడు కావాలని అవకాశాల కోసం చాలా ఇబ్బంది పడతాం. ఎన్నో సక్సెస్ఫుల్ సినిమాలు తీసిన తర్వాత నాకు ఒక ఆలోచన వచ్చింది. పాత నీరు వెళ్లి కొత్త నీరు రావడం సహజం. మనం ఫ్యూచర్ లో ఏం చేయాలి అని ఆలోచిస్తున్నప్పుడు అప్పుడే ఈటీవీ కూడా స్టార్ట్ అయింది. ఈటీవీ ద్వారా రామోజీరావు, బాపినీడు, అజయ్ శాంతి అందరం కలిసి శాంతినివాసం సీరియల్ స్టార్ట్ చేశాం. కొత్త దర్శకుల్ని రచయితల్ని నటీనటుల్ని పరిచయం చేయొచ్చు అనే ఉద్దేశంతో చేసిన కార్యక్రమం ఇది. శాంతి నివాసం ద్వారా రాజమౌళిని పరిచయచేసి తర్వాత దర్శకుడిగా స్టూడెంట్ నెంబర్ వన్ సినిమాని చేయడం జరిగింది. దానికి బహుమతిగా రాజమౌళి బాహుబలి సినిమాని ఇచ్చారు. శాంతి నివాసం నుంచి ఇప్పుడు కలిసుందాం రా వరకు ఈటీవీకి నాకు ఆ అనుబంధం కొనసాగుతూనే ఉంది. యూట్యూబ్లో చాలా అద్భుతమైనటువంటి ప్రతిభావంతులు ఉన్నారు. ఇందులో నాలుగు ముప్పై నిమిషాల నిడివి గల సినిమాలు 17 రోజుల్లో తీశాం. కొత్త టాలెంట్‌ని ఎంకరేజ్ చేయడానికి కథా సుధా గొప్ప వేదిక. కొత్త దర్శకులు రచయితలు నటీనటులు దీంతో పరిచయం కావడం చాలా ఆనందంగా వుంది అన్నారు. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ప్రారంభమైన యాడాదిలోనే ఈటీవీ విన్ తనకంటూ ఒక డిఫరెంట్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. కుటుంబం అంతా కలిసి చూడదగ్గ హెల్ది కంటెంట్ తో ఆకట్టుకుంటుంది. కథాసుధ చాలా గొప్ప ఆలోచన. మంచి కథలు, కొత్త ప్రతిభను తీసుకురావడానికి ఇది మంచి వేదిక. స్మాల్ స్క్రీన్ నుంచి బిగ్ స్క్రీన్‌కి వెళ్లాలని డ్రీమ్ అందరికీ ఉంటుంది. కానీ బిగ్ స్క్రీన్‌లో అద్భుతమైనటువంటి మరపురాని చిత్రాలను తీసిన దర్శ కేంద్రుడు రాఘవేంద్రరావు కొత్త ప్రతి పని ప్రోత్సహించడానికి ముందుకు రావడం నాకు చాలా ఇన్స్పిరింగ్‌గా అనిపించింది. ఆయన్ని చూసి చాలా నేర్చుకోవాలి. ఆయన తపనకి హ్యాట్సాఫ్.



# తెలుగు సినిమా అభివృద్ధిలో నా వంతు కృషి

కథా బలమున్న చిత్రాల్లో నటిస్తూ తెలుగు సినిమా అభివృద్ధిలో ఒక స్టార్ హీరోగా తన వంతు కృషి చేస్తానని అన్నారు హీరో విజయ్ దేవరకొండ. టీవీ9 ఢిల్లీలో నిర్వహించిన వాట్ ఇండియా థింక్స్ టుడే కార్యక్రమంలో గెస్ట్‌గా పాల్గొన్నారు విజయ్ దేవరకొండ. హీరోగా తన సక్సెస్, గ్లోబల్‌గా తెచ్చుకున్న గుర్తింపు, పాన్ ఇండియా ట్రెండ్‌లో టాలీవుడ్ క్రియేట్ చేస్తున్న సెన్సేషన్ వంటి అంశాలతో పాటు తన కొత్త సినిమా "కింగ్ డమ్" విశేషాలు ఈ కార్యక్రమంలో తెలిపారు విజయ్ దేవరకొండ. హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, హీరోగా గ్లోబల్ గుర్తింపు తెచ్చుకోవడం, ఇంతమంది అభిమానం పొందడం మాటల్లో చెప్పలేని సంతోషాన్నిస్తోంది. ఎంతోమంది ప్రతిభావంతులు ఉన్నా, ఏ కొద్ది మందికో దక్కే అవకాశమిది. మనం అన్నిసార్లూ సక్సెస్ ఫుల్ సినిమాలు చేయకపోవచ్చు. కానీ ప్రతి సందర్భంలో ప్రేమించే ఫ్యాన్స్ ఉండటం నా అదృష్టం. స్టార్‌గా ఎదిగిన తర్వాత నాలో కలిగిన ఫీలింగ్ ఒక రిలీఫ్ లాంటిది. మనం సాధించాల్సింది సాధించిన తర్వాత దక్కే సంతృప్తి అది. ఇప్పుడున్న టెక్నాలజీలో ప్రపంచం చాలా చిన్నదైంది. మనం రీ డ్రామాస్ చూస్తున్నాం, కొరియన్ బీటీఎస్‌ను ఇష్టపడుతున్నాం. అలాంటప్పుడు సౌత్ సినిమాను నార్త్ ప్రేక్షకులు అభిమానించడంలో ఆశ్చర్యం లేదు. సక్సెస్, ట్రెండ్ అనేది ఒక సర్కిల్ అయితే అందులో ఇప్పుడు టాలీవుడ్ వంతు వచ్చింది. రేపు మరో ఇండస్ట్రీ లీడ్ తీసుకోవచ్చు. మనదగ్గర ప్రతిభావంతులైన దర్శకులు ఉన్నారు. నేను ప్రతి ఒక్కరితో వర్క్ చేయాలని అనుకుంటున్నా. దర్శకులు నాగ్ అశ్విన్, తరుణ్ భాస్కర్, సందీప్ రెడ్డి వంగా తమ మొదటి సినిమా నాతో చేశారు. ఇవాళ నేనిక్కడ ఉన్నానంటే వారి కాంట్రిబ్యూషన్ ఎంతో ఉంది. రాజమౌళి బాహుబలి తీసినప్పుడు అదొక పెద్ద రిస్క్. దాని ఫలితం ఎలా ఉంటుందో తెలియదు కానీ సాహసం చేశారు. ప్రతి ఇండస్ట్రీ ఇలాంటి స్ట్రగుల్ పడాలి. అప్పుడే ట్రెండ్ క్రియేట్ చేయగలదు. నా కొత్త సినిమా "కింగ్ డమ్" టీజర్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. తెలుగులో తారక్ అన్న, తమిళంలో సూర్య, హిందీలో రణ్ బీర్‌కపూర్ తమ వాయిస్‌లతో మా టీజర్‌ను మరింత ఎఫెక్టివ్‌గా చేశారు. వారి వాయిస్ వల్ల మా టీజర్ ఇంకా బాగా ఆడియెన్స్‌కు రీచ్ అయ్యింది. టాలీవుడ్ సక్సెస్‌లో నా వంతు కృషి చేయాలని ప్రయత్నిస్తున్నా అన్నారు.



# యూనిక్ స్టోరీ, స్క్రీన్ ప్లేతో వస్తున్న మూవీ '28$^{0}$సి'

పొలిమేర చిత్రం విజయంతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు డా. అనిల్ విశ్వనాథ్. ఆయన దర్శకత్వం వహించిన మొదటి సినిమా "28$^{0}$ది" ఏప్రిల్ 4న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఎమోషనల్‌గా సాగే అద్భుతమైన ప్రేమ కథతో తెరకెక్కిన ఈ చిత్రంలో నవీన్ చంద్ర హీరోగా నటించగా.. షాలినీ వడ్నికట్టి హీరోయిన్‌గా కనిపించనుంది. "28$^{0}$ది" చిత్రాన్ని వీరాంజనేయ ప్రొడక్షన్స్ బ్యానర్ పై ప్రొడ్యూసర్ సాయి అభిషేక్ నిర్మిస్తున్నారు. జరిగిన ఇంటర్వ్యూలో ఈ మూవీ హైలైట్స్ తెలిపారు డైరెక్టర్ డా.అనిల్ విశ్వనాథ్. "28$^{0}$ది" సినిమాతో నాకు ఎమోషనల్ కనెక్షన్ ఉంది. ఇది మొదటి సినిమా. స్క్రిప్ట్‌ను బాగా లవ్ చేశాను. 2017లో స్టార్ట్ చేశాం. క్వాలిటీ పరంగా రాజీ పడకపోవడంతో బడ్జెట్ పెరిగింది. 2020 మేలో రిలీజ్ చేయాలని ప్లాన్ చేశాం. మార్చిలో లాక్ డౌన్ వచ్చింది. ఆ తర్వాత సినిమాల రిలీజ్‌ల పరిస్థితి ఎలా మారిందో మీకు తెలుసు. ఓటీటీకి ఆఫర్స్ వచ్చాయి గానీ మేము సినిమాకు పెట్టిన ఖర్చుకు వారు ఆడిగిన రేట్ కు సంబంధం లేదు. అందుకే మూవీని ఓటీటీకి ఇవ్వలేదు. పైగా మా సినిమాను థియేటర్స్ లో రిలీజ్ చేసుకోవాలనే కోరిక ఉండేది. ఏది జరిగినా మన మంచికే అనుకుంటా. "28$^{0}$ది" సినిమా ఇప్పుడు రిలీజ్ కావడం వల్ల మంచే జరిగిందని భావిస్తా, ఇద్దరు మెడికల్ స్టూడెంట్స్ మధ్య జరిగే ప్రేమ కథ ఇది. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్, సూపర్ న్యాచురల్ షేడ్స్ ఉంటాయి. మెడికల్‌గా "28$^{0}$ది" అనే అంశాన్ని కథలో మిక్స్ చేశాం. బ్రెయిన్ డ్యామేజీ అయిన వారు ఎక్కువ వేడి, చల్లదనం తట్టుకోలేరు. అది థియరీగా ఉంది. ఈ అంశాన్ని సినిమా కోసం ఎఫెక్టివ్‌గా ఉపయోగించాం. టైటిల్ కనిపించే ప్రశ్నార్థకం మిమ్మల్ని సినిమా చివరి వరకు క్యూరియాసిటికి గురిచేస్తుంది. ఈ సినిమాను మొదట అడివి శేష్ కోసం అనుకున్నాం. అయితే శేష్ క్షణం తర్వాత బిజీ అవడం వల్ల కుదరలేదు. నవీన్ చంద్రకు స్క్రిప్ట్ చెబితే ఆయనకు బాగా నచ్చి చేసేందుకు ముందుకొచ్చారు. జార్జియాలో 25 డేస్ షూటింగ్ చేశాం. ఆ షెడ్యూల్ కోసం మేము పడిన కష్టం మాటల్లో చెప్పలేను. అనివార్య కారణాలతో రెండుసార్లు జార్జియాకు వెళ్లకుండా అధికారులు తిరిగి పంపేశారు. థర్డ్ టైమ్ మేము అక్కడికి వెళ్లి షూట్ చేయగలిగాం. మూడోసారి కెమెరా కిట్స్ ఉన్నబ్యాగులు మిస్ అయ్యాయి. జార్జియాలో షాపింగ్ చేసి వాటిని కొని షూటింగ్ చేశాం. ఇలాంటి ఎక్స్పీరియన్స్‌లు చాలా ఉన్నాయి కాబట్టే "28$^{0}$ది" సినిమా అనుభవాలతో పుస్తకం రాయాలని అనుకున్నా. "28$^{0}$ది" రిలీజ్ ఆగిపోయినప్పుడు నా పర్సనల్, ప్రొఫెషనల్ కెరీర్ ప్రశ్నార్థకంలో పడింది. ఈ మూవీలో నేను కూడా ఇన్వెస్ట్ చేసి ఉన్నాను. సినిమా రిలీజ్ ఆగిపోయి నెక్స్ట్ ఏంటి అనే డైలమాలో ఉండేవాడిని.


డా.అనిల్ విశ్వనాథ్


# టీనేజ్ లవ్ స్టోరీ 'మధురం'

యంగ్ హీరో ఉదయ్ రాజ్, వైష్ణవి సింగ్ జంటగా శ్రీ వెంకటేశ్వర ఎంటర్ టైన్మెంట్ పతాకంపై రాజేష్ చికిలే దర్శకత్వంలో అభిరుచి గల నిర్మాత యం.బంగార్రాజు నిర్మించిన చిత్రం మధురం. ఎ మెమొరబుల్ లవ్ అనేది ట్యాగ్ లైన్. టీనేజ్ లవ్ స్టోరీగా తెరకెక్కిన ఈ చిత్రం.. ఇప్పటికే షూటింగ్‌తో సహా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు కూడా పూర్తి చేసుకుని విడుదలకు రెడీ అవుతోంది. ఏప్రిల్ 18న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో ఉదయ్ రాజ్ మాట్లాడుతూ, శ్రీ వెంకటేశ్వర ఎంటర్ టైన్మెంట్స్ అధినేత బంగార్రాజు ఈ చిత్రంలో నటించే అవకాశం ఇచ్చి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ చిత్రాన్ని నిర్మించారు. అలాగే దర్శకుడు రాజేష్ అత్యద్భుతంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. మా కెమెరామెన్ మనోహర్ ఎక్సలెంట్ ఫోటోగ్రఫీ చేశారు. అలాగే మా మ్యూజిక్ డైరెక్టర్ వెంకీ వీణ సూపర్బ్ సాంగ్స్ ఇచ్చారు. మధురం ఎ మెమొరబుల్ లవ్.. ఇట్స్ ఎ క్లీన్ యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్, అందరూ ఎంజాయ్ చేసే విధంగా ఈ చిత్రం ఉంటుంది. ఈ సినిమా నాకు టర్నింగ్ పాయింట్ అవుతుంది" అనిఅన్నారు. చిత్ర దర్శకుడు రాజేష్ చికిలే మాట్లాడుతూ, 1990 నేపథ్యంలో జరిగే టీనేజ్ లవ్ స్టోరీ ఇది. అప్పటి స్కూల్ వాతావరణం, ఆటలు, అల్లర్లు, గొడవలు ఎలా ఉండేవో నేటి తరానికి కళ్ళకు కట్టినట్లు చూపిస్తూ.. ఈ చిత్రాన్ని తెరకెక్కించడం జరిగింది. సినిమా చూశాక అప్పటి వాళ్ళ స్కూల్ డేస్.. కాలేజ్ డేస్ గుర్తుకు తెచ్చేలా ఈ మూవీ ఉంటుంది. ఎంతో కష్టపడి ఈ చిత్రాన్ని రూపొందించాం. మా నిర్మాతబంగార్రాజు మా వెన్నంటే ఉండి సపోర్ట్ చేస్తూ ఎంకరేజ్ చేశారు. అలాగే మా డిఓపి మనోహర్ బ్యూటిఫుల్ విజువల్స్ ఇచ్చాడు. ఈ సినిమా ప్రతి ఒక్కరికి కనెక్ట్ అయ్యేలా ఉంటుంది') అని చెప్పారు. నిర్మాత యం బంగార్రాజు మాట్లాడుతూ, "రొమాంటిక్ లవ్ ఎంటర్ టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. పోస్ట్ ప్రొడక్షన్ సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్నాం. ఏప్రిల్ 18న సినిమా విడుదల చేస్తున్నాం అన్నారు.



# 'ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ' టైటిల్ పోస్టర్

మురళీ మోహన్, ఆమని ప్రధాన పాత్రధారులుగా ఉషారాణి మూవీస్ బ్యానర్ మీద వల్లూరి రాంబాబు నిర్మాతగా టి.వి. రవి నారాయణ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ'. ఈ చిత్రానికి రాహుల్ శ్రీవాస్తవ్ కెమెరామెన్‌గా పని చేశారు. కార్తిక్ కోడకండ్ల సంగీతాన్ని అందించారు. ఎం. రవి కుమార్ ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేశారు. ఈ మూవీ టైటిల్ పోస్టర్ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంబికా కృష్ణ, రేలంగి నరసింహారావు వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. అనంతరం అంబికా కృష్ణ మాట్లాడుతూ, 'డొక్కా సీతమ్మ లాంటి మహనీయులైన కథతో సినిమా తీస్తుండటం గొప్ప విషయం. ఇలాంటి గొప్ప వ్యక్తుల్ని, విషయాల్ని సినిమాల ద్వారా చూపిస్తే అందరికీ తెలుస్తుంది. ఇలాంటి వారి గురించి జనాలకు తెలియాలి. నాలుగు వందల ఎకరాలు అమ్మేసి అందరికీ అన్నం పెట్టిన మహనీయురాలు. మురళీ మోహన్ మాట్లాడుతూ, 'డొక్కా సీతమ్మ వంటి మహనీయురాలి కథతో సినిమాను చేస్తున్నాం. అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పది. వచ్చిన ప్రతీ ఒక్కరికీ కడుపునిండా అన్నం పెట్టి పంపేవారు. ఇలాంటి గొప్ప వారి గురించి ప్రస్తుత తరానికి తెలియాలి. డైరెక్టర్ రవి చాలా రీసెర్చ్ చేసి ఈ కథను తయారు చేశారు. ఆమని చాలా మంచి ఆర్టిస్ట్. అలాంటి గొప్ప ఆర్టిస్ట్‌కు డొక్కా సీతమ్మ పాత్ర వచ్చింది. ఆమనికి ఈ సినిమాతో జాతీయ అవార్డు రావాలి. అందరూ ఈ సినిమాను చూడాలి. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్' అని అన్నారు. ఆమని మాట్లాడుతూ, 'దర్శకుడు వచ్చి డొక్కా సీతమ్మ గారి కథను చెప్పారు. నేను బెంగళూర్‌కు చెందిన వ్యక్తిని. నాకు ఆమె గురించి ఎక్కువగా తెలీదు. దర్శకుడు కథ చెప్పిన తరువాత గూగుల్‌లో ఆమె గురించి సర్చ్ చేశాను. ఆవిడ ఎంత గొప్ప వ్యక్తి అన్నది నాకు అర్థమైంది. ఇలాంటి పాత్రలను చేయాలంటే రాసి పెట్టి ఉండాలి. ఇలాంటి పాత్ర దొరకడం నా అదృష్టం అన్నారు. నిర్మాత రాంబాబు మాట్లాడుతూ, 'డొక్కా సీతమ్మ గారి కథను, చరిత్రను అందరికీ చెప్పాలనే ఉద్దేశంతోనే ఈ సినిమాను తీస్తున్నాం. డొక్కా సీతమ్మగా ఆమని నటన అందరినీ ఆకట్టుకుంటుంది. త్వరలోనే ఈ చిత్రం ఆడియెన్స్ ముందుకు రానుంద'ని అన్నారు. రేలంగి నరసింహారావు మాట్లాడుతూ, 'డొక్కా సీతమ్మ లాంటి మహనీయుల కథను సినిమాగా అనుకోవడమే పెద్ద సాహసం అన్నారు.



# ఉగాది రుచులు

జీవితమంటేనే కష్టసుఖాల సమ్మేళనం. తీపి,చేదు వగరు, పులుపు.. ఇలా జీవితంలో ఎదరయ్యే వివిధ అనుభవాలకు ప్రతీకగా నిలిచే ఉగాది పచ్చడితో కొతనత సంవత్సరాన్ని సరికొత్తగా ప్రారంభించడం మనందరికీ అలవాటే. మరి ఉగాదిని మరింత ఉత్సాహంగా జరుపుకొనేందుకు మీరూ సిద్ధమయ్యాకా? ఈ శుభవేళ మనవైన సంప్రదాయ రుచులతో మీ ఇంటిల్లిపాదికీ విందు చేయండి.



## ఉగాది పచ్చడి..

**కావలసినవి పదార్థాలు :** కొత్త చింతపండు-కొద్దిగా, వేపపూత-తగినంత, తురిమిన కొత్త బెల్లం-సరిపడినంత, చిన్న తరగిన మామిడికాయ ముక్కలు కొద్దిగా, నీళ్లు - ఒక లీటరు.

**తయారు చేసే విధానం :** చింతపండులో గింజలు, నార లేకుండా శుభ్రం చేసి కొద్దిసేపు ఓ గిన్నెలో నానబెట్టాలి. ముందుగా వేపపూతను నీటిలో పోసి కడగాలి. మామిడి ముక్కలు, బెల్లం తురుము సిద్ధంగా ఉంచుకోవాలి. ఓ పాత్రలో చల్లటి నీటిని తీసుకోవాలి. అందులో సిద్ధంగా వుంచుకున్న చింతపండు రసం, బెల్లంతురుము, మామిడిముక్కలు వేయాలి. తరువాత కొద్దిగా వేపపూత వేయాలి. పడీ పడనట్లుగా చిటెడు ఉప్పు వేసి బాగా కలిపితే బెల్లం తురుము కరిగి ఉగాది పచనచడి తయారువుతుంది. తాగే సమయంలో ఒకద్దిమంది పుట్నాలపప్పు వేసుకుంటారు. మరికొంతమంది చెరకుముక్కలు, కొబ్బరి పొడి, పండుముక్కలు కలుపుకుంటారు.

పక్కనుంచాలి. కడాయిలో గసగసాలు, జీడిపప్పు, బాదం పప్పులను తక్కువ సెగ మీద వేయించాలి. దోరగా వేగాక దించి.. చల్లారాక మెత్తగా పొడి చేయాలి. పిస్తా, కిస్‌మిస్‌లను నేతిలో వేయించాలి. కొబ్బరి తురుమును అర కప్పు నీళ్ల పోసి గ్రైండ్ చేయాలి. ఒక మందపాటి గిన్నెలో కప్పున్నర నీళ్లు, బెల్లం వేసి రెండు నిమిషాలు మరిగించాలి. అందులో వండిన అన్నం, గసగసాల పొడి వేయాలి. ఐదు నిమిషాల తర్వాత వేయించిన పిస్తా కిస్‌మిస్‌లు, యాలకుల పొడి, గ్రైండ్



చేసిన కొబ్బరి వేసి.. కలియ తిప్పాలి. ఇంకో రెండు నిమిషాలు సన్న సెగ మీద ఉంచి, దించేస్తే సరిపోతుంది. గరంగరంగా గసగసాల పాయసం తిని ఆనందించడమే తరువాయి.

## బొబ్బట్లు

**కావలసిన పదార్థాలు :** మైదా-అరకిలో, పచ్చి సోనగపప్పు- పావు కిలో, బెల్లం-పావు కిలో,



యాలకుల పొడి-కొద్దిగా, నెయ్యి - సరిపడినంత.

**తయారు చేసే విధానం :** మైదాపిండి జల్లించి పెట్టుకోవాలి. మైదా పిండిలో సరి పదినన్ని నీళ్లు పోసి ముద్దగా కలిపి పక్కన పెట్టుకోవాలి. ఒక పాత్రలో సెనగపప్పును వేసి మెత్తగా ఉడికించుకోవాలి. పప్పు ఉడికిన తర్వాత మిగిలిన నీటిని పూర్తిగ వంపేయాలి. ఈ పప్పులో బెల్లం తరుము, యాలకుల పొడి వేసి బాగా కలపాలి. కలపిన తర్వాత చిన్న చిన్న ఉండలుగా తీసుకొని రెడీ చేసి పెట్టుకున్న సెనగపప్పు ముద్దని మధ్యలో పెట్టి మళ్లీ ఉండలుగా చేసి కాస్త మందంగా చపాతిలా చేసి పెనంపై నెయ్యి వేసి కాల్చాలి.

## మామిడి బజ్జీలు

**కావల్సినవి :** బియ్యపిండి- కప్పు, శెనగపిండి-ముప్పావు కప్పు, మామిడికాయ తురుము- అరకప్పు, ఉల్లిపాయలు-అరకప్పు, ఉల్లికాడలు-అరకప్పు, కొత్తిమతీర-పావు కప్పు, చాట్ మసాలా-అర టీస్పూను, కరివేపాకు-టేముల్‌స్పూను, పుదీనా-టేముల్ స్పూను, అల్లం-అంగుళం ముక్క, వెల్లుల్లి-రెండు రెబ్బలు, జీలకర్ర పొడి- అర టీస్పూను, పచ్చిమిర్చి-ఒకటి బేకింగ్‌సోడా-చిటికెడు, వాము-పావు టీస్పూను, నూనె-డీప్‌ఫ్రైకి సరిపడా, ఉప్పు తగినంత,

**తయారీ :** ముందుగా అల్లం, వెల్లుల్లిని మెత్తని పేస్ట్‌లా చేసుకొని పెట్టుకోవాలి. ఆపై మిగిలిన పదార్థాలనినంటినీ ఒక బౌల్‌లో వేసి నీళ్ల పోస్తూ బజ్జీల పిండిలా జారుడుగా



కలుపుకోవాలి. ఆ తర్వాత నూనె వేడి చేసి ఈ మిశ్రమాన్ని మనకు నచ్చిన సైజులో బజ్జీల్లా వేతసుకొని వేయించుకోవాలి. బంగారం రంగు వచ్చిన తర్వాత దింపి సర్వ్‌చేస్తే సరి. ❐

## గసగసాల పాయసం

**కావలసినవి :** గసగసాలు-3 టేబుల్ స్పూన్లు, బియ్యం-అర కప్పు, జీడిపప్పు, బాదం-పావు కప్పు, బెల్లం-ముప్పావు కప్పు, యాలకుల పొడి-పావు చెంచా, కొవ్వరి తురుము-కప్పు, నెయ్యి-2 చెంచాలు, పిస్తా-12, కిస్‌మిస్-2 టేబుల్ స్పూన్లు.

**తయారీ :** అన్నం వండి




# సరికొత్త శోభతో 'శ్రీవిశ్వావసు' నామ ఉగాది

**మన భారతదేశంలో తెలుగు పండుగలు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకొన్నాయి. పురాణాల్లో కూడా తెలుగు పండగలకు అధిక ప్రాధాన్యత నిచ్చారు. ఇలా అన్నింటా తెలుగు పండుగలకు పెద్దపీట వేశారనే చెప్పాలి. పండుగ వచ్చిందంటే లోగిళ్ళన్ని మామిడి తోరణాలతో, రంగమల్లులతో, పసుపు కుంకుమలతో కళకళలాడుతూ ఊరంతా దేదీప్యమానంగా వెలిగిపోతుంటుంది.**

కొత్త అల్లుళ్ళతో, కొత్త కోడళ్ళతో ఊరు వాడ సందడే సందడి. చిన్నారులతో, బోసినవ్వుల బామ్మతాతయ్యలతో ఇల్లంతా నవ్వులుపువ్వులు విరబూస్తాయి. ఇంతటి ప్రాధాన్యతను సంతరించుకున్న పండుగలలో ఉగాదిని మనమంతా ఎంతో ఇష్టమైన పండుగగా జరుపుకుంటాము. ఉగాది అనగానే మొదటగా మనకి గుర్తుకు వచ్చేది తెలుగు నూతన సంవత్సరం, ఉగాది పచ్చడి. మన తెలుగు కొత్త సంవత్సరం పేరు "విశ్వావసు" నామ సంవత్సరం. విశ్వావసు నామ సంవత్సరము అంటే 'విశ్వ ఆ వసు' అంటే స్థిరత్వము, పోషకాలు, కరువు కాటకాలు లేకపోవడం. ఇవన్నీ కూడా అంటే ప్రతికూలాలు ఏమీ లేకుండా ఈ సంవత్సరం అనుకూలంగానే ఉంటుంది అందరికి. ఈ సంవత్సరంలో భూమి తన శక్తిని పుంజుకుంటుంది.

మన పురాణాల ప్రకారం ఉగాది ఎలా వచ్చిందంటే బ్రహ్మ సృష్టిని నిర్మించే కార్యక్రమాన్ని మొదలుపెట్టి ఒక రోజు పూర్తయ్యేసరికి సృష్టి నిర్మాణాన్ని నిర్మించుకొని యోగ నిద్రలోకి వెడతాడు. ఆ సమయంలో పెద్ద ప్రళయం వచ్చి సృష్టి మొత్తం అంతరించిపోతుంది. తిరిగి మళ్ళి సృష్టిని ప్రారంభిస్తాడు. ఇలా బ్రహ్మ జీవితంలో గడిచే ఒక రోజుని "కల్పం" అంటారు. ఇదే 'కల్పం' మనిషి జీవితంతో పోలిస్తే అది 4.32 బిలియన్ సంవత్సరాలు. ఇలా బ్రహ్మ సృష్టి ప్రారంభించి యోగనిద్రలోకి వెళ్ళగానే సోమకాసురుడు అనే రాక్షసుడు బ్రహ్మ వద్దనున్న నాలుగు వేదాలను దొంగలించాలనుకుంటాడు. ఈ నాలుగు వేదాలు 'ఋగ్, యజుర్, సామ, ఆదర్వణ' వేదాలు. ఈ నాలుగు సృష్టికి మూలం. వీటిని బట్టే మనిషి నడవడిక, ఎలా జీవించాలో తెలుస్తాయి. మానవుడు మళ్ళీ జన్మించడం రాక్షసుడికి నచ్చలేదు. అందుకే ఈ జ్ఞానం వాళ్లకి దక్కకూడదు అనే ఉద్దేశంతో బ్రహ్మ నుంచి వేదాలను దొంగిలించి సముద్రంలో దాక్కున్నాడు. ఇలా వేదాలను దొంగలించడం అంటే ధర్మాన్ని పడదోసి, అధర్మాన్ని స్థాపించడం. ధర్మం గతి తప్పినప్పుడు విష్ణువు తన బాధ్యత ప్రకారం ధర్మాన్ని రక్షించడం కోసం దశావతారాల్లో మొదటి అవతారమైన మత్స్యావతారమెత్తి సోమకాసురుడు అనే రాక్షసుణ్ణి సంహరించి వేదాలను బ్రహ్మకు అప్పగించింది చైత్ర శుద్ధ పాడ్యమి రోజునే. వేదాలను పొందిన బ్రహ్మ అదే రోజు సృష్టిని ప్రారంభించాడు. ఇలా ఈ ఉగాది నుండే తెలుగు సంవత్సరం మొదలవుతుంది కాబట్టి ఇది తెలుగువారి మొదటి పండుగ. ఉగాది గురించి మరింత వివరంగా తెలుసుకుందాం. ఉగా అంటే నక్షత్ర గమనం లేదా జన్మ మరియు ఆయుషు అని అర్థాలు కూడా ఉన్నాయి. వీటికి ఆది ఉగాది అంటే ప్రపంచంలోని జనుల ఆయుష్షుకు మొదటి రోజు కాబట్టి ఉగాదిగా మారింది. తెలుగు వారికి ఎంతో ఇష్టమైన ఈ ఉగాదిని వివిధ రాష్ట్రాల్లో వివిధ పేర్లతో జరుపుకుంటారు. కర్ణాటక ఆంధ్ర రాష్ట్రాల్లో 'ఉగాది'గా పిలిస్తే, మహారాష్ట్రలో 'గుడిపాడ్వాగా' తమిళనాడులో 'పుత్తాండు' అని, మలయాళీలు :విష్ణు అని, సిక్కులు 'వైశా' అని, బెంగాలీలు 'పొయిలాబాయి శాఖ' గాను, అస్సాంలోని 'బిహు' అని, కేరళలో 'కొల్లవర్షం' అని జరుపు కుంటారు. అలాగే చైత్ర శుద్ధ పాడ్యమిరోజే కలి యుగం ప్రారంభమైంది. రావణ సంహారం తర్వాత సీతాలక్ష్మణ సమేతుడైన శ్రీ రామచంద్రుడుఅయోధ్యకు తిరుగు ప్రయాణమైంది ఈరోజే. శక పురుషుడైన శాలివాహనుడు పట్టాభిషేకం చేసుకుంది, శాలివాహన శకం మొదలైంది ఉగాది రోజే. ఉగాది రోజున మనం ఏం చేస్తాము అంటే ఇల్లు శుభ్రం చేసుకుని నువ్వుల నూనెను తలకు రాసుకొని తలంటు పోసుకుంటాం. నూతన వస్త్రాలు





దారిస్తాము. గుమ్మాలకు మామిడి తోరణాలు కడతాము. ఇష్ట దైవాన్ని ప్రార్థించాలి. ఈ ఆచారాల వెనుక ఉన్న అంతర్యాలు ఏమిటో చూడండి పర్వదినాల్లో తైలంలో లక్ష్మీదేవి, నీటిలో గంగాదేవి నివాసం ఉంటారు. అందుకని పండగ రోజు తలకి నూనె రాసుకుని తలస్నానం చేస్తే లక్ష్మి, గంగా మాతల అనుగ్రహం సమృద్ధిగా లభిస్తుంది. ఇక ఉగాది భావాన్ని తెలిపేది ఉగాది పచ్చడి. జీవితంలో జరిగే వివిధ అనుభవాలకు ప్రతీక. జీవితం అన్ని అనుభవాలు కలిగినదైతేనే అర్థవంతం అని చెప్పే భావం ఇమిడి ఉంది. పచ్చడిలో ఉండే ఒక్కో పదార్థం ఒక్కో అనుభవానికి ప్రతీక. బెల్లం తీపి, ఆనందానికి సంకేతం. ఉప్పు జీవితంలో ఉత్సాహం, రుచికి సంకేతం. వేప పువ్వు చేదు, బాధ కలిగించే అనుభవాలకి సంకేతం. చింతపండు పులుపు, నేర్పుగా వ్యవహరించవలసిన పరిస్థితులు. పచ్చిమామిడి ముక్కలు వగరు కొత్త సవాళ్లు. కారం సహనం కోల్పోయేటట్టు చేసే పరిస్థితులు. ఇలా ఇది వైద్య పరంగా వ్యాధి నిరోధక శక్తిని ఇస్తుంది. ఇక పోతే ఉగాది పచ్చడి తినేటప్పుడు పటించవలసిన మంత్రం కూడా ఉంది. "త్యామష్ట శోక నరాభిష్ఠ/ మధుమాస సముద్వని భూమి/ శోక సంతప్తాం మామ/ సోకతదా గురు/". ఈ శ్లోకాన్ని చదువుతూ ఉగాది పచ్చడిని తినాలని పెద్దలు చెబుతారు. మధు మాసంలో వచ్చే సోక బాధలను మన దగ్గరకు రాకుండా చేయడానికి, బాధలు లేకుండా చూడాలని దేవుని కోరడమే ఈ శ్లోకం అర్థం. ఈరోజు పంచాంగ శ్రవణం కూడా ముఖ్యం. ఇది వేద కాలం నుంచి ఆనవాయితీగా వస్తున్న ఆచారం. మనకు 15 తిథులు, ఏడు వారాలు, 25 నక్షత్రాలు, 27 యోగాలు, 11 కరణాలు ఉన్నాయి. వీటన్నింటి గురించి పంచాంగం వివరిస్తుంది. వీటితోపాటు నవగ్రహాల సంచారం, వివాహాది శుభకార్యాల ముహూర్తాలు, ధరలు, వర్షాలు, వాణిజ్యం... ఇలా ప్రజలకు అవసరమైన వాటికి అధిపతి ఎవరు, అందువల్ల కలిగే లాభనష్టాలు ఏమిటి అన్న విషయాలతో పాటు దేశం స్థితిగతుల్ని కూడా పంచాంగంలో ప్రస్తావిస్తారు. ఇలా ఈ ఐదు అంశాలను ప్రతినిత్యం అనుభవిస్తూ ఏ పని చేసినా మంచిగా చేయాలి, మంచి ఫలితాలను సాధించాలి, అందరికీ మంచిని పంచాలి ఇదే పండుగలోని పరమార్థం. ఇక ప్రకృతి పరంగా చూస్తే మోడువారిన చెట్లు చిగురిస్తూ పూల పరిమళాలతో గుభాళిస్తూ పుడమి తల్లిని పులకింపజేసే వసంత ఋతువు కూడా చైత్ర శుద్ధ పాడ్యము నుంచే మొదలవుతుంది. అలాగే ఉగాదితో వేసవికాలం మొదలవుతుంది కాబట్టి వేసవిలో సూర్యుడి నుంచి వెలువడే అధిక ఉష్ణోగ్రత వేడిని తట్టుకోవడానికి పానకం లాంటి ద్రవపదార్థాల అవసరాన్ని ఇది గుర్తు చేస్తుంది. పెసరపప్పు ఇది శరీరానికి చల్లదనాన్ని ఇచ్చి వేసవి తాపం నుండి ఉపశమ నం కలిగిస్తుంది. ఇంతటి విశిష్ట కలిగిన ఈ "విశ్వావసు" ఉగాది నామ సంవత్సరం సర్వ జనులకు ఆయురారోగ్యాలు, ఆహ్లాదాలు, ఆనందాన్ని కలిగించి సంపదలు, సుఖమయ జీవనాన్ని అందించి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే శక్తి గలదిగా ఉండాలని కోరుకుంటూ.. మిత్రులందరికీ శ్రీ విశ్వావసు నామ ఉగాది పర్వదిన శుభాకాంక్షలు, జేజేలు, వందనాలు.

**- పింగళి భాగ్యలక్ష్మి**

# ఇంటికి 'పండగ' శోభ !

**పండగంటేనే పచ్చపచ్చని తోరణాలు-రంగురంగుల పూలతో అలం కరించిన గుమ్మలు.. రంగవల్లికలతో తీర్చిదిద్దన ముంగిళ్లు.. ఇలా ప్రతి ఇల్లూ ఓ సరికొత్త కళను సంతరించు కుంటుంది. అలాంటి కొత్త** సంవత్సరాది ఉగాది అంటే ఇంటి అలంకరణలో మరింత శ్రద్ధ వహిస్తుంటాం. అప్పుడు పండగ శోభ రెట్టింపవుతుంది. ఈ సంతోషం ఏడాదంతా మనతోనే ఉంటుంది. మరి శ్రీ విశ్వావసు సంవత్సర ఉగాదికి ఇంటిని ఎలా ముస్తాబు చేసుకోవాలో చూద్దాం.

**పచ్చటి తోరణాలు-ముచ్చటైన ముగ్గులు!..** పండగైనా, శుభకార్యమైనా, ఉదయాన్నే ఇంటి ముంగిట్లో ముచ్చటైన ముగ్గుల్ని తీర్చిదిద్దడం మన సంప్రదాయం, అలాగే ఉగాది రోజునా ఇంటి ముంగిట్లో రంగులు, పూలతో ముగ్గులు తీర్చిదిద్దితే ఇంటికి సంగం పండగ కళ వచ్చేసినట్టే, ఇక ముగ్గు త్వరగా వేయడానికి మీలుగా ప్రస్తుతం వివిధ డిజైన్లలో రూపొందించిన రంగోలీ స్టెన్సిల్స్ మార్కెట్లో దొరుకుతున్నాయి. ఇక పండగ రోజున ఉదయాన్నే లేచి, తలస్నానంచేసి, కొత్త బట్టలు ధరించి.. ఇంటి గుమ్మాలకు పచ్చటి మామిడాకు తోరణాలు కట్టాలి. తద్వారా ఈ పచ్చటి



ఆకుల్లాగే మన సంసారం ఎప్పుడూ పచ్చగా, సుఖసంతోషాలతో, ఆయురారోగానయలతో, ధనధాన్యాలతో తులతూగు తుందని చాలామంది నమ్మకం! ఇక మామిడాకులతో పాటు పూల దండల్ని కూడా గుమ్మాలకు వేలాడదీయచ్చు. ఇక రాత్రి పూట పండగ శోభ ఉట్టపడేలా ఫ్లోరసెంట్ లైట్లతో ఇంటి ముంగిలిని అలంకరించచ్చు.

**.పూజకి ముస్తాబు ఇలా..** ప్రతి పండక్కి పూజగదికి చేసే అలంకరణే ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంటుంది. ఉగాది రోజున కూడా దీన్ని కొనసాగిస్తుంటాం. ఉదయాన్నే చక్కగా తల స్నానం చేసిన తర్వాత పూజ గదిని శుభ్రం చేసి ముగ్గులు వేయాలి. ఆపై దేవుడి విగ్రహాలను శుభ్రం చేసి.. పసుపు, కుంకుమ, పూలతో అలంకరించాలి. అనంతరం గది గుమ్మానికి పచ్చటి మామిడాకులు కట్టి, పూలదండలతో అలంకరించాలి.ఇందులోనూ కాస్త వైవిధ్యం కోరుకునే వారు పూలు, మామిడాకులు కలిపి సరికొత్తగా లభిస్తున్న తోరణాలను ఇంటి గుమ్మానికి, పూజ గది గుమ్మానికి వేలాడదీస్తే పండగ శోభ ఉట్టిపడుతుంది. రాత్రిపూట శోభాయమానంగా కనిపించడానికి, చిన్న చిన్నఫ్లోరసెంట్ బల్బులను కూడా మందిరానికి అమర్చవచ్చు. అలాగే గుమ్మాలకు టెర్రాకోటాతో రూపొందించిన డోర్ హ్యాంగింగ్స్‌ని కూడ వేలాడదీయచ్చు. ఇక సాధారణంగా పూజగదిలో రోజూ ఇత్తడి సామగ్రిని ఉపయోగించడం మనకు అలవాటు! అయితే ఈ పండగ రోజున మీకు వీలుంటే వీటికి బదులుగా వెండి, రాగి వంటి వస్తువుల్ని వాడచ్చు. ఇక పూజ పూర్తయ్యాక నైవేద్యాల కోసం రాగి, చెక్కతో తయారుచేసిన ప్లేట్స్/ బౌల్స్ వంటివి ఎంచుకుంటే వింటేజ్ లుక్‌నీ తీసుకురావచ్చు.

**పూలతో కొత్త లుక్కు....** అలంకరణతో పాటు ఆహ్లాదం కోసం ఇప్పుడు చాలామంది ఇండోర్ ప్లాంట్స్‌ని పెంచుకోవడం కావనైపోయింది. అలాగే కొంతమంది బయటదొరికే ఫలవర్‌వాజుల్నీ ఇంట్లో అలంకరించుకుంటారు. అయితే ఈ పండగ సందర్భంగా వీటవిలో ఉండే ప్లాస్టిక్ పూలును తొలగించి.. చామంతి, బంతి.. వంటి నిజమైన పూలను అమర్చుకోవచ్చు. అంతేకాదు బయట దొరికే బ్లష్ ఫ్లవర్స్‌నీ మధ్యమధ్యలో చేర్చుకుంటే మరింత ఆకర్షణీయంగా ఉంటుంది. ఇక ఇంటి ముంగిట ఏర్పాటు చేసే పాత్రలోనూ నీళ్ల మార్చి రంగురంగుల పూలతో అలంకరిస్తే ఇంటికొచ్చే అతిథులకు స్వాగతం పలికినట్లుగా ఉంటుంది. ❐



## మన ఉగాది ముచ్చట్లు

ఉగాది ఆగమనం తెలుగోళ్లకు సంతోషం
తెలుగువారి తొలిపండుగ తెలుగుజాతి పెద్దవేడుక
చైత్రమాసం ఆరంభం వసంతకాలం ప్రారంభం
ఋతువు మార్పు కొత్త సంవత్సరం మొదలు
మల్లెల గుబాళింపులు కోకిలల కుహూకుహూలు
పంచాగ శ్రవణాలు, షడ్రుచుల ఆరగింపులు
కవితల సమ్మేళనాలు కవులకు సన్మానాలు
శుభాకాంక్షలు చెప్పటాలు, కలసి యుగాదిసంబరాలు
కొత్తబట్టల దరించటం
గడపలకు తోరనాలుకట్టటం
కొత్తకోడళ్ళు కోడరికానికిరావటం
సలిబిండిపందేరాలు ఉగాది సంప్రదాయం
గుళ్లల్లో పూజలు దేవుళ్ల ఊరేగింపులు
భాజాభజంత్రీలు భజనలు
కోలాటకోలాహలాలు మధుమాసమాదుర్యాలు
విశ్వావసు ఉగాదికి ఆహ్వానం పలుకుదాం
నూతన సంవత్సరాన్ని ఆనందంగా గడుపుకుందాం

**- గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్**

## ఉగాది ఉషోదయం

తెలుగుదనం నిండుగా వెలుగొందిన
తెలుగువారి తొలి పండగ ఉగాది
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం
కొత్త ఆశలకు కొంగ్రొత్త కాంక్షలకు
మధుర ఊహలకు
సుమధుర భావాలకు
తీయని అనుభవాలకు నాంది
నవ జీవనానికి పునాది
ఆ శుభ మూహూర్తమే ఉగాది
వసంతాన్ని ఆహ్వానిస్తూ
మామిడి నవ్వుతోంది
కొత్త చిగుళ్ళతో కోయిల పాడుతోంది
కమ్మని రాగాలతో
షడుచుల కమ్మదనం
కష్ట జీవులకు శుభదినం
శ్రావ్యమైన పంచాంగ శ్రవణం
ఉగాది పండుగ చిహ్నాలు
ఉగాది ఉషోదయం
తెలుగునాట శుభోదయం

**- కాయల నాగేంద్ర**

# మొటిమల్ని తగ్గించే 'కలబంద' ప్యాక్

**చర్మానికి చల్లనాన్ని అందించడమే కాదు.. ముఖంపై** ఏర్పడిన మొటిమలు, మచ్చలను తగ్గించడంలోనూ కలబందను మించిన ఔషధం మరొకటి లేదని చెప్పచ్చు. అందుకే దీన్ని వివిధ రకాల సౌందర్య ఉత్పత్తుల తయారీలో ఉపయోగిస్తారు. ఈ కలబందతో పాటు ఇంట్లో లభించే కొన్ని పదార్థాలను కలిపి ఫేస్‌ప్యాక్ ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం..

**కావాల్సినవి:** కలబంద గుజ్జు -మూడు టేబుల్ స్పూన్లు పసుపు- రెండు టేబుల్స్పూన్లు, 'రోజ్ వాటర్- రెండు టేబుల్ స్పూన్ శనగపిండి - టేబుల్ స్పూన్



**ప్యాక్ తయారీ:** కలబంద గుజ్జు, పసుపు, రోజ్ వాటర్,.. ఈ మూడింటినీ గ్రైండర్లో వేసి మిక్సీ పట్టుకోవాలి. ఆపై ఇందులో శెనగపిండి వేసి మరోసారి మిక్సీ పట్టుకోవాలి. అవసరమైతే ఇందులో ఇంకాస్త రోజా వాటర్ లేదంటే శినగపిండి వేసుకొని పేస్ట్ చేసుకోవాలి. 20 నిమిషాల్లో ఉంచి.. ఆపై గోరువెచ్చటి నీళ్లతో శుభ్రం చేసుకోవాలి.

ఇలా చేయడం వల్ల మొటిమల సమస్యను ఇట్టే తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు. ❐

# పండగ పని తేలికిక !

పండగ వస్తుం దంటే గవ్వలు చేయాలి. అరిసెలు వండాలి. కజ్జికాయలు చేయాలి కదా!



పూర్వ అంటే పెద్ద కుటుంబాలు, తలోచేయి వస్తే చకచకా వంటలు అయిపోయేవి. మరిప్పుడు అన్నీ చిన్న కుటుంబాలు కదా! అందుకే ఆన్‌లైన్‌లో అవసరమైన పరికరాలు తీసుకోండి. చకచకా వంటకాలు కానిచ్చేయండి.

అదిరసం ప్రెస్సర్: అదిరసాలు అంటే అరిసెలు. వీటిని నూనెలో వేయించిన తర్వాత దానిలో నూనెంతా పోయేలా బలంగా ఒత్తాలి కదా! మామూలుగా అయితే రెండు చిల్లుల గరిటెల మధ్యలో ఉంచి ఒత్తుడి. నూనెంతా బయటకు పోయేలా. అలా చేసేటప్పుడు నూనె మీదికి చిందినా చిందొచ్చు. అలా జరగకుండా ఉండాలంటే.. ఈ ప్రెస్సర్ మధ్యలో ఉంచి పైనున్న పిడితో ఒత్తితే చిల్లుల నుంచి నూనెంతా బయటకు పోతుంది. పిల్లలు ఇష్టపడే గవ్వలు, కజ్జికాయలు చేయడానికి చెక్కలు, కజ్జికాయ మేకర్లు, గులాబీ గుత్తులు కూడా ఎక్కువ వెతకాల్సిన అవసరం లేకుండా ఆన్‌లైన్‌లో దొరుకుతున్నాయి. ❐



# తెలుసుకుందాం.

♦ ప్రపంచంలో అత్యధిక మహిళా అక్షరాస్యత రేటు ఉన్న దేశం తైవాన్ ఆట. అత్యధిక విద్యా వంతులైన మహిళలు ఉన్నది ఐర్లాండ్ లోనట. ♦ సైన్స్ విభాగంలో భార తీయ మహిళలు ఊహించని శిఖరాలను అధిరోహించారు. తింగ వివక్ష పరిమిత అవకాశాలు.. వీటి మధ్యనే తమ కలల్ని నిజం చేసుకుం టున్నారు. ❐




# టెన్నిస్ మాస్టర్స్ టోర్నీలో సెమీస్‌కు జోకోవిచ్

**న్యూఢిల్లీ:** సెర్బియా టెన్నిస్ స్టార్ నొవాక్ జోకోవిచ్ సెమీస్‌కు చేరాడు. ఇదే సమయంలో అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. మయామి ఓపెన్ ఏటీపీ-1000 మాస్టర్స్ టోర్నీలో సెమీస్‌కు చేరిన పెద్ద యస్కుడిగా జోకోవిచ్ నిలిచాడు. గతంలో ఈ రికార్డు స్విట్జర్లాండ్‌కు చెందిన రోజర్ ఫెదరర్ పేరిట ఉంది. 37 ఏళ్ల జోకోవిచ్ ఫ్లోరిడాలో జరిగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో 6-3, 7-6 (7/4)తో అమెరికాకు చెందిన సెబాస్టియన్ కొర్డాపై విజయం సాధించాడు. 1 గంట 24 నిమిషాల పాటు సాగిన ఈ పోరులో నాలుగో సీడ్ జోకోవిచ్ 11 ఏఎస్‌లు కొట్టగా, కోర్డా ఏడు ఏస్‌లకు పరిమితమయ్యాడు. సెర్బియా వీరుడు రెండు బ్రేక్ పాయింట్లు కాచుకోవడంతో పాటు, ఒక దశలో వరుసగా 12 పాయింట్లు సాధించి ఆధిక్యం కనబర్చాడు. ఇప్పటికే ఆరుసార్లు మయామి ఓపెన్ టైటిల్ చేజిక్కించుకున్న జోకోవిచ్ ఏడోసారి ఛాంపియన్‌గా నిలిచేందుకు రెండడుగుల దూరంలో ఉన్నాడు. సీజన్ ఆరంభ గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఆస్ట్రేలియా ఓపెన్ మధ్యలో గాయం కారణంగా తప్పుకున్న జోకోవిచ్ ఇటీవలే ఇండియన్ వెల్స్ టోర్నీ తొలి రౌండ్‌లో పరాజయం పాలయ్యాడు. గ్రాండ్‌స్లామ్ చాంపియన్ పీటర్ కొర్డా కుమారుడైన సెబాస్టియన్ కోర్డా రెండో సెట్ ఆరంభంలో 4-1తో ఆధిక్యంలో నిలిచినా, దాన్ని చివరి వరకూ కొనసాగించ లేకపోయాడు. మరోవైపు మహిళల సింగిల్స్‌లో ప్రపంచ నంబర్ వన్, బెనారస్‌కు చెందిన సబలెంక 6-2, 6-2తో ఇటలీకి చెందిన జాస్మిన్ పావోలినిపై గెలుపొందింది. తద్వారా తొలిసారి మయామి ఓపెన్ ఫైనల్లో అడుగుపెట్టింది.



### ఇండియన్ అథ్లెటిక్స్ గ్రాండ్ ప్రీలో..

# గుర్విందర్‌కు పసిడి పతకం

న్యూఢిల్లీ: పంజాబ్ అథ్లెట్, 24 ఏళ్ల స్ప్రింటర్ గురిందర్వీర్ 100 మీటర్ల రేసులో కొత్త జాతీయ రికార్డును నెలకొల్పాడు. అంతే కాకుండా పసిడి పతకంతో మెరిశాడు. బెంగళూరులో జరిగిన ఇండియన్ గ్రాండ్ ప్రిక్స్ 1లో అతను నేషనల్ రికార్డు సాధించాడు. 100 మీటర్ల రేసును 10.20 సెకన్లలో పూర్తి చేసి పసిడి పతకంతో మెరిశాడు. 2023 అక్టోబర్లో మణికంఠ హోబ్లీధర్ నెలకొల్పిన 10.23 సెకన్ల నేషనల్ రికార్డును గురిందర్వీర్ సింగ్ బద్దలుకొట్టాడు. ఈ ప్రదర్శన కంటే ముందు అతనికి 2021లో 10.27 సెకన్లు పర్సనల్ బెస్టా ఉండేది. తాజా ఈవెంట్ ఫైనల్లో గురిందర్వీర్, హోబ్లీదర్ స్వర్ణ పతకం కోసం పోటీపడ్డారు. గురిందర్వీర్ 10.20 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకుని కొత్త జాతీయ రికార్డు సృష్టించడంతోపాటు స్వర్ణ పతకం సాధించాడు. హోబ్లీదర్ 10.22 సెకన్లతో రెండో స్థానంలో నిలువగా, ఆమ్లాన్ బోర్గోహైన్ 10.43 సెకన్లతో మూడో స్థానంలో నిలిచాడు. గురిందర్వీర్ సింగ్ 2021, 2024 నేషనల్ ఇంటర్ స్టేట్ చాంపియన్‌షిప్‌తో పాటు, 2024 ఫెడరేషన్ కప్‌లో గోల్డ్ మెడల్ సాధించాడు.



### రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో..

# మనీషాకు స్వర్ణం

### అంతిమ్‌కు కాంస్యం

**న్యూఢిల్లీ:** ఆసియా సీనియర్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్ మహిళల ఫ్రీస్టయిల్ విభాగంలో భారత్ రెజ్లర్ మనీషా భన్వల్ పసిడి పతకాన్ని కైవసం చేసుకుంది. అలాగే యువ రెజ్లర్ అంతిమ్ పంఘాల్ కాంస్యాన్ని సాధించిది. జోర్డాన్‌లో హోరాహోరీగా సాగిన మహిళల 62 కేజీల విభాగం ఫైనల్లో మనీషా 8-7 పాయింట్ల తేడాతో కొరియాకు చెందిన ఓక్ జే కిమ్‌పై విజయం సాధించింది. ఒక దశలో 2-7తో వెనుకంజలో నిలిచిన మనీషా చివరి నిముషంలో అసమాన పోరాటంతో వరుసగా 6 పాయింట్లు సాధించి బంగారు పతకాన్ని చేజిక్కించుకుంది. ఆసియా చాంపియన్‌షిప్‌లో 3 కాంస్యలు గెలిచిన మనీషాకు ఇదే తొలి స్వర్ణం కాగా, సెమీ ఫైనల్లో 5-1తో బిలిమ్‌బెక్ కైజీపై విజయం సాధించింది. అంతకు ముందు కజకిస్తాన్‌కు చెందిన టైనిస్ దుబెక్, కొరియాకు చెందిన హన్‌బిట్ లీ పై ఏకపక్ష విజయాలతో మనీషా సెమీస్‌కు దూసుకెళ్లింది. కాగా 2021 ఆసియా చాంపియన్‌షిప్ తర్వాత ఈ పోటీల్లో భారత్‌కు ఇదే తొలి పసిడి పతకం కావడం విశేషం. ఆ పోటీల్లో భారత్ తరపున వినేశ్ ఫోగాట్, సరితా మోర్ భారత్ తరపున సర్వర్ణాలు గెలిచారు. ఈ ఆసియా చాంపియన్‌షిప్‌లో యువ రెజ్లర్ అంతిమ్ పంఘాల్ మహిళల 53 కేజీల విభాగంలో కాంస్యం కైవసం చేసుకుంది. సెమీ ఫైనల్లో జపాన్‌కు చెందిన మోయో కియోకా చేతిలో ఓడిన అంతిమ్ కాస్య పతక పోరులో సత్తా చాటింది. 57 కేజీల విభాగంలో నేహ శర్మ, 65 కేజీ విభాగంలో మోనిక, 72 కేజీల విభాగంలో జ్యోతి వెరివాల్ మెడల్ రౌండ్స్‌కు అర్హత సాధించలేకపోయారు. ఈ టోర్నీలో భారత్ 1 స్వర్ణం, 1 రజతం, 6 కాంస్యాలతో మొత్తం 8 పతకాలు సాధించగా, పురుషుల ఫ్రీస్టయిల్ పోటీలు ఈ నెల 30వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి.

# టాప్ ప్లేస్‌లో ఆర్సీబి

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 సీజన్ రెండో వారంలో అడుగుపెట్టింది. ఈ సీజన్‌లో అన్ని జట్లలో మార్పులు జరగడంతో మ్యాచ్‌లు కూడా చాలా ఆసక్తికరంగా సాగుతున్నాయి. తొలి మ్యాచ్‌లో గెలిచిన జట్లు రెండో మ్యాచ్‌లో ఓడిపోతుండగా, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు మాత్రం వరుస విజయాలతో దూసుకుపోతోంది. రాజస్థాన్ రాయల్స్ జట్టు ఆడిన రెండు మ్యాచ్‌లలోనూ ఓడిపోయి పాయింట్ల పట్టికలో లాస్ట్ ప్లేస్‌లో కొనసాగుతోంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు వరుస విజయాలతో పాయింట్ల పట్టికలో దూసుకుపోతోంది. ఆర్సీబీ జట్టు ఆడిన రెండు మ్యాచ్‌లలోనూ విజయం సాధించింది. కోల్‌కతాతో జరిగిన ఆరంభ మ్యాచ్‌లో ఆర్సీబీ గెలుపొందగా,

### సన్‌రైజర్స్ హైదరాబాద్ ఐదో స్థానం

### ఏడో స్థానంలో సీఎస్కే

చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో మెమరబుల్ విక్టరీ అందుకుంది. ఆడిన రెండు మ్యాచ్‌లలోనూ విజయం సాధించి 2.26 నెట్ రన్‌రేట్ నాలుగు పాయింట్లతో టాప్ ప్లేస్‌లో ఉంది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై గ్రాండ్ విక్టరీ అందుకున్న లక్నో సూపర్ జెయింట్స్ జట్టు రెండో స్థానంలో ఉంది. రెండు మ్యాచ్‌లు ఆడిన లక్నో 0.93 రన్‌రేట్‌తో ఒక మ్యాచ్‌లో ఓడి, మరో మ్యాచ్‌లో గెలిచింది. శ్రేయాస్ అయ్యర్ సారథ్యంలోని పంజాబ్ కింగ్స్ ఆడిన ఒక్క మ్యాచ్‌లో గెలిచి 0.550 రన్‌రేట్‌తో మూడో స్థానంలో ఉంది. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు కూడా ఒక మ్యాచ్ ఆడి అందులో గెలిచింది. 0.371 రన్‌రేట్‌తో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు రెండు మ్యాచ్‌లు ఆడి ఒక మ్యాచ్‌లో ఓడింది. దాంతో 0.128 పాయింట్లతో ఐదో స్థానానికి పడిపోయింది. కోల్‌కతా నైట్ రైడర్స్ రాజస్థాన్ రాయల్స్‌పై విజయంతో ఆరో స్థానానికి వచ్చింది. ఆర్సీబీపై ఘోర పరాజయం పాలయిన చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఏడో స్థానానికి పడిపోయింది. 1.013 పాయింట్లతో కోల్‌కతా తర్వాత స్థానంలో ఉంది. ముంబయి ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్ జట్లు ఆడిన తొలి మ్యాచ్‌లలో ఓడి ఎనిమిది, తొమ్మిది స్థానాల్లో ఉన్నాయి. ప్రతి ఏడాది పాయింట్ల పట్టికలో టాప్‌లో కనిపించే రాజస్థాన్ రాయల్స్ మాత్రం ఈ సీజన్‌లో అట్టడుగున పడి ఉంది. ఆడిన రెండు మ్యాచ్‌లలోనూ ఓడిపోయి ఆర్ ఆర్ పదో స్థానంలో ఉంది. తొలి మ్యాచ్‌లో సన్‌రైజర్స్‌పై, రెండో మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌పై రాజస్థాన్ రాయల్స్ జట్టు ఓటమిపాలయింది.



# వన్డేల్లోనూ పాక్ ఘోర ఓటమి

### 73 రన్స్ తేడాతో న్యూజిలాండ్ తొలి విజయం

**న్యూఢిల్లీ:** ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను కోల్పోయిన పాకిస్తాన్, తాజాగా వన్డేల్లోనూ అదే పరాజయాన్ని ప్రారంభించింది. పరిమితి ఓవర్ల సిరీస్‌ల కోసం న్యూజిలాండ్‌లో పర్యటిస్తున్న పాకిస్థాన్ జుట్టు వరుస పరాజయాలతో దూరుకుపోతోంది. ఈ పర్యటనలో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌న 1-4 తేడాతో కోల్పోయిన పాకిస్థాన్ తదుపరి ప్రారంభమైన వన్డే సిరీస్‌లోని తొలి మ్యాచ్‌ను కూడా ఘోర పరాజయంతో ప్రారంభించింది. న్యూజిలాండ్‌లోని నేపియర్ వేదికగా శనివారం జరిగిన వన్డే తొలి మ్యాచ్‌లో పాకిస్థాన్ 73 పరుగుల తేడాతో ఓటమిని మూటుగట్టుకుంది. టాస్ గెలిచి తొలుత బౌలింగ్ చేసిన ఆ జట్టు ప్రత్యర్థిని భారీ స్కోర్ చేయనిచ్చింది. టీ20లో రాణించిన హారిస్ రౌఫ్ (10-1-38-2) ఒక్కడే ఈ మ్యాచ్‌లోనూ రాణించాడు. ఇర్ఫాన్ ఖాన్ (5-0-51-3), అకీఫ్ జావెద్ (10-1-55-2), నసీం షా (10-1-60-1), మొహమ్మద్ అలీ (10-0-53-1) వికెట్లు తీసినా ధారళంగా పరుగులు సమర్పించుకున్నారు. ఫలితంగా న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లు నష్టానికి 344 పరుగులు చేసింది. న్యూజిలాండ్ బ్యాటర్లలో మార్క్ ఛాప్‌మన్ (111 బంతుల్లో 132, 13 ఫోర్లు, 6 సిక్సర్లు) శతకొట్టాడు. డారిల్ మిచెల్ (84 బంతుల్లో 76, 4 ఫోర్లు, 4 సిక్సర్లు) అర్ధ సెంచరీతో విరుచుకుపడ్డారు. కెరీర్‌లో తొలి మ్యాచ్ ఆడుతున్న ముహమ్మద్ అబ్బాస్ దుమ్ము రేపాడు. అతడు 26 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 52 పరుగులు చేశాడు. ఇక 50 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉండిన న్యూజిలాండ్‌ను చాప్‌మన్, మిచెల్ ఆదుకుని నాలుగో వికెట్‌కు 199 పరుగులు జోడించి భారీ స్కోర్ చేయడానికి దోహదపడ్డారు. అనంతరం భారీ లక్ష్య ఛేదనలో పాకిస్థాన్‌కు శుభారంభం లభించింది. ఓపెనర్లు అబ్దుల్లా షఫీక్ (36), ఉస్మాన్ ఖాన్ (39) తొలి వికెట్‌కు 83 పరుగులు జోడించారు. అయితే వీరిద్దరూ 5 పరుగుల వ్యవధిలో ఔటయ్యారు. తర్వాత బాబర్ అజమ్ (76), మొహమ్మద్ రిజ్వాన్ (30), సల్మాన్ అఘా (58) సాయంతో ఇన్నింగ్స్‌ను నిర్మించాడు. బాబర్ 249 పరుగుల స్కోర్ వద్ద నాలుగో వికెట్‌గా వెనుదిరిగాడు. తదుపరి పాక్ ఇన్నింగ్స్ పేకమేడలా కుప్పకూలింది. 22 పరుగుల వ్యవధిలో మిగిలిన 6 వికెట్లు కోల్పోయి ఘోర పరాజయాన్ని చవిచూసింది. బాబర్ ఔట్ కావడంతో పాక్ ఇన్నింగ్స్ ఒక్కసారిగా పతనమ ఐంది. పాక్ చివరి వరుస ఆటగాళ్లుఓ ముగ్గరు ఒక్క పరుగు చేయగా, ఇద్దరు డకౌట్లయ్యారు. చివర్లో నాథన్ స్మిత్ (8-1-0-60-4) చెలరేగి పాక్ ఇన్నింగ్స్‌ను దెబ్బతీశాడు. ఈ సిరీస్‌లో రెండో వన్డే ఏప్రిల్ 2న హ్యామిల్టన్‌లో జరగనుంది.

# గోల్డ్ బాండ్స్ ఉన్న వారికి ఆర్‌బిఐ అలర్ట్..

**న్యూఢిల్లీ, మార్చి 29:** సాధారణంగా భారతదేశంలో బంగారాన్ని ఆభరణాలు కిందే ఎక్కువ మంది కొంటూ ఉంటారు. అందువల్ల దేశంలో బంగారం దిగుమతులు భారీగా పెరిగాయి. బంగారం దిగుమతులను కంట్రోల్ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం గోల్డ్ బాండ్స్ జారీ మొదలుపెట్టింది. ముఖ్యంగా పెట్టుబడిలా బంగారం కొనుగోలు చేసే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండడంతో పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ గోల్డ్ బాండ్స్‌ను కొనుగోలు చేశారు. అయితే ఎస్‌జీబీలో పెట్టుబడి పెట్టి, దానిని ముందస్తుగా రీడీమ్ చేసుకోవాలని ప్లాన్ చేసే ఆర్‌బీఐ గుడ్ న్యూస్ చెప్పింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏప్రిల్ 2025 కోసం ఎస్‌జీబీ ప్రీ మెచ్యూర్ తేదీలను ప్రకటించింది. ఈ ప్రకటన ద్వారా మూడు ఎస్‌జీబీ సిరీస్‌ల మెచ్యూరిటీ కంటేముందే ఉపసంహరించుకునేందుకు అవకాశం ఇచ్చారు. ఆర్‌బీఐ తెలిపిన వివరాల ప్రకారం మూడు సిరీస్‌ల ఎస్‌జీబీ బాండ్రలను ఏప్రిల్ 2025 నాటికి ముందస్తుగా రీడీమ్ చేసుకోవచ్చు. ఎస్‌జీబీ 2017-18 సిరీస్ వి బాండ్లు



అంటే అక్టోబర్ 16, 2017న జారీ చేశారు. ఈ బాండ్లను ఏప్రిల్ 16, 2025న విత్‌డ్రా చేసుకోవచ్చు. ఎస్‌జీబీ 2017-18 సిరీస్ బాండ్లను అక్టోబర్ 23, 2017న జారీ చేశారు. ఈ బాండ్లను ఏప్రిల్ 23, 2025న ప్రీ మెచ్యూర్ స్కీమ్‌లో భాగంగా విత్‌డ్రా చేసుకోవచ్చు. ఎస్‌జీబీ 2017-18 సిరీస్ వి బాండ్లను ఇది అక్టోబర్ 30, 2017న జారీ చేశారు. వీటిని ఏప్రిల్ 30, 2025న ఉపసంహరించుకోవచ్చు. ప్రీ మెచ్యూర్ ధర నిర్ణయం ఇలా ఎస్‌జీబీ పథకం కింద ఇండియా బులియన్ అండ్ జ్యూయెలర్స్ అసోసియేషన్ లిమిటెడ్ ప్రచురించిన గత మూడు ట్రేడింగ్ రోజుల లో 999స్వచ్ఛత కలిగినబంగారం సగటుధర ఆధారంగా బంగారు బాండ్ల ప్రీ మెచ్యూర్ ధర నిర్ణహిస్తారు. ఈ ఎస్‌జీబీ పథకాన్ని 2015-16 కేంద్రబడ్జెట్‌లో ప్రకటించారు. చివరిఎస్‌జీబీ బాండ్లను ఫిబ్రవరి 2024లో జారీ చేశారు. ఈ పథకం కింద, పెట్టుబడి దారులు పెరుగుతున్న బంగారం ధరల ప్రయోజనాన్ని పొందడంతో పాటు ఏటా 2.5 శాతం వడ్డీని కూడా పొంద వచ్చు.

# 'ఎక్స్'ను విక్రయించిన ఎలాన్ మస్క్

**వాషింగ్టన్, మార్చి 29:** బిలియనీర్ ఎలాన్ మస్క్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రముఖ సామాజిక మాధ్యమం 'ఎక్స్'ను విక్రయించినట్లు ప్రకటించారు. అయితే అది బయటి వ్యక్తులకు కాదు, మస్క్ నేతృత్వంలోని కృత్రిమ మేధ అంకుర సంస్థ 'ఎక్స్‌ఎఐ'కే విక్రయించారు. ఈ మేరకు మస్క్ 'ఎక్స్'లో పోస్టు చేశారు. 33 బిలియన్ డాలర్లకు ఎక్స్‌ను అమ్మివేసినట్లు మస్క్ ప్రకటించారు.



'ఎక్స్‌ఎఐ' పేరుతో అంకుర సంస్థను ప్రారంభించారు. ఎక్స్‌ఎఐ, ఎక్స్ భవిష్యత్‌లు ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. డేటా మోడల్స్‌ను అనుసంధానం చేయడం ద్వారా మరిన్ని ఉత్తమ ఫలితాలురాబట్టేందుకు ముందడుగు వేస్తున్నాం. ఎక్స్‌ఎఐ అధునా తన సామర్థ్యం ఎక్స్ పరిధిని మరింత పెంచుతుంది అని మస్క్ పేర్కొన్నారు. ఈ రెండు సంస్థల కల యిక కోట్లాది మంది ప్రజలకు అత్యద్భుత అనుభూతిని అందిస్తుందని మస్క్ అన్నారు. తాజాగా ఎక్స్‌ఎఐ విలువను 80 బిలియన్ డాలర్లుగా నిర్ధరించారు. ఎక్స్‌ఎఐ అధునాత ఎఐ సామర్థ్యాన్ని, ఎక్స్‌కు అనుసంధానించడం ద్వారా ఉత్తమ ఫలితాలు రాబట్టవచ్చని మస్క్ తన పోస్టులో పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు సలహాదారుగా వ్యవహరిస్తున్న మస్క్, టెస్లా, స్పేస్‌ఎక్స్ సిఇఒగానూ కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 2022లో 'ట్విటర్'ను మస్క్ 44 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేశారు. అనంతరం దాని పేరును 'ఎక్స్'గా మార్చేశారు. ఎక్స్‌ను సంతం చేసుకున్న తర్వాత సిబ్బందిని తొలగించడం, ద్వేశపూరిత ప్రసంగాలు అప్పట్లో ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. చాట్‌జిపిటికి పోటీగా గతేడాది మస్క్

# ఇంధన రంగంలో పెరుగుతున్న నియామకాలు!

**న్యూఢిల్లీ, మార్చి 29:** జాబ్ మార్కెట్లో పునరుత్పాదక ఇంధన రంగం హవా కొనసాగుతూనే ఉంది. 2025 ఏడాదికి కూడా అధిక సంఖ్యలో ఉద్యోగాలను సృష్టిస్తుందని తాజా నివేదిక వెల్లడించింది. 2025లో ఈ రంగంలో ఏకంగా 18.9శాతం నియామకాలు పెరుగుతాయని అంచనా వేసింది. పునరుత్పాదక ఇంధన రంగంలో నియామకాల జోరు 2024లో 23.7శాతం ఉండగా, 2023లో8.5శాతం, 2022లో 10.4శాతంగా ఉంది. 2030 నాటికి 500 గిగావాట్స్ శిలాజేతర ఇంధన సామర్థ్యం పెంచేందుకు లక్ష్యంగా పెట్టుకుంది. దీంతో మునుముందు ఈ రంగంలో ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు గణనీయంగా పెరగనున్నాయి. ముఖ్యంగా పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన, నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్, పిఎం కుసుమ్, సోలార్ పివి మాడ్యూల్ పిఎల్ఐ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలు పునరుత్పాదక ఇంధన రంగంలో వృద్ధిని సాధించడంలో కీలక పాత్ర పోషించాయి. ఈ విధానాలు శ్రామిక శక్తి విస్తరణ, నైపుణ్య అభివృద్ధికి గణనీయంగా దోహదపడుతున్నట్లు నివేదిక పేర్కొంది. కంపెనీలు సామర్థ్యాన్ని పెంచడానికి డిజిటల్ ఆవిష్కరణలను ఎక్కువగా అవలంబిస్తున్నందున సౌర, పవన, హైబ్రిడ్ ఇంధన వ్యవస్థలలో సాంకేతికత ఆధారిత రోల్స్‌కు డిమాండ్ పెరుగుతున్నట్లు నివేదిక వెల్లడించింది. ముఖ్యంగా సోలార్ ప్యానెల్ ఇన్‌స్టాలర్లు, ఎనర్జీ ఆడిటర్లు, ఆపరేషనల్ సపోర్ట్ నిపుణులతో పాటు, సోలార్ పివి టెక్నీషియన్లు, రూఫర్లు, ప్రొడక్షన్ ఆపరేటర్లు, స్టోరేజ్ ఆపరేటర్లు, వేస్ట్ మేనేజ్‌మెంట్ స్పెషలిస్టుల అవసరం పెరుగుతున్నట్లు నివేదిక తెలిపింది. దేశంలో సౌరశక్తి ఉత్పత్తిలో అగ్రగామిగా ఉన్న రాజస్థాన్, గుజరాత్, కర్ణాటక,యు తమిళనాడు వంటి రాష్ట్రాలు ఈ రంగంలో ఉపాధి కల్పనలో ముందంజలో ఉన్నాయి. ఆయా రాష్ట్రాల్ల సౌరశక్తి ప్లాంట్లు అత్యధికంగా ఉన్నాయి. అంతే కాకుండా ఈ రంగంలో కాంట్రాక్టు ఉద్యోగుల్లో 44.1శాతం మంది ఐటీఐ లేదా డిప్లొమా, 28.9శాతం గ్రాడ్యుయేట్లు, 14.6శాతం 12వ తరగతి ఉత్తీర్ణత, 4.1శాతం పోస్ట్ గ్రాడ్యుయేట్లు ఉన్నట్లు నివేదిక వెల్లడించింది. అధిక యువత ఈ రంగంలో పని చేస్తున్నారు. దాదాపు 54.8శాతం మంది ఉద్యోగులు 26 నుంచి 35 ఏళ్ల వయస్సు గలవారే కావడం విశేషం. ఇక అనుభవజ్ఞులైన 35-40 ఏళ్ల వయసున్న నిపుణులు 16శాతం మంది, 40 ఏళ్లకు పైబడిన ఉద్యోగులు 18.2శాతం మంది మాత్రమే ఉన్నారు.



# భారత్-అమెరికా మధ్య బలమైన భాగస్వామ్యం: పియూష్ గోయల్

**ముంబై, మార్చి 29:** భారత దేశం అమెరికా సంబంధం విస్తరిస్తున్నందుకు వాణిజ్యం, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ విశ్వాసం వ్యక్తం చేశారు. రెండు దేశాలకు పరస్పర ప్రయోజనాలను పెంపొందుతాయన్నారు. ఈ సందర్భంగా వాణిజ్య చర్చలు, భౌగోళిక రాజకీయ గతిశీలతతోపాటు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య బలమైన వ్యక్తిగత బంధాన్ని కేంద్ర మంత్రి వెల్లడించారు. ట్రంప్ పాలన సమయంలో విధించిన సుంకాలను ప్రస్తావిస్తూ,చర్చలు సానుకూలంగా సాగుతున్నాయన్నారు. ఈ సంవత్సరం శరదృతువు నాటికి ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే అవకాశం ఉందని గోయల్ హామీ ఇచ్చారు. ఈ చర్చల గోప్య స్వభా వాన్ని చెబుతూనే, బలమైన మోదీట్రంప్ సంబంధం భారత దేశానికి అనుకూలమైన ఫలి తాన్ని ఇస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వివరాలు బహిరంగంగా కాకుండా, మూసిన తలుపుల వెనుక బయటకు వస్తున్నా యి అని ఆయన పునరుద్ఘా టించారు. భారత దేశం అమెరికా భాగస్వా మ్యం శక్తివంతమైందని గోయల్ అన్నారు. మోదీ - ట్రంప్ మధ్య వ్యక్తిగత సంబంధం సున్నితమైన చర్చలను సులభతరం చేయడానికి, సహకార స్ఫూర్తిని పెంపొందించడానికి దోహ దపడిందని ఆయన ప్రశంసిం చారు. ఒపిఎం మోదీకి ట్రంప్‌తో ఉన్న వ్యక్తిగత సంబంధం మాకు పనిని సులభ తరం చేస్తోంది అని ఆయన అన్నారు.

# వాణిజ్యం

## ఏప్రిల్‌లో బ్యాంకు సెలవులు..

**ముంబై, మార్చి 29:** ఒకప్పుడు బ్యాంక్‌కు వెళ్లనిదే పనులు జరిగేవి కావు. సాంకేతికత అందు బాటులోకి వచ్చాక మొబైల్‌లోనే దాదాపు అన్ని ఆర్థిక కార్యకలాపాలూ జరిగిపోతున్నాయి. అయితే, బంగారం తాకట్టు పెట్టి రుణాలు తీసుకోవాలన్నా, లాకర్‌లో వస్తువులు దాయా లన్నా బ్యాంకులకు వెళ్లాల్సిందే. ఇవి కాకుండా ఇతర ఏ పని మీద బ్యాంకుకు వెళ్లాల్సి వస్తే.. ముందుగా ప్లాన్ చేసుకోవాలి. తీరా ఆ రోజు సెలవు అని తెలిస్తే ఇబ్బంది పడాల్సి రావొచ్చు. కాబట్టి బ్యాంకు శాఖలు పనిచేసే రోజులు తెలుసుకోవాలి. ఏప్రిల్ నెలలో చాలా రోజులు బ్యాంకులకు సెలవులు వస్తున్నాయి. దేశ వ్యాప్తంగా శని, ఆదివారాలతో కలిపి దాదాపు 15 రోజుల పాటు బ్యాంకులకు సెలవులు రానున్నాయి. స్థానిక పండగల దృష్ట్యా రాష్ట్రా లకు, రాష్ట్రాలకు మధ్య సెలవుల్లో వ్యత్యాసం ఉంటుంది. ఏప్రిల్ 1న ఆర్థిక సంవత్సరం ప్రారంభం నేపథ్యంలో ఖాతాల సర్దు బాటు దృష్ట్యా బ్యాంకులు సాధా రణ కార్యకలాపాలు నిర్వహించవు. ఇక ఏప్రిల్ 5న బాబూ జగ్జీ వన్ రామ్ జయంతి, 14న అంబేద్కర్ జయంతి, 18న గుడ్ ఫ్రైడే కారణంగా తెలంగాణలో బ్యాంకులకు సెలవులు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని బ్యాంకులకు జగ్జీవన్‌రామ్ జయంతి రోజు మినహా తెలంగాణ మాదిరిగానే ఏప్రిల్ 1, 14, 18 తేదీల్లో బ్యాంకులు పనిచేయవు. శని, ఆదివారాలు కలుపుకొంటే ఏప్రిల్ నెలలో తెలంగాణలో మొత్తం 11 రోజులు, ఆంధ్రప్రదేశ్‌లో 10 రోజులు బ్యాంకులు పనిచేయవు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.